ఈనాడు
విజయనగరం

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

తరలుదాం జన్మభూమికి!

● నేటి నుంచి జన్మభూమి మాఊరు ● అయిదో తేదీన బొబ్బిలికి సీఎం!

● నేడు విజయనగరంలో మంత్రి రంగారావు చేతుల మీదుగా ప్రారంభం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: వాడవాడలా జన్మభూమి -మా ఊరు నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధమైంది. అయిదో విడత గా జిల్లాలో ఈ కార్యక్రమం మంగళవారం ప్రారంభం కానుంది. ఈ నెల 11వ తేదీవరకు పండగ వాతావరణంలా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం నుంచి గ్రామసభల్లోనే వీరంతా ఉండాల్సి ఉంది.

సీఎం సమీక్ష..: సోమవారం సాయంత్రం జిల్లాలో ఏర్పాట్ల విషయమై ముఖ్యమంత్రి అధికారులతో అమరావతి నుంచి దూరదృశ్య సమావేశం ద్వారా సమీక్షించారు. జన్మభూమి గ్రామసభలకు ఈ నెల అయిదో తేదీన సీఎం వచ్చే అవకాశముందని అధికారవర్గాలు (మిగతా 15వ పేజీలో)



అయ్యో..!



ఎలకల వెంకటేష్(పాతచిత్రం)



ఎలకల ఈశ్వరరావు (పాతచిత్రం)

ఆనందం ఆవిరైంది. మృత్యువే ఎదురొచ్చింది .కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడానికి వేడుకలు చేసుకుందామని బయలుదేరిన ఆ సోదరులు.. వారి జీవితమే ముగిసిపోతుందని అనుకోలేదు. కొన్ని క్షణాల్లో కొత్త ఏడాది సంబరాలు ఆరంభమవుతున్న వేళ...రహదారి ప్రమాద రూపంలో వారిని మృత్యువు కాటేసింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న వారు ఆటోను ఢీకొని అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. చీపురుపల్లి-సుభద్రాపురం ప్రధాన రహదారిలో ఎలకలపేటకు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది.

వివరాలు... 3 లో...

పార్వతీపురంలో కళ్లకలం

● అధిక దీపాల కాంతితో విద్యార్థులకు నేత్ర సమస్యలు

కనుల పండగ.. ..కంటి మీదకు తెచ్చింది

పార్వతీపురం, గ్రామీణం, న్యూస్‌టుడే : ఏదీ శ్రుతిమించినా అది ఇబ్బందులకు దారితీస్తుందనేందుకు సోమవారం పార్వతీపురం పట్టణానికి శివారు ఉన్న ప్రైవేటు పాఠశాల విద్యార్థులు ఎదుర్కొన్న కంటి సమస్య నిదర్శనంగా నిలుస్తుంది. కొత్తసంవత్సరాన్ని ఆహ్వానించేందుకు రెండువందల మంది విద్యార్థులు చల్లనిగాలిలో, దట్టంగా కురుస్తున్న మంచులో, కనుపాప చూడలేనంత కాంతిలో రాత్రంతా గడిపి, చివరకు తమ కంటి చూపు మీదకు తెచ్చుకున్నారు. తల్లిదండ్రులకు, పాఠశాల (మిగతా 15వ పేజీలో)



కంటి సమస్యతో బాధపడుతున్న విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యులు

జడ్పీ సమావేశమంటే జడుపొస్తోంది

● గౌరవం దక్కడం లేదని జిల్లా అధికారుల అంతర్మథనం

● జిల్లాలో పరిస్థితులపై ముఖ్యమంత్రికి మెయిల్



మంత్రి సుజయ్‌కి వినతిపత్రం ఇస్తున్న జిల్లా ఉన్నతాధికారుల బృందం

ఈనాడు-విజయనగరం

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యపడుతుంది. కాని జిల్లాలో సదరు రెండు వర్గాల మధ్య ఎంతోకొంత ఖాళీ ఉంటూనే ఉంటుంది. ప్రధానంగా జిల్లా పరిషత్ సమావేశాల్ని వేదికగా చేసుకుని కొందరు ప్రజాప్రతినిధులు తమకు అనుకూలంగా లేని అధికారుల్ని లక్ష్యంగా చేసుకుని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని కీలక శాఖల ఉన్నతాధికారులు సైతం వాపోయిన సందర్భాలున్నాయి. తాజాగా జరిగిన జడ్పీ సమావేశంతో అది ముదిరి పాకాన పడింది. అందుకే సోమవారం జిల్లా ఉన్నతాధికారులంతా అటు కలెక్టర్ వివేక్‌యాదవ్‌ని, ఇటు రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుని కలిసి తమ గౌరవాన్ని నిలబెట్టాలంటూ గోడు వెళ్లబోసుకున్నారు. అంతేకాదు జిల్లాలో పరిస్థితుల్ని వివరిస్తూ ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి మెయిల్ సైతం పంపించారు.

జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారిక వర్గాల మధ్య వివాదం కొనసాగుతోంది.

జడ్పీ సమావేశాల్లో కొందరు నేతలు 'నువ్వు.. నువ్వు' అంటూ ఏకవచనంతో పిలవడమే కాకుండా గౌరవం ఇవ్వకుండా 'బయటకు రా నీ సంగతి తేలుస్తాను' అంటూ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తుండడంతో తమ ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని జిల్లా అధికారులంతా ఆందోళన చెందుతున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతి రాణి కళ్ల ముందే తమకు అవమానం జరుగుతున్నా ఆమె ఒక్క మాట మాట్లాడటం లేదని కొందరు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కారణాల రీత్యానే ఆదివారం జడ్పీ సమావేశం తరువాత ఒకసారి, సోమవారం మరోసారి సమావేశమయ్యారు. జిల్లా అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడు సంయుక్త కలెక్టరు-2 నాగేశ్వరరావు, అధ్యక్షుడు (మిగతా 15వ పేజీలో)

రైలుబస్సు వస్తోంది



బొబ్బిలి-సాలూరు మధ్య రైలుబస్సు సేవలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. 6 లో

గిరి సీమల్లో...క్లిక్..క్లిక్

సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలు అవసరమని గుర్తించిన ప్రభుత్వం కార్పొరేట్ బడులకు దీటుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను తీర్చిదిద్దేందుకు ఉపక్రమించింది. ఇందులో భాగంగానే కొత్తగూడ ఆశ్రమ పాఠశాలల్లో ల్యాప్‌ట్యాప్‌లతో విద్యార్థులు ఇలా శిక్షణ పొందుతున్నారు.

2 లో





డిజిటల్ బడి.. ...కొత్త ఒరవడి

- గిరిజన పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక బోధన
- అందిపుచ్చుకుంటున్న విద్యార్థులు

ఆధునిక ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. కంప్యూటర్ విద్యపై అవగాహన లేకుంటే పోటీ ప్రపంచంలో రాణించడం..అవకాశాలు దక్కించుకోవడం చాలా కష్టం. అందుకే సాంకేతిక విద్యతో పాటు నైపుణాలు అవసరమని గుర్తించిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులను ప్రారంభించింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడంతో గిరిజన విద్యార్థులకు సాంకేతిక విద్య దగ్గరైంది.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం/పార్వతీపురం

సాఫ్ట్‌వేర్‌తో పాటు హార్డ్‌వేర్‌లో శిక్షణ : డిజిటల్ తరగతులు ద్వారా ఒక్కో పాఠశాలలో 150 నుంచి 200 మంది వరకు విద్యార్థులు కంప్యూటర్ విద్య నేర్చుకుంటున్నారు. వివిధ రకాల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లతో పాటు హార్డ్‌వేర్‌లో కూడా కొద్దిపాటి అవగాహన కల్పిస్తున్నారు. నాలుగు నెలలు శిక్షణ అనంతరం సీటీ, వీఆర్ అండ్ ఎస్‌జీ, వీఎం, ఇంజినీరింగు మేకర్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపైన అవగాహన కల్పించనున్నట్లు శిక్షకులు చెబుతున్నారు. ఈ ఏడాది నుంచి ఆశ్రమ పాఠశాలల్లో సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చి బోధన చేపడుతుండడంతో గిరిజన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని మొత్తం 55 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, 9 గురుకులాలు ఉండగా వీటిలో డోకిశీల, ఉలిపిరి, కొత్తవలస, లంకాజోడు, నీలకంఠాపురం, కొత్తగూడ, రేగిడి, టిక్కబాయి, కేడీకాలని తదితర ఆశ్రమ, భద్రగిరి ఏపీఆర్, పీటీజీ కళాశాల, పాఠశాలు, పి.కోనవలస తదితర గురుకులాలల్లో డిజిటల్ విధానంలో బోధించేందుకు అవసరమైన ల్యాప్‌ట్యాప్‌లు, సామగ్రిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) పంపిణీ చేసి ప్రయోగాత్మకంగా డిజిటల్ తరగతులు ప్రారంభించింది. కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు. ఒక్కో పాఠశాలకు 42 ల్యాప్ ట్యాప్‌లు అందించి కంప్యూటర్ పాఠాలు బోధిస్తున్నారు.

విస్తరిస్తే ఫలితాలు

ఐటీడీఏ పరిధిలోని కొన్ని పాఠశాలలకే పరిమితం చేసిన డిజిటల్ తరగతులను ప్రతి ఆశ్రమ పాఠశాలకు విస్తరిస్తే సత్ఫలితాలు వస్తాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు భావిస్తున్నారు. ఏపీఎస్ఎస్‌డీసీకి ఐటీడీఏ తగిన సహకారం అందిస్తే అన్ని ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన కంప్యూటర్ విద్య అందే అవకాశం ఉంటుంది. దీనివల్ల ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే కంప్యూటర్ విద్యపైన పట్టుసాధించి, ఉన్నత చదువుల్లో రాణించే అవకాశం ఉంటుంది.



పట్టుసాధిస్తున్నారు : విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పెంచుకుంటే ఉపాధి సాధన సులభతరం అవుతుంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పాఠశాలల్లో 42 ల్యాప్‌ట్యాప్‌లు ఏర్పాటు చేసి, డిజిటల్ తరగతుల ద్వారా విద్యను బోధిస్తున్నాం. కనీస సామర్థ్యాలపై విద్యార్థులు పట్టుసాధించేలా బోధన చేపడుతున్నాం. స్పందన బాగుంది.

– పి.దివ్య, శిక్షకురాలు

కంప్యూటరంటే తెలిసింది: డిజిటల్ తరగతులు ప్రారంభించే వరకు కంప్యూటర్ అంటేనే తెలియదు. మా పాఠశాలలో ల్యాప్‌ట్యాప్‌లు ఇచ్చి కంప్యూటర్‌పై అవగాహన కల్పించడంతో అనేక విషయాలు నేర్చుకున్నాం. ఇప్పుడు సొంతంగా ల్యాప్‌ట్యాప్ ఆపరేటింగు చేయగలుతున్నాం.

– ఆరిక ఈశ్వరి, విద్యార్థిని, పీటీజీ పాఠశాల

నాణ్యమైన విద్య అవకాశం: మారుతున్న కాలానుగునంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య తప్పనిసరి. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించే ఉద్దేశంతో డిజిజిటల్ తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది.

– నారాయనుడు, డీడీ, పార్వతీపురం

సత్యనారాయణకు ఉత్తమ కవితా పురస్కారం

రఘుమండ(డెంకాడ), న్యూస్‌టుడే: మండలంలోని రఘుమండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఇనపకుర్తి చిన సత్యనారాయణకు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో రెయ్యి వీరాస్వామి సాహిత్య సంస్థ జాతీయస్థాయిలో నిర్వహించిన కవితల పోటీల్లో ఈయన రాసిన 'విషాద సాగర గీతం' కవిత ఉత్తమ పురస్కారానికి ఎంపికైంది. ఆదివారం భీమునిపట్నంలోని ఎన్జీహోంలో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ సభలో సత్యనారాయణ పురస్కారాన్ని ఆ సంస్థ అధ్యక్షుడు రెయ్యి ఆదినారాయణ, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, ఆలిండియా రేడియో వక్త బండి సత్యనారాయణ చేతులమీదుగా అందుకున్నారు. ఈయన చిత్రలేఖనంలోనే కాకుండా సాహిత్యరంగంలో ప్రతిభ చూపుతూ పలు అవార్డులు పొందారు. ఈ సందర్భంగా కవి సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.ఉమాదేవి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.



పురస్కారం అందుకుంటున్న సత్యనారాయణ

జిల్లా వ్యాప్తంగా 1069 గ్రామసభలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో పదిరోజుల పాటు 1069 గ్రామసభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. సోమవారం రాత్రి తన ఛాంబరులో జన్మభూమి గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రతీరోజు ఉదయం 10.00 గంటల నుంచి 12.00, మధ్యాహ్నం 2.00 -4.00 గంటల వరకు ఒక్కో మండలంలో రోజుకు రెండు గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతీ మండలంలో రోజుకు ఎమ్పీడీఓ, తహసీల్దార్లతో కూడిన రెండు బృందాలు నిర్వహిస్తాయన్నారు. గ్రామసభలకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



జన్మభూమి గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



మంత్రి సుజయ్‌కృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి

ఉత్సాహం మెండుగా

ఆనందమే నిండుగా...

జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా కొత్త సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి... ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రజలు 2018కి ఘనంగా ఆహ్వానం పలికారు. యువత, చిన్నారులు, పెద్దలు ఇలా ఎవరికి వారే ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసుకుని కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. సోమవారం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు ఇళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పార్టీల పరంగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రులు, జడ్పీ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

– న్యూస్‌టుడే, బృందం



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ పాలరాజు, చిత్రంలో ఏఎస్పీ రమణ



తన నివాసంలో కేక్ కోస్తున్న వైకాపా రాష్ట్ర నాయకుడు బొత్స సత్యనారాయణ



భాజపా కార్యాలయంలో నాయకుల వేడుకలు



డీసీసీ కార్యాలయంలో కేకు కోస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆదిరాజు



పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి వరకు ఐటీడీఏ సిబ్బందితో పీవో లక్ష్మీశ కలిసి... ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. ఉద్యోగులంతా.. కుటుంబాలతో పాల్గొని వేడుకలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న లక్ష్మీశను చిత్రంలో చూడొచ్చు.

వారిద్దరు చిన్నాన్న, పెదనాన్న పిల్లలు. కొత్త సంవత్సర వేడుకలను ఆనందంగా గడపాలని భావించారు. చీపురుపల్లి వెళ్లి కేక్ తీసుకువద్దామని ఇద్దరు సోదరులు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఇంతలో మృత్యువు ఆటో ఎదురొచ్చి కబళిస్తుందని ఊహించలేకపోయారు. అర్ధరాత్రి వేళ చోటుచేసుకున్న దుర్ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ప్రయోజకులై కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలుస్తారని ఆశించిన కన్నవారు శోకసంద్రంలో మునిగిపోయారు.



బోల్తా కొట్టిన ఆటోను పరిశీలిన చేస్తున్న చీపురుపల్లి పోలీసులు

అర్ధరాత్రి.. ఇద్దర్ని మింగేసింది

● రోడ్డు ప్రమాదంలో సోదరుల దుర్మరణం ● కొత్త సంవత్సరం వేళ.. మృత్యు హేల



ఈశ్వరరావు మృతదేహం వద్ద విలపిస్తున్న తాతయ్య



వెంకటేష్ మృతదేహం

మెట్టపల్లి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరాది వేళ ఆ కుటుంబాలకు పెను విషాదం ఎదురైంది. ఆదివారం అర్ధరాత్రి చీపురుపల్లి- సుభద్రాపురం రహదారిలో ఎలకలపేట సమీపాన ప్రధాన కాలువ వద్ద ఆటో, ద్విచక్రవాహనం ఢీ కొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. వీరిద్దరు చీపురుపల్లి మండలం మెట్టపల్లి గ్రామానికి చెందిన వారు. వరుసకు అన్నదమ్ములు. ఈ దుర్ఘటనకు సంబంధించి ఎస్.ఐ. కె.కాంతికుమార్ అందించిన వివరాలిలా ఉన్నాయి. మెట్టపల్లికి చెందిన ఎలకల ఈశ్వరరావు, ఎలకల వెంకటేశ్‌లు చిన్నాన్న, పెదనాన్న పిల్లలు. వీరిలో వెంకటేశ్ గరివిడిలోని ఎస్‌డీఎస్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈశ్వరరావు చీపురుపల్లిలోని ఎస్వీఆర్ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ విద్యార్థి. కొత్త సంవత్సరం పురస్కరించుకుని కేక్ తెచ్చేందుకు వీరిద్దరు మెట్టపల్లి నుంచి చీపురుపల్లికి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. చీపురుపల్లి నుంచి పేరిపికి ఆకేషియా కలప దుంగల లోడుతో అదే దారిలో వస్తోంది. ఎలకలపేట సమీపాన శ్రీకాకుళం కుడి ప్రధాన కాలువ వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా తారసపడ్డాయి. ఇద్దరు సోదరులు జిగ్‌జాగ్‌తో కూడిన లైటింగ్‌తో వస్తుండడం, ఆటోలోని కలప దుంగలకు ద్విచక్రవాహనం రాసుకోవడంతో క్షణాల్లో జరిగిపోయింది. వాహనం అదుపుతప్పి వెంకటేశ్, ఈశ్వరరావు రోడ్డుపై పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికి అక్కడే మృతి చెందారు. ఆటో కూడా అదుపు తప్పి ఐదు పల్టీలు కొట్టి తుప్పల్లోకి తుళ్లిపోయింది. ఈ ప్రమాద సమాచారం తెలుసుకున్న కుటుంబసభ్యులు, స్నేహితులు పరుగున అక్కడికి చేరుకున్నారు. వెంకటేశ్ తల్లిదండ్రులు కృష్ణ, సూరీడమ్మ, ఈశ్వరరావు తల్లిదండ్రులు రమణ, లక్ష్మిలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చేతికి అందొస్తారని కొడుకులు అర్ధంతరంగా తనువు చాలించడాన్ని జీర్ణించుకోలేకపోయారు. గుండెలవిసేలా వారి రోదన అందర్ని కంటి తడిపెట్టించింది. ఎస్ఐ కాంతికుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఇద్దరు యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కొత్త సంవత్సరం వేళ ఇద్దరు సోదరులు దుర్మరణం చెందడంతో మెట్టపల్లి గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బాధిత కుటుంబాల సభ్యులను గ్రామ సర్పంచి మీసాల కాశీమ్మ, మాజీ సర్పంచి మీసాల పాపినాయుడు, ఎంపీటీసీ సభ్యుడు చందక గురునాయుడు, గ్రామపెద్దలు ఓదార్చారు.

ఈనాడు-ఈతరం క్లబ్ - ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించే

స్మార్ట్ టెస్ట్‌లో సత్తా చూపండి!

ఈనాడు, హైదరాబాద్: ప్రతిభను ప్రోత్సహించే పోటీల్లో పాల్గొనడం మీకిష్టమా? విజేతలుగా నిలవాలనే ఆసక్తి మీలో ఎక్కువా? అయితే మీకోసమే ఈనాడు, ఈతరం క్లబ్ - ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా 'స్మార్ట్ టెస్ట్' అనే పోటీ పరీక్ష నిర్వహిస్తున్నాయి. ఇందులో పాల్గొని మీ సత్తా నిరూపించుకోవచ్చు. ఈ పోటీలో పాల్గొనడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సి.బి.ఎస్.ఇ. పాఠశాలల్లో 12వ తరగతి విద్యార్థులు (M.Bi.P.C), సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులు (M.P.C) మాత్రమే అర్హులు. పాఠశాల/కళాశాల పోటీలు తరగతి గదిలో క్లాస్‌రూమ్ టీచర్లు, లెక్చరర్ల పర్యవేక్షణలో ఉంటాయి. 45 నిమిషాలపాటు జరిగే ఈ పరీక్షలో ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ)తోపాటు ఎంపిక చేసిన అంశంపై వంద పదాలకు మించని వ్యాసం ఇంగ్లిష్‌లో రాయాలి. పరీక్ష నిర్వహించిన రోజే పాఠశాల/కళాశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరుగుతుంది. మొదటి దశలో 125 పాఠశాలలు/కళాశాలల్లో 125 మందిని విజేతలుగా ఎంపిక చేస్తాం. రెండో దశలో 125 మందిలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు వేర్వేరుగా ముగ్గురిని రాష్ట్రస్థాయి విజేతలుగా ఎంపిక చేస్తారు. గెలుపొందిన వారికి ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి బహుమతులు ఉంటాయి. బహుమతి వివరాలు మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండో బహుమతి ట్యాబ్, మూడో బహుమతి స్మార్ట్‌ఫోన్ అందజేస్తారు.

రాష్ట్రస్థాయి విజేతల వివరాలు, ఫొటోలను ఈనాడు పత్రికలో ప్రచురిస్తాం. పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఈనాడు, ఎస్.ఆర్.ఎం. ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

గమనిక: ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. విజేతలకు మొదటి బహుమతి ల్యాప్‌టాప్, రెండో బహుమతి ట్యాబ్, మూడో బహుమతి స్మార్ట్‌ఫోన్ అందజేస్తారు. వివరాలు www.eenadu.net లో త్వరలో ప్రకటిస్తాము.

స్మార్ట్ టెస్ట్ నిర్వహించే తేదీ, కళాశాలలు:

- **జనవరి 2న జవహర్ నవోదయవిద్యాలయం, కిల్తంపాలెం**
- **జనవరి 3న శ్రీచైతన్య జూనియర్ కళాశాల, విజయనగరం.**

వివరాలకు 8008551064 నంబరులో సంప్రదించగలరు.

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా విషాదం తప్పలేదు

డిసెంబర్ 31న నలుగురు మృతి

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న వేళ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా జిల్లా యంత్రాంగం తగు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. డిసెంబరు 31న అతి ముఖ్యమైన రోజుగా భావిస్తూ అధికారులు ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా నలుగురు మృతి చెందడంతో అంతటా విషాదం నెలకొంది. నూతన సంవత్సర వేళ ఆయా కుటుంబాల్లో విషాదం మిగిలింది. చనిపోయిన వారంతా యువకులే కావడం, ఇంటికి వాళ్లే ఆధారం కావడం బాధాకరం. ఎస్పీ పాలరాజు ముందుగా అప్రమత్తమై అన్ని ప్రాంతాల్లో మిగిలిన శాఖలతో సమన్వయం చేసుకుంటూ జాగ్రత్తలు తీసుకోవడంతో జిల్లా కేంద్రంలోని, ముఖ్యమైన మండల కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడం ఉపశమనం కలిగించింది. పోలీసులు, రవాణా, ఆబ్కారీ శాఖ అధికారులు ముమ్మర తనిఖీల ప్రభావం మాత్రం మందుబాబులపై ఈ ఏడాది బాగా కనిపించింది.



గుర్ల దగ్గర ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన ప్రసాద్

❖ గుర్ల దగ్గర ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనంపై వెళ్తున్న ప్రసాద్, శ్యామ్ అనే యువకులను రాత్రి ఏడు గంటల సమయంలో ఢీకొనగా, చీపురుపల్లి మండలంలోని లావేరు రహదారిలో ఆటో-ద్విచక్రవాహనం ఎదురెదురుగా వచ్చి ఢీకొనడంతో ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న వెంకటేష్(18), ఈశ్వర్(17) చనిపోయారు.

❖ పోలీసు శాఖ ఆధ్వర్యంలో పరిమితికి మించి ప్రయాణం, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడిపిన 123 మందిపై కేసులు నమోదు చేశారు. ఇందులో విజయనగరం డివిజన్‌లో 29, బొబ్బిలి డివిజన్‌లో 40, పార్వతీపురం డివిజన్‌లో ఒకటి, ట్రాఫిక్ పరంగా 53 కేసులు నమోదు చేశారు.

❖ రవాణా శాఖ ఆధ్వర్యంలో 33 కేసులు నమోదు చేశారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కూడళ్ల వద్ద రవాణా ఇన్‌స్పెక్టర్లు పహారా నిర్వహించారు.



తనిఖీలు చేస్తున్న రవాణా శాఖ అధికారులు

ఎందుకో..ఏమో..? సీసా ఎత్తడానికి ఆలోచించారు..

● డిసెంబరు 31న జోరు తగ్గించినట్లు కనిపించిన మందుబాబులు

● గత ఏడాదితో పోల్చి చూస్తే భారీగా అమ్మకాల్లో తగ్గుదల

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే

నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామంటే అదొక అనుభూతి. అందులో డిసెంబరు 31కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా మందుబాబులు రెచ్చిపోయి మరీ పండగ చేసుకునే రోజు. అయితే గత ఏడాదితో పోల్చి చూస్తే ఈ ఏడాది భారీగా అమ్మకాలు తగ్గాయి. ఏమిటి..? మందుబాబులు మద్యం మానేశారా..?, కఠిన నిర్ణయాలు తీసుకున్నారా...? ఇలా అనేక సందేహాలు రావచ్చు. అయితే కారణాలు అనేకం ఉన్నాయి. అందులో పోలీసులు పకడ్బందీగా అన్ని ప్రాంతాల్లో మోహరించడంతో ఎందుకూ లేనిపోని తలనొప్పి అని కొంతమంది మందుబాబులు వెనక్కి తగ్గినట్లు చెప్పుకొంటున్నారు. రాత్రి ఒంటి గంట వరకు అమ్ముకోవచ్చునని మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చినప్పటికీ అమ్మకాలు పెరగకపోగా, బాగా తగ్గడం విశేషం. మద్యం తాగి వాహనాలు నిడిపితే వాటిని సీజ్ చేసి కనీసం 15 రోజుల వరకు జైలులో ఉంచుతామని, అలాగే బహిరంగ మద్యపానం చేసినా అదుపులోకి తీసుకుంటామని ఇలా రకరకాల ఆంక్షల ప్రభావం పనిచేసినట్లు తెలుస్తోంది.

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం బార్ అండ్ రెస్టారెంట్లు 238 ఉన్నాయి. ఇందులో ఈ ఏడాది డిసెంబర్ 31న ఒక్క రోజు రూ. 2.67 కోట్లు మద్యం అమ్మగా దుకాణదారులు గత ఏడాది రూ. 5.80 కోట్లు విక్రయించినట్లు ఆబ్కారీ డిపో గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది డిసెంబరు నెల మొత్తం అమ్మకాలు రూ. 63.92 కోట్లు కాగా, ఈ ఏడాది డిసెంబరు మొత్తం అమ్మకాలు రూ. 76.7 కోట్లు జరిగాయి.



ఘనంగా పల్లకీ ఊరేగింపు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో సింహాచలం దేవస్థానం నుంచి తీసుకువచ్చిన సింహాద్రప్పన్న పల్లకీని సోమవారం ఉదయం ఘనంగా ఊరేగించారు. స్థానిక షిర్డీసాయి ఆలయం నుంచి పల్లకీ ఊరేగింపు బయలుదేరింది. సింహాచలం నుంచి వచ్చిన అప్పన్న మాలధారులు సింహాద్రప్పన్న, నరసింహస్వామి వేషధారణలో ఊరేగింపులో పాల్గొన్నారు. ఎస్.కోట, సీతంపేట గ్రామాలకు చెందిన అప్పన్నమాలధారులు పల్లకీకి ఘనంగా స్వాగతం పలికి మొండివీధి సేవగరిడీ వరకు తీసుకువెళ్లారు. అక్కడి పీఠంలో పూజలు చేశారు. అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచి యలమంచిలి రమణమ్మ, అప్పారావు దంపతులు ఆధ్వర్యంలో సేవగరిడీ పీఠం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



పట్టణంలో సింహాద్రి అప్పన్న వేషధారణలో అప్పన్నమాలధారుల ఊరేగింపు

3న ఐఎంఏ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

విజయనగరం రింగ్‌రోడ్ / పట్టణం, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) 2018-20 కాలానికి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక ఐఎంఎ హాలులో ఈనెల 3న జరగనుందని మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర ఎన్నికల అధికారి డాక్టరు వీఎస్ ప్రసాద్ తెలిపారు అధ్యక్షునిగా డాక్టరు వి.మృత్యుంజయరావు, కార్యదర్శిగా ఎ.మధుకర్, కోశాధికారిగా కేవీ రమణమూర్తి నూతన కార్యవర్గంలో ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. దీనికి వైద్యులు అందరు హాజరుకావాలన్నారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్డ్: 166; స్కిన్‌లెస్: 176, **వెన్‌కాబ్:** లైవ్: 102; డ్రెస్డ్: 143; స్కిన్‌లెస్:168, **సుగుణ:** లైవ్ 108; డ్రెస్డ్: 157; స్కిన్‌లెస్: 184.

శృంగవరపుకోట

నేడు విద్యుత్తు బిల్లులు వసూలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించిన బిల్లులు ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద వసూలు చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారని జూనియర్ సహాయకులు సీహెచ్.రామునాయుడు తెలిపారు.

సినిమాలు

శృంగవరపుకోట : వెంకటేశ్వర: **హలో,** శ్రీనివాస: **2కంట్రీస్** కొత్తవలస: శ్రీజయా (ఏసీ డీటీఎస్): **ఒక్క క్షణం,** శ్రీలక్ష్మినరసింహ (ఏసీ డీటీఎస్): **హలో,** రాజా సినీ మాక్స్ (ఏసీ డీటీఎస్): **ఎంసీఏ**

104 వైద్య సేవల సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సోమవారం 104 వైద్య సేవలు లభిస్తాయి. కొట్టాం, జామి, కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సీతారాంపురం, మామిడిపల్లి, విజినిగిరి, కంటకాపల్లి, కాటకాపల్లి గ్రామాలలో వైద్య సిబ్బంది వైద్య సేవలందిస్తారు

రైతు బజారులో కూరగాయల ధరలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట రైతుబజారులో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. కిలో.రూ.ల్లో టమోటా(దేశవాళీ) 12, వంకాయలు(తెలుపు)- 26, వంకాయలు(నలుపు)- 26, రవివంకాయలు- 30, బెండకాయలు- 35, బీరకాయలు- 37, కాకర కాయలు- 25, దొండ కాయలు- 26, క్యాబేజీ బుట్ట- 20, పొడవు చిక్కుడు- 26, బరబాటి- 30, ఫ్రెంచ్‌బీన్సు- 34, క్యారెట్: 38-,44, బీట్‌రూట్- 32, ఉల్లిపాయలు- 39, బంగాళ దుంపలు- 8, పచ్చిమిర్చి: 28-36, అల్లం- 35, వెల్లుల్లి- 38, క్యాప్సికమ్- 40, కీరదోస- 23, కాలీఫ్లవర్- 20, బీన్సు పిక్కలు- 56, ఆగాకర- 65, పందిరి చిక్కుడు- 28. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

సంధానకర్తలుగా మీ ముందుకు..

35 కుటుంబాలకు ఒకరు ● నియోజకవర్గంలో 2,947 మంది సాధికారమిత్రల నియామకం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వానికీ, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా ఉండేలా 'సాధికార మిత్ర'లుగా డ్వాక్రా మహిళలు నియమితులయ్యారు. స్వచ్ఛంద కార్యకర్తలుగా నియమితులైన వీరు ప్రభుత్వ పథకాల అమలు తీరు సమీక్షించి సమర్థవంతంగా పనిచేసేందుకు సహకరిస్తారు. ఈ మేరకు వెలుగు ప్రాజెక్టు కార్యాలయంలో వీరికి నాలుగు రోజులు పాటు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గంలో 35 కుటుంబాలకు ఒకరు చొప్పున 2,947 మంది నియమితులయ్యారు.

వీరి బాధ్యతలు

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలపై వారి క్లస్టరు పరిధిలోని 35 కుటుంబాలకు అవగాహన కల్గించాలి. అమలవుతున్న కార్యక్రమాల్లో లోపాలు, ప్రజల సమస్యలను గమనించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయాలి. ఇందు కోసం ఏర్పాటు చేసిన కాల్‌సెంటరుకు పరిష్కారం కోసం 1,100కు చరవాణి ద్వారా తెలియజేయాలి.



● ఈమె **పేరు బొడ్డు భవానీ.** ఎస్.కోట దారగంగమ్మ వీఓ పరిధిలోని హాసినీ పొదుపు సంఘ సభ్యురాలు. సాధికార మిత్ర క్లస్టరు వారిగా మాపింగ్ చేసిన కుటుంబాల జాబితా మండల సమాఖ్య ద్వారా ఇచ్చారని తెలిపారు. కొత్త వ్యవస్థ అయినప్పటికీ శిక్షణ ఇవ్వడం వలన 35 కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరులో ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించగలననే అభిప్రాయం వ్యక్తం చేశారు.



● ఈమె ఎస్.కోట మండలంలోని ధర్మవరం పెంటవీధి గ్రామైక్య సంఘం శ్రీవినాయక గ్రూపు సభ్యురాలు **మంత్రి దేవి.** స్వయం సహాయక సంఘం సభ్యురాలుగా ఉంటూ వెలుగు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆసక్తి ఉండటంతో నియమించారు. కొత్త వ్యవస్థలో స్వచ్ఛందంగా పనిచేయడం కొత్త అనుభూతిగా ఉందని, జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నుంచే మా సేవలందించే అవకాశం కలగటం ఆనందంగా ఉందన్నారు.



● కిల్తంపాలెం పంచాయతీ గౌరీపురం గ్రామైక సంఘం భవానీమా గ్రూపు సభ్యురాలు **చల్ల గౌతిమి** సాధికార మిత్రగా నియమితులయ్యారు. 'ఎంపికైనప్పుడు కొంత భయం ఉండేది. నాలుగు రోజుల శిక్షణ తరువాత ధైర్యం వచ్చింది. ఈ వ్యవస్థలో అంతా మహిళలే కావడంతో పాటు గతంలో అంతా పరిచయం ఉన్నవారే. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ అందించేలా చూసే బాధ్యత కలిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను' అని అంటున్నారు.



● వీరనారాయణం కోటమ్మ గ్రూపునకు చెందిన **నామాల లక్ష్మి** మాట్లాడుతూ పర్యవేక్షణ వ్యవస్థ పటిష్టంగా లేక పోవడంతో ప్రభుత్వం కొత్త వ్యవస్థ ఏర్పాటు చేసింది. అమలు తీరు బాగుపడేందుకు ఆసక్తి ఉన్న చురుకైన డ్వాక్రా మహిళలను నియమించారు. అందులో భాగస్వామం కావడం వలన బాధ్యత పెరిగింది. సాధికార మిత్రగా కొత్త సంవత్సరం కొత్త బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



సాధికార మిత్రలతో సమావేశం

722 క్లస్టర్లు ఏర్పాటు: మండలంలో 722 క్లస్టరులు ఏర్పాటు చేశాం. 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర నియమితులయ్యారు. స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చిన డ్వాక్రా మహిళలలో అర్హులను తీసుకున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నాలుగు రోజులు శిక్షణ పొందారు. **-టి.అప్పలనాయుడు, ఏపీఎం, వెలుగు, ఎస్.కోట**

కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం: ప్రతీ కుటుంబానికి నెలకు రూ. పదివేలు ఆదాయం వచ్చేలా చూడాలనేది ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. ఈమేరకు కొత్త వ్యవస్థ ద్వారా లక్ష్యం నెరవేరవచ్చనేది భావన. వీరి ద్వారా బడుగు, బలహీన వర్గాల అవసరాలు, సమస్యలు, సాధకబాధలు నేరుగా తెలుసుకోడానికి ఈ వ్యవస్థ పటిష్ఠంగా పని చేస్తుంది. నియోజకవర్గంలో మండలాల వారీగా ఎస్.కోటలో 722, వేపాడలో 498, జామిలో 568, లక్కవరపుకోటలో 520, కొత్తవలసలో 638 క్లస్టర్లు ఏర్పాటయ్యాయి. **-కె.శ్రీగౌరీ, నియోజకవర్గ సమన్వయకర్త, వెలుగు, ఎస్.కోట**

ఒప్పందం కుదిరింది



ఆనందం వ్యక్తం చేస్తున్న సోంపురం రాతి క్వారీ కార్మికులు, యాజమాన్యం

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: సోంపురం రాతి క్వారీ, క్రషరు యజమానులకు, కార్మికులకు మధ్య ఆదివారం రాత్రి నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల తరపున సీఐటీయూ జిల్లా కార్యదర్శి చల్లా జగన్, క్వారీ, క్రషర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎల్.వి.రమణ, సభ్యులు బుద్ధ గోవింద, షిల్ల కృష్ణ, అప్పలనాయుడు, చంద్రయ్య తదితరులు, యాజమాన్యం నుంచి కొట్యాడ రమణమూర్తి, గళ్ల శ్రీరాములునాయుడు, కంచిపాటి వినోద్, ఆళ్ల సత్తిబాబు, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న కార్మికులను కొనసాగించడానికి, బ్రేకర్లతో కాకుండా కార్మికులతోనే పనులు చేయించడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉన్న ఒడంబడికనే కొనసాగించడానికి ఇరువర్గాలు అంగీకరించాయన్నారు. దీంతో 12 క్వారీల, క్రషర్ల కార్మికులంతా విజయానందాన్ని పంచుకున్నారు.

స్వచ్ఛతకు ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

సోంపురం(వేపాడ), న్యూస్‌టుడే: మండలంలోని సోంపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఓడీఎఫ్‌పై రంగోళీ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో తరగతుల వారీగా విద్యార్థినులు పాల్గొని వివిధ రకాల ముగ్గులు వేశారు. గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయుడు ఎం.శంకరరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఉపాధ్యాయదర్శిని ఆవిష్కరణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: యూటీఎఫ్ రూపొందించిన మినీ ఉపాధ్యాయదర్శిణి పుస్తకాన్ని సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ చలుమూరి కూర్మారావు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్త రెల్లిగైరమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జి.అవతారంని అభినందించారు. అనంతరం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమ నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన పనులు గురించి సమీక్షించారు. ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఎమ్మార్సీలో మోనటరింగు సెల్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎటువంటి సమస్యలు కనిపించినా వెంటనే మోనటరింగు సెల్‌కి చెప్పాలని, అవసరమైన సహకారం పొందాలని ఆయన వివరించారు.



మినీ ఉపాధ్యాయదర్శిని పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

నేటి గ్రామ సభలు ఇవీ..

జామి, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 2 నుంచి 11వరకు నిర్వహించే జన్మభూమి..మా ఊరు గ్రామ సభల వివరాలను ఎంపీడీవో జి.శ్రీనువాసరావు సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 9 నుంచి 12 వరకు ఎంపీడీవో ఆధ్వర్యంలో బృందం భీమసింగిలో, తహాసీల్దారు ఆధ్వర్యంలో బృందం అన్నమరాజుపేటలో గ్రామసభలు నిర్వహిస్తామయన్నారు. జన్మభూమి కార్యక్రమానికి స్థానికులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

జన్మభూమికి ఉపాధ్యాయులు సహకరించాలి



జామి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో జయశ్రీ

జామి, న్యూస్‌టుడే: మండలంలో అన్ని గ్రామాల్లో ఈ నెల 2 నుంచి ప్రారంభమయే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఉపాధ్యాయులు సహకరించాలని మండల విద్యాశాఖాధికారిణి జయశ్రీ కోరారు. సోమవారం సాయంత్రం జామి మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమిలో ఉపాధ్యాయులు పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 7తేదీన 5కె పరుగులో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు. జన్మభూమి నిర్వహించే రోజుల్లో పాఠశాలలో ఆటల పోటీలు, వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించాలని తెలిపారు. జన్మభూమి కార్యక్రమం విజయవంతానికి మీ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలు తప్పనిసరిగ ఆమలు చేసి తీరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటకం ముత్యం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జె.మన్మథరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. రోజూ పాఠశాలలో జరిగే కార్యక్రమాల వివరాలను ఎంఈవో కార్యాలయానికి పంపాలన్నారు. ఎంఈవో బి.అప్పారావు మాట్లాడుతూ ప్రతి రోజూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన, ప్రహేళిక పోటీలు నిర్వహించాలన్నారు.

పండగ వాతావరణం తేవాలి

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని 29 పంచాయతీల్లో మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి పండగ వాతావరణం తేవాలని ఎంఈవో మంతా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎమ్మార్సీలో పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ప్రతి రోజూ వక్తృత్వం, వ్యాసరచన, , సంప్రదాయ వంటల పోటీలు నిర్వహించాలన్నారు.

గ్రామసభలకు రెండు బృందాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళవారం నుంచి మొదలయ్యే 5వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమానికి తహసీల్దారు కె.శ్రీనివాసరావు, తన ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో పి.నారాయణరావు సోమవారం విలేకరులకు చెప్పారు. 2న చినరావుపల్లి, చిన్నిపాలెం, అప్పన్నదొరపాలెం, రెల్లి పంచాయతీల్లోనూ, 3న ముసిరాం, వియ్యంపేట, అప్పన్నపాలెం, నిమ్మలపాలెం, 4న చీడివలస, గొల్లలపాలెం, గులివిందాడ, గనిశెట్టిపాలెం, 5న కాటకాపల్లి, కంటకాపల్లి, 6న మంగళపాలెం, దెందేరు, 7న ఉత్తరాపల్లి, సంతపాలెం, 8న దేవాడ, రామలింగపురం, 9న తుమ్మికాపల్లి, వీరభద్రపురం, 10న దేశపాత్రునిపాలెం, చింతలపాలెం, 11న కొత్తవలస పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.

శృంగవరపుకోట



ప్రతిభా పోటీల విజేతలకు అభినందనలు


ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాలలో బండారు బాలానందసంఘం జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న పుస్తక సమీక్ష, కథారచన, చిత్రలేఖనం పోటీలలో లక్కవరపుకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆయా రంగాల వారీగా కె.లీలావతి, జె.రోహిణి, జయవర్ధన్, బి.సంపత్, కె.వేణుగోపాల్ బహుమతులు సొంతం చేసుకున్నారని ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ఈశ్వరరావు తెలిపారు. విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులు అందించినట్లు తెలిపారు. పోటీలకు ప్రోత్సహించిన ఆంగ్ల ఉపాధ్యాయుడు పి.కాశీవిశ్వనాధంని సోమవారం అభినందించారు.

రోజుకో ఆటపై పోటీ

కొత్తవలస, న్యూస్‌టుడే:5వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పంచాయతీ, మండలస్థాయిలో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలకు 11వ తేదీన మండలస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు. గ్రామస్థాయిలో 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖో ఖో, 5న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తారు. మండలస్థాయిలో 6న కబడ్డీ, 7న 5కె రన్, 8న ఖో ఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు బాలబాలికలకు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చినట్లు కొత్తవలస ఎంపీడీవో పి.నారాయణరావు చెప్పారు.

సన్యాసేశ్వరునికి ప్రత్యేక పూజలు

సన్యాసయ్యపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం పంచాయతీ సన్యాసయ్యపాలెంలో వెలసి ఉన్న సన్యాసేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతాన గోపాలస్వామిగా ప్రసిద్ధి చెందడంతో సోమవారం దూరప్రాంతాల నుంచి భక్తులు వచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటుంటారు. నూతన సంవత్సరం తొలి రోజు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చారని ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు సబ్బవరపు త్రినాథ్ తెలిపారు.


క్షీరాభిషేకం చేస్తున్న అర్చకుడు

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

అన్నమరాజుపేట, జామి(న్యూస్‌టుడే): మండలంలో అన్నమరాజుపేటలో వెలసి ఉన్న పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తెల్లారుజాము నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేస్తున్నారు. స్వామివారిని రోజుకో విధంగా అలంకరిస్తున్నారు. సోమవారం ప్రత్యేక అలంకణ చేసి పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ నెల 14 వరకు ధనుర్మాస వేడుకలు, గోదాదేవికి పూజలు జరుగుతాయని అర్చకులు, ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.


వేణుగోపాలస్వామికి పూలతో అలంకరణ

అంతటా స్వాగతోత్సవ సందడి


ఎల్.కోటలో ఎమ్మెల్యే దంపతులను గజమాలతో సత్కరించిన అభిమానులు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఇంటి ఆవరణలో ఆనందోత్సాహాలతో సోమవారం నిర్వహించారు. ఉదయం నుంచి ఎమ్మెల్యే ఇంటికి పెద్ద సంఖ్యలో అభిమానులు వచ్చారు. ఎమ్మెల్యే లలితకుమారి ఆమె భర్త నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్ కలసి కొత్త సంవత్సర కేక్‌ని కోశారు. . అభిమానులు ఎమ్మెల్యే దంపతులను గజమాలతో సత్కరించారు.

శృంగవరపుకోట : సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, జడ్పీ మాజీ ఛైర్మన్ లగుడు సింహాద్రి, నియోజకవర్గ సమన్వయకర్త కోళ్ల రాంప్రసాద్, తదితరులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్ననుజడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు రమణాజీ, మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, ఎస్.కోట సర్పంచి లక్ష్మి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘురాజులకు పలువురు కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

జామి : ఎంపీపీ అప్పయ్యమ్మకు, జడ్పీటీసీసభ్యుడు పెదబాబు, ఎంపీడీఓ జి.శ్రీనువాసరావు, మండల తహసీల్దారు కె.ఆనందరావుకు, అలమండలో జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు లగుడు సింహాద్రికి , పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి, గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయడుకు మండలంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసి సభ్యులు అధికారులు తెదేపా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తవలస: తాత్కాలిక ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, తెదేపా మండలశాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణను వారి నివాసాల్లో మండలానికి చెందిన ఉపాధ్యాయుల జాక్టో ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తవలస సర్పంచి గొరపల్లి అలేఖ్యకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. రామలింగపురంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెక్కల నాయుడుబాబు ఆధ్వర్యంలో నూతన సంత్సర వేడుకను నిర్వహించి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఆ పార్టీ నాయకులు, పలువురు అధికార, అనధికారులు, ఉపాధ్యాయులు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్.కోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి, కొత్తవలస మాజీ సర్పంచి గొరపల్లి రామును ఆపార్టీ నాయకులతోపాటు పలువురు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.


రామలింగాపురంలో కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయుడుబాబు తదితరులు


ఎస్.కోటలో ఎంపీపీ వెంకన్న, భవానీ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీడీవో మన్మథరావు, సిబ్బంది

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని వేపాడ, కొత్తబొద్దాం, చినగుడిపాల, ఆకులసీతంపేట ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులంతా వేడుకలు జరుపుకున్నారు. మండల స్థాయి అధికారులంతా ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

లక్కవరపుకోట : కస్తూరిబాగాంధీ గురుకుల బాలికల పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అధికారిణి ఎ.కిరణ్మయి ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సరం పురష్కరించుకుని లక్కవరపుకోట ఉన్నత పాఠశాలకు ఔషధ మొక్కను బహూకరించారు. మరికొన్ని మొక్కలను జోడించి ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి ఉన్నత పాఠశాల ఆవరణలో నాటారు.

విద్యా ప్రగతికి చేయూత

తలారి (లక్కవరపుకోట), న్యూస్‌టుడే: విద్యాప్రగతికి తమ వంతు సహకారం అందజేస్తామని చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు శానాపతి అప్పారావు, గుమ్మడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గుమ్మడి సత్యన్నారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని తలారి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులందరికి టై, బెల్టు, గుర్తింపుకార్డులు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సంస్థ నుంచి చేయూత అందుతుందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని, ప్రణాళికలు రూపొందించుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి ముమ్మన రమణ, ప్రధానోపాధ్యాయులు జి.రామారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


విద్యార్థులకు గుర్తింపుకార్డులు పంపిణీ చేస్తున్న చేయూత ప్రతినిధులు

క్రీస్తు ప్రార్థనా మందిరాల్లో వేడుకలు

ధర్మవరం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: నూతన సంవత్సరం ఆగమనం సందర్భంగా సోమవారం మండలంలోని పలు క్రీస్తు ప్రార్థనా మందిరాల్లో భక్తిగీతాలాపన, ప్రార్థనలు నిర్వహించారు. ధర్మవరంలో పంచాయతీ కార్యాలయం సమీపాన ఉన్న చర్చిలో వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గొర్లె దేముడు, మాలమహానాడు నాయకులు డోల కేశవ, వెలమ సంఘం జిల్లా కార్యదర్శి అల్లు కిట్టుబాబు, ఫాస్టరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు రద్దుతో విద్యార్థులకు ఇక్కట్లు

జామి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన జామి నుంచి విజయనగరం వెళ్లే ఉదయం 7 గంటల బస్సు రద్దును ఆర్టీసీ అధికారులు రద్దు చేయడంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎస్.కోట డిపో నుంచి విజయనగరానికి నడిచే బస్సు కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేది. ఉద్యోగులు, వ్యాపారులకు అనుకూలంగా ఉండేది. ఇటీవల వారం రోజులుగా అర్ధాంతరంగా ఈ సర్వీసును రద్దు చేశారు. దీంతో ఉదయం పూట సకాలంలో బస్సుల్లేక విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. జామి, జాగరం, పావాడ, చింతాడ నుంచి విజయనగరం వెళ్లే వందలాది విద్యార్థులకు ఈ బస్సే ఆధారంగా ఉండేది. ఇప్పుడు దీన్ని రద్దు చేయడంతో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఎస్.కోట డిపో అధికారులు ఈ ప్రాంత విద్యార్థులు, ప్రయాణికులు ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని ఉదయం విజయనగరం వెళ్లే 7 గంటల బస్సును పునరుద్ధంచాలని ప్రజలు కోరుతున్నారు.

గోశాల నిర్మాణానికి శ్రీకారం

గనివాడ, గేదెలవానిపాలెం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మండలంలోని గనివాడ, గేదెలవానిపాలెం గ్రామాల సమీపంలో 'మార్వాడ్ గోశాల' శ్రీకృష్ణ మందిరం నిర్మాణానికి రాజస్థాన్‌కి చెందిన బీమారామ్‌బాబా సోమవారం శ్రీకారం చుట్టారు. రాజస్థాన్‌కి చెందిన పలువురు మార్వాడీల సహకారంతో ఇక్కడ నిర్మాణాలు చేపట్టడానికి గ్రామస్తుల సహకారం కోరుతున్నట్లు తెలిపారు. గనివాడ, గేదెలవానిపాలెం, వేచలపువానిపాలెం గ్రామాలకు సమీపంలో ఉన్న పైడితల్లమ్మ ఆలయం సమీపంలో గోశాల, శ్రీకృష్ణ మందిరం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణ ప్రాంతానికి సోమవారం వచ్చి స్థలాన్ని గ్రామపెద్దల సమక్షంలో పరిశీలించారు. ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదలకు చలి రగ్గులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీమరామ్‌బాబా మాట్లాడుతూ ఇక్కడ మార్వాడ్ గోశాల, శ్రీకృష్ణమందిరం నిర్మిస్తామని చెప్పారు. ఉచిత బోధనలు, ఉచిత అన్నదాన కార్యక్రమాలు, పశువులు, పక్షుల పెంపకం ఉంటుందని వివరించారు. ఉచిత విద్యాబోధన కల్పిస్తూ ఉచిత బోజన సదుపాయం కల్పిస్తామని ఇది అంతా మార్వాడీలు ఇతరుల సహకారంతో నడుస్తుందని వివరించారు.


నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

CLASSIFIEDS

BUSINESS SERVICES

READYMADE & TEXTILES

చేనేత చీరలపై 50% తగ్గింపు సొసైటీ ధరలకే నాణ్యమైన చేనేతలు (చాపులు, లుంగీలు, తువ్వాల్లు మొ॥) అమ్మకం. హేండ్‌లూమ్ హౌస్, Opp. అమ్మవారి గుడి, VZM.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

REAL ESTATE

LAND FOR SALE

పెద్దతాడివాడ జంక్షన్ (మెర్సీ మిషన్ స్కూల్) నుండి 1 KM దూరంలో ఇండ్ల స్థలములు అన్ని రకముల సదుపాయాలతో అమ్మకమునకు కలదు. (ల్యాండ్ కన్వర్షన్ 30 Ft) Con: 8074200925.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్), R.J. ఎం॥ప్రై॥ - 95818 61964.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, వైజాగ్ - 77940 62711.

ఇంటివద్ద ఉండి బోయిలింగ్ జీడిపప్పు యూనిట్ 20 Kg నుండి 200 Kg తయారుచేసుకొనే కెపాసిటీ యూనిట్ మీ ఆర్డర్‌పై తయారుచేసి అమ్మడును. సం॥ప్ర॥ 7032502069.

XEROX

న్యూఇయర్ స్పెషల్ ఆఫర్: A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్. ఈ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ✆ 98666 81666.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తు బ్రిడ్జి డౌన్, ఇందిరానగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

COMPUTERS

మీకంప్యూటర్, ల్యాప్‌టాప్ ఎటువంటి PC అయిన మీ ఇంటివద్దకే వచ్చి రిపేర్ చేయబడును. సెకెండ్స్ కూడా అమ్మబడును. Doorstep Service. Con: 9030167690.

VZM టౌన్‌లో కంప్యూటర్లుగాని, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ అద్దెకు లేదా లీజుకు కావలెను. Cell: 8977630005, 9063312505.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సం॥ప్ర॥ 79953 92747, 96030 55647.





WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PROFESSIONAL SERVICES

ASTROLOGY

జ్యోతిష- వాస్తు సలహాలకు సంపూర్ణ జాతకాలకు గ్రహదోష నివారణలకు శుభముహూర్తంలకు సం॥ప్ర॥ శ్రీ సంతోషీదేవి జ్యోతిష్యాలయం. సిద్ధాంతిని: శ్రీమతి M. విశాలాక్షి B.A, MIG-260, APHB కాలనీ, బాబామెట్ట, VZM. Con: 9866087274.

REAL ESTATE

విజయనగరం, విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో ఇల్లు, ఇండ్ల స్థలములు, పొలాలు మరియు అపార్టుమెంట్లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్రదించండి. రాజుచౌదరి. 9963777456, 7989885789.

FLAT FOR SALE

రూ॥ 50 వేలు డౌన్‌పేమెంట్‌తో 2 లక్షల డిస్కౌంట్ 18.5 లక్షల Flat 16.5 లక్షలకే పొందండి. 2 B/R, 1000 Sft, Car Parking & Lift VZM, పెదతాడివాడ ఆంధ్రాబ్యాంక్ దగ్గర Con: 89777-77899.

HOUSE FOR SALE

40 Lakhs independent Houses 1600 Sft, east facing 40 feet road, ready to occupy at Pendurthi and China Mushidiwada House Plot 5 Lakhs 2 KM new 6 lines bypass Road. 7661970899, 7661973283.

38 Lakhs 3 BHK independent House (1600 Sft) for sale at China Mushidiwada. Bank loan available. Contact: 7661970899, 7661973283.

PLOT FOR SALE

విజయనగరం, గంటస్తంభంకు 3 కి.మీ. సమీపంలో ఉడా అప్రూవ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి. సెల్: 7386312528.

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

222 చ॥గ॥ల ఉడా Plot VZM నుండి 4 KM దూరంలో 6 లైన్ల బైపాస్ రోడ్‌కు 3వ Plot అమ్మకమునకు కలదు. Con: 7396622711.

JOBS

Wanted Teacher for Primary Mathematics & Higher Biology for Gurajada Eng. Medium School, Phoolbaugh, VZM. C: 9491271151.

Domestic కార్గో సర్వీసెస్‌లోని ప్యాకింగ్, పార్శిల్, మెయిన్‌టెనెన్స్ సెక్షన్స్‌కై ప్యాకర్స్, టీంలీడర్స్, హ్యాండ్లింగ్ స్టాఫ్ కా॥ జీ: 13-18 వేలు+ ఇన్‌సెంటివ్స్. ✆ 8686486309

హైద్రాబాద్‌లో 5 స్టార్ హోటల్స్‌కి సర్వీస్ బాయ్స్, హెల్పర్స్, సె॥గార్డ్స్ కావలెను. జీతం: 13200-15000. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9550284808, 9885311366

విశాఖపట్నం నగరపరిధిలో జరుగుతున్న డోర్ to డోర్ హౌసింగ్ సర్వేకు అర్జెంట్‌గా డిగ్రీ/ ITI/ డిప్లమో ఫెయిల్ or పాస్ అభ్యర్థులు కావలెను. సం॥ప్ర॥ 9603485698, 9603445562 (రవితేజ)

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986@gmail.com

విజయనగరం కంటోన్మెంట్ వద్ద 24 గంటలు ఇంటిపని వంటపని చేయుటకు ఒక చురుకైన ఆడ మనిషి కావలెను. ఫోన్: 7799100527

నిరుద్యోగ యువతీయువకులకు DTP, Hardware కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి మరియు ఉపాధి కల్పించబడును. ✆ 7032256333, 7680801780.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

స్వాగత A/c రెస్టారెంట్, ముడిదాం, VZM నందు పనిచేయుటకు వెయిటర్స్ (F/M), కెప్టెన్స్ (F/M), క్యాషియర్ కమ్ అకౌంటెంట్ (F), క్లీనర్స్ (M) కావలెను. C: 8978194357.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

BPO / CALL CENTER

ప్రముఖ ఢిల్లీ కాల్ సెంటర్లో పనిచేయుటకు తెలుగు కాలర్స్ కావలెను. అర్హత - 10th - Degree. జీతం: 11000/- + Best Incentives + Room. Ph: 9971085805.

SECURITY GUARDS

తగరపువలస పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటి. జీతం: 8500/- PF, ESI, రూమ్, క్యాంటీన్ సదుపాయం కలదు. 9246984359, 9248084347, 7093066626.

TOURS & TRAVELS

19రో॥ చార్‌ధామ్ యాత్ర:- కేదార్, బద్రి, గంగోత్రి, యమునోత్రి, హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, ఆగ్రా, మధుర, బృందావన్, ఢిల్లీ, కురుక్షేత్ర, బ్రహ్మసరోవరం. రైల్లో యాత్ర తేది: 2-5-2018, మనిషి ఒక్కరికి 22999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

14 రో॥ నేపాల్- ముక్తినాథ్ యాత్ర. ఖాట్మాండ్, ముక్తినాథ్, జనక్‌పూర్, లుంబిని, పోక్రా, మనోకామ్న, కాశీ తే. 27.03.18 Rs @ 15,999/- పసుపతినాథ్ ట్రావెల్స్. ✆ 96767 43487.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సేవలకు సిద్ధమై...

● జిల్లాలోని పురపాలక సంఘాల్లో కీలకంగా సాధికారమిత్రలు ● మెప్మా ఆధ్వర్యంలో ఐదింటిలో ఎంపిక

● ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య సంధానకర్తలు వీరు..

జిల్లాలోని పురపాలక సంఘాల్లో సాధికార మిత్రలు సిద్ధమయ్యారు. అటువంటి వారిని ఎంపిక చేసి వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వీరు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంధానకర్తలుగా వ్యవహరిస్తారు. ఇలా పనిచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వీరి ఎంపికకు ప్రాధాన్యం ఇచ్చింది. ఆయా స్వయంసహాయక సంఘాలకు చెందిన సభ్యులనే సాధికార మిత్రలుగా ఎంపిక చేస్తారు.

– విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే



ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి, చురుగ్గా దూసుకెళ్లే వారిని సాధికార మిత్రలుగా ఎంపిక చేస్తున్నారు. ఈ విధంగా ఎంపిక చేసే ఎస్‌హెచ్‌జీ మహిళల వయస్సు 45 ఏళ్ల లోపు ఉండాలి. అటువంటి వారికే ప్రాధాన్యం ఇస్తారు. సానుకూల దృక్పథం, చదవడం, రాయడం వచ్చిన వారు, కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత కలిగిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతీ 35 ఇళ్లను ఒక క్లస్టర్‌గా పరిగణించి ఒకరిని ఎంపిక చేశారు. వీరు ఎటువంటి పారితోషికం తీసుకోకుండా సేవలు అందజేస్తారు. ఆయా ఇళ్లలోని వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ఆయా పథకాలకు వారిని అర్హులను చేయడం చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిష్టియన్, మైనార్టీ రుణాలు పొందే విధానం, పింఛన్లు, రేషన్ కార్డులకు అర్హులైన వారు ఉంటే వారికి తెలియజేయడం చేస్తారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు చేరువ చేయడానికి వీరు తోడ్పాటు అందిస్తారు. సామాజిక, ఆర్థికపరమైన అంశాలపైన అవగాహన కల్పిస్తారు. జిల్లాలోని నాలుగు పురపాక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. ఇంకా అన్నింటిలో ఆరు శాతం మాత్రం ఎంపిక చేయాల్సి ఉంది. జిల్లాలో మొత్తం 3,377 క్లస్టర్లగా విభజించారు. ఇంత వరకు 3,202 క్లస్టర్లకు సాధికార మిత్రలను ఎంపిక చేశారు. వారి పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ విధంగా ఎంపికైన వారిపై ఏ విధమైన ఆరోపణలు వచ్చినా వారిని విచారణ చేసి తొలగించే అవకాశం ఉంది.

ఇలా జిల్లాలోని ఐదింటిలో...: జిల్లాలోని విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు, నెల్లిమర్ల నగర పంచాయతీల్లో సాధికార మిత్రల ఎంపిక ఇలా చేశారు.

పేరు	ఎంపిక చేసిన క్లస్టర్లు	ఎంపిక చేయాల్సినవి	ఇళ్ల సముదాయాలు
విజయనగరం	1675	1745	51,576
బొబ్బిలి	497	527	14,942
పార్వతీపురం	406	441	12,123
సాలూరు	399	436	12,127
నెల్లిమర్ల నగర పంచాయతీ	224	228	6,677



అన్ని శాఖల ఫలాలు అందేలా చూస్తారు..: జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో సాధికార మిత్రలను ఎంపిక చేశాం. ఇంకా ఆరు శాతం చేయాల్సి ఉంది. ఎంపిక చేసిన వారికి శిక్షణలు ఇచ్చాం. అన్ని ప్రభుత్వ శాఖల ఫలాలు వీరికి ఎంపిక చేసిన ఇళ్లకు అందే విధంగా చూస్తారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తారు. 35 ఇళ్లను ఒక క్లస్టర్‌గా పరిగణించడం జరుగుతోంది. ప్రభుత్వ పథకాలు అందే విధంగా అవగాహన కల్పిస్తారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వీరు వారధిగా వ్యహరించి సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యే విధంగా చూస్తారు.

– ఎం.లక్ష్మునాయుడు, పథక సంచాలకులు, పట్టణ పేదిరిక నిర్మూలనా సంస్థ

రైలుబస్సు సేవలు ప్రారంభం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి- సాలూరు మధ్య రైలుబస్సు సేవలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. గత ఆరు నెలలుగా బస్సుల మరమ్మతు కారణంగా సేవలు నిలిచిపోయాయి. సుమారు 20 గ్రామాల వాసులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఉన్నతాధికారులు స్పందించారు. బస్సు స్థానంలో రెండు పెట్టెల రైలును నడపడానికి చర్యలు చేపట్టారు. ట్రైల్ రన్ చేశాక కొన్ని సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో మళ్లీ రైలుబస్సును పునరుద్ధరించారు. గతంలో రెండు బస్సులు ఉండేవి. ఇవి మరమ్మతుకు గురయ్యాయి. వీటిని బాగు చేశాక సేవలను ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజలకు ఇక కష్టాలు తొలిగాయని చెప్పవచ్చు.

కాలమానిని ఆవిష్కరణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్), యూటీఎఫ్ నూతన సంవత్సరం కేలండర్, దైనందినిలను సోమవారం తన స్వగృహంలో జడ్పీ అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి ఆవిష్కరించారు. ఆయా సంఘాల నాయకులు శాంతమూర్తి, బి.ఎ.జగన్నాథరావు, ఇజ్జిరోతు రామునాయుడు, డి.రాము, కె.శేషగిరి, అల్లూరి శివవర్మ, రమేష్‌చంద్ర పట్నాయక్ పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కేలండర్ ఆవిష్కరిస్తున్న స్వాతిరాణి



యూటీఎఫ్ కేలండర్‌ను ఆవిష్కరిస్తూ...

విధి నిర్వహణలో మంచిపేరు పొందాలి



నాలుగో తరగతి ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరిస్తున్న వివేక్‌యాదవ్

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం కాలమానిని సోమవారం తన కార్యాలయంలో కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆవిష్కరించారు. నాలుగో తరగతి ఉద్యోగులందరూ కుటుంబాలతో ఆనందంగా ఉండాలని, విధి నిర్వహణలో మంచి పేరు పొందాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు ఎం.లక్ష్మణరావు, కార్యదర్శి కె.లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి ఎం.గంగాప్రసాద్‌లు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణులకు చేయూతనివ్వాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పొట్నూరు భాస్కరరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు డ్వాశోభాస్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, ఎమ్మెల్సీ కోలగట్లను కలిసి సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో నాయిబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి చేయూతనివ్వాలని భాస్కరరావు కోరారు.

ఊరినో స్టారు చేద్దాం..



● ఏడు నక్షత్రాల కూటమికి చేరడమే అభివృద్ధి
● నేటి నుంచి జన్మభూమి వేడుకలు

జన్మభూమి-మావూరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రామాల అభివృద్ధి సూచికలను ప్రభుత్వం ప్రకటించి ఏడు నక్షత్రాలుగా రూపొందించింది. ఒక్కో అంశంలో ప్రగతి సాధిస్తే ఒక స్టారును సూచిస్తూ ఏడు అంశాల్లో నక్షత్రాలుగా నిలిచిన గ్రామాలను అభివృద్ధికి సంకేతంగా చూపే విధానాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే జన్మభూమి సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి రెండు వేలు పింఛన్లు పంపిణీకి సిద్ధం చేశారు. ఈసారి పూర్తిగా జన్మభూమి కమిటీలు, ఎమ్మెల్యేలు చెప్పిన వారికే కాక అధికారుల విచక్షణాధికారానికి వంద పింఛన్లు కేటాయించారు. ముఖ్యమంత్రి డాష్‌బోర్డుకు తమకు పింఛన్లు మంజూరు చేయాలంటూ వినతులు చేసుకున్న వారికి కూడా ఈసారి పింఛన్లు మంజూరయ్యే అవకాశముంది

న్యూస్‌టుడే, పార్వతీపురం

జన్మభూమిలో ప్రాధాన్యతాంశాలుగా గుర్తించిన నక్షత్రాంశాలలో ప్రధానమైనది ప్రతి ఇంటికి విద్యుత్తు, వంటగ్యాసు అందించే లక్ష్యం సాధించిన పంచాయతీలు ఒక నక్షత్రాన్ని సాధిస్తాయి. జిల్లాలో దీనదయాళ్ గ్రామీణ విద్యుత్తు పథకం కింద దాదాపుగా అన్ని ఇళ్లకు విద్యుత్తు సదుపాయం కల్పించే పథకాన్ని అమలు చేశారు. గిరిజన ప్రాంతంలో మాత్రం కొత్తగా ఆవాసాలు ఎప్పటికప్పుడు ఏర్పడుతుండడం వల్ల 12 ఆవాసాలకు విద్యుద్దీకరణ చేయాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. ఇందులో తొమ్మిది గ్రామాలు ఉపప్రణాళిక ప్రాంతంలో ఉన్నాయి. మరో మూడు గ్రామాలు మైదాన ప్రాంతాలకు అనుసరించి ఉన్నాయి. వీటిని విద్యుద్దీకరించేందుకు రూ.35.46 లక్షలతో పనులు చేస్తున్నారు. ఇవి పూర్తయితే జిల్లాలోని అన్ని గ్రామాలకు ఒక నక్షత్రం అందినట్లే చెప్పుకోవాలి. వీటితో పాటుగా వంటగ్యాసు సరఫరాను కూడా చేర్చారు. జిల్లాలో ఇప్పటికి గ్యాసు వినియోగిస్తున్న కుటుంబాలుగా 5,53,661 కుటుంబాలు ఉన్నాయి. దీపం కనక్షన్లు కొత్తగా మంజూరయ్యాయి. వీటిలో ఇంకా కొన్ని విడుదల చేయాల్సి ఉంది. ఒక్కో మండలానికి సగటున ఐదు వేలు కనక్షన్లు మంజూరు చేయగా 50శాతం ప్రగతి సాధించారు. వీటిని కూడా పంపిణీ చేస్తే పూర్తిగా వంటగ్యాసు వినియోగిత జిల్లాగా ప్రకటించే వీలుంటుంది.

తాగునీరు కల్పన..

పంచాయతీల్లో అన్ని ప్రాంతాలకు సురక్షిత నీటిని అందిస్తే పల్లెల సిగలో మరో నక్షత్రం చేరుతుంది. ముఖ్యంగా ఉపప్రణాళిక ప్రాంతంలోనే సురక్షిత నీటిని అందించలేని పరిస్థితి నెలకొంది. గిరిజన ప్రాంతంలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీటిని అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 235 గ్రామాలకు తాగునీరు అందించే ప్రణాళిక అమలు చేయడానికి రూ.73 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. ఇవి కాక అంతర్గత సహాయ కార్యక్రమం కింద 836 పనులకు రూ.2.31 కోట్లు అవసరమవుతుంది. ఈ నిధులన్నీ మంజూరు కావడంతో పాటు తలకు 50 లీటర్ల నీటిని అందించేందుకు రూపొందించిన పథకాలు పూర్తిచేస్తే జిల్లాలో రెండో నక్షత్రం పొందిన పంచాయతీలు కనిపిస్తాయి.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పారిశుద్ధ్యం మెరుగైతే పంచాయతీలకు మూడో నక్షత్రం ప్రగతికి నిదర్శనంగా అందుతుంది. ఇప్పటికే అన్ని పంచాయతీల్లో నిర్దిష్టంగా పారిశుద్ధ్య వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఉపాధి పథకంలో అనుసంధానించి పనులు చేయాలని నిర్ణయించారు. ఈ విషయంలో పంచాయతీలు కాస్తంత వెనుకబడే ఉన్నాయి. ఇప్పుడిప్పుడే చెత్త నుంచి సంపద సృష్టించే పథకాలకు శ్రీకారం చుడుతున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని పెద్దఎత్తున్న చేపడుతున్నారు. ఉప ప్రణాళిక ప్రాంతంలో 67,871 మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో 1.50 లక్షల మరుగుదొడ్ల నిర్మాణంలో దాదాపుగా 80శాతం లక్ష్యం చేరుకున్నాడు.

సహజ వనరులు సద్వినియోగం..

సహజవనరుల సద్వినియోగం చేసుకోవడం ద్వారా పంచాయతీలు మరో నక్షత్రాన్ని చేరుకోవచ్చు. ఇప్పటికే జిల్లాలో దాదాపుగా 20 వేలకు పైగా నీటి కుంటలు తవ్వకం చేపట్టారు. మైదాన ప్రాంతంలోని నీటిసంరక్షణ నిమిత్తం కొత్తగా నిధులు విడుదలయ్యాయి. ఏజెన్సీ ప్రాంతంలో ప్రధానమంత్రి క్రిషిసంచాయి యోజన కింద రూ.55 కోట్లతో జలయాజమాన్యం, సహజ వనరుల యాజమాన్యపనులు చేపడుతున్నారు. ఇవన్నీ పూర్తయితే జిల్లాలో ప్రతి పల్లెలో సహజ వనరులు అభివృద్ధి జరిగి మరో అడుగు ముందుకెళ్లి గ్రామాలు సస్యశ్యామలమవుతాయి.

మౌలిక వనరులపై శ్రద్ధాసక్తులేవీ?

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వనరుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఈ అంశానికి నక్షత్రానికి అనుసంధానించారు. గ్రామాల్లో లింకురోడ్డు, సిమెంటు రహదారులు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఈపనులు పంచాయతీ పాలకులు వేగవంతం చేయాలి. భవన నిర్మాణాలు వరకు వచ్చే సరికి ప్రగతి నత్తనడకగా సాగుతోంది. శ్మశానవాటికలు అభివృద్ధికి నిధులు కేటాయించినప్పటికీ వీటిపై ఎక్కడా దృష్టి నిలవడంలేదు. ఇవన్నీ పూర్తిచేస్తే.. పంచాయతీల సిగలో మరో నక్షత్రం వెల్లివిరుస్తుంది.

ప్రతి కుటుంబానికి రూ.10వేల ఆదాయం

ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం కల్పించేలా ప్రణాళిక అమలైతే పంచాయతీలకు మరో నక్షత్రం చేరుతుంది. ఇప్పటికే జిల్లాలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇస్తున్నారు. అగరవత్తులు తయారీ, కొవ్వొత్తులు తయారీ, టైలరింగు వంటి అంశాల్లో మహిళలకు శిక్షణలు ఇప్పుడు ఇస్తున్నారు. ఈ కార్యక్రమం ఇప్పుడిప్పుడే అమలవుతుంది. అందువల్ల దీన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ అంశం మరో నక్షత్రంగా పల్లెల్లో ప్రగతి వెలుగులు నింపుతాయి. జన్మభూమి-మావూరులో వీటి సాధనకు ప్రయత్నించాలి.

డిగ్రీ విద్యార్థుల భాగస్వామ్యం

ఉన్నత విద్యాశాఖ నుంచి ఆదేశాలు జారీ



రాష్ట్ర ప్రభుత్వం అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో డిగ్రీ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి ద్వారా అన్ని విశ్వవిద్యాలయాల పరిధిలోని డిగ్రీ కళాశాలలకు ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొనాల్సి ఉంటుంది. ప్రతి కళాశాలకు ఒక సమన్వయకర్తను నియమించి పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించాలంటూ ప్రభుత్వం ఆదేశాల్లో ప్రస్తావించింది. ప్రతిరోజు రోజువారీ నివేదికను విశ్వవిద్యాలయాలకు పంపాలంటూ డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులకు సూచించింది.

న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

గ్రామ ప్రజలతో పాటు వారు కూడా ప్రభుత్వం సూచించిన 11 అంశాల్లో చైతన్యం కావలసి ఉంటుంది. కుటుంబ వికాసం, సామాజిక వికాసంతో పాటు ప్రభుత్వ లక్ష్యాలను చేరడానికి పదిరోజుల్లో గ్రామస్థాయిలో నిర్వహించే చర్చాగోష్ఠుల్లో విద్యార్థులు పాల్గొనాల్సి ఉంటుంది.

పథకాలపై అవగాహనకే..

జన్మభూమి కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ తీసుకున్న నిర్ణయం వెనక ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలపై వారికి అవగాహన కలిగించడమే ప్రధాన ధ్యేయమన్నది స్పష్టమవుతోంది డిగ్రీ విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భాగస్వామ్యం కావాలంటూ ప్రభుత్వం సూచించింది. రోజుకో అంశంపై జరిగే చర్చల్లో విద్యార్థులు, గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.

ప్రతి కళాశాలకు సమన్వయకర్త

ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్యతను ఆ కళాశాలలో పనిచేసే ఉద్యోగుల్లో ఎవరో ఒకరికి అప్పగించాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. కళాశాల తరపున నియమించిన సమన్వయకర్త తమ విద్యార్థులను వెంటబెట్టుకుని మధ్యాహ్నం జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలకు హజరు కావాల్సి ఉంటుంది. దీనితో పాటు ప్రతి రోజు జరిగే కార్యక్రమాల్లో ఎంత మంది విద్యార్థులు భాగస్వామ్యం అయ్యారు, ఏ అంశంపై చర్చించారు తదితర వివరాలన్నింటిని ఆయా కళాశాలల ప్రధానాచార్యులు రోజువారీ నివేదిక విశ్వవిద్యాలయాలకు నివేదించాల్సి ఉంటుంది. జన్మభూమి కార్యక్రమ చివరి రోజున నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములయ్యేలా చూడాల్సి ఉంటుంది. ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్లు ఉన్నత విద్యామండలి ఆదేశాల్లో పేర్కొంది.

అన్ని మతాలకు రాజ్యాంగమే శిరోధార్యం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అన్ని మతాలకు రాజ్యాంగమే శిరోధార్యమని జనవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జన విజ్ఞానవేదిక కార్యాలయంలో 'మతం-నమ్మకం, మూఢనమ్మకం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ లౌకిక భారతదేశంలో అన్ని మతాలు వారు రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సూత్రాలను గౌరవించాల్సిందేనని అన్నారు. జేవీవీ విద్యా కమిటీ కన్వీనర్ ఎ.వి.రాజశేఖర్, జాతీయ ఉపాధ్యక్షులు జి.లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలు ఎక్కువవుతున్న తరుణంలో ప్రజలను చైతన్య పరిచి సమాజంలో నుంచి వాటిని పారద్రోలే విధమైన చర్యలకు ప్రభుత్వాలు కదలి రావాలన్నారు. మూఢనమ్మకాలను పారద్రోలకపోతే సమాజం అభివృద్ధి కుంటుపడటమే కాకుండా అనేక నేరాలు-ఘోరాలు జరుగుతాయన్నారు. జేవీవీ నాయకులు గంద్రేటి అప్పలనాయుడు, జేవీవీ కార్యకర్తలు, అభిమానులు, యువత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేవీవీ జాతీయ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి

అధికారులను తిట్టడం సమంజసమా?

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ప్రశాంతమైన విజయనగరం జిల్లాలో ఎమ్మెల్యేలు అధికారులను హడలెత్తించే విధంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు ఒక ప్రకటనలో ఆరోపించారు. జిల్లా పరిషత్తు సమావేశంలో గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడుతో పాటు కొంత మంది ఎమ్మెల్యేలు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఇష్టానుసారంగా మాట్లాడటాన్ని ఆయన ఖండించారు. ఓ వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతి జరగట్లేదని బహిరంగ వేదికలపైన చెబుతున్నారని, జిల్లాలో ఎమ్మెల్యేలు అవినీతి జరుగుతుందని సమావేశాల్లో బహిరంగంగా ప్రస్తావిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాప్రతినిధులు అధికారులను గౌరవించాలని ఆయన కోరారు. అధికారులు తీరుపట్ల ఇదే రకంగా వ్యవహరిస్తే వారు ఉద్యమాలు చేపడతారని చెప్పారు. కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, ముఖ్యమంత్రి చంద్రబాబులు ఈ విషయంలో కలుగుజేసుకొని గజపతినగరం ఎమ్మెల్యేతో క్షమాపణ చెప్పించాలని కోరారు.

నేటి నుంచి కూచ్‌బిహార్ క్రికెట్ ట్రోఫీ

ఆంధ్రా- గుజరాత్ జట్ల మధ్య మ్యాచ్



సాధన చేస్తున్న ఆంధ్రా, గుజరాత్ క్రీడాకారులు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోపి చింతలవలస వద్ద ఉన్న డాక్టర్ పీవీజీ రాజు-ఏసీఏ స్పోర్ట్సు మైదానంలో ఈనెల 2 నుంచి 5 వరకు కూచ్‌బిహార్ ట్రోఫీలో భాగంగా ఆంధ్రా-గుజరాత్ జట్ల మధ్య అండర్-19 క్రికెట్ మ్యాచ్ జరుగుతుందని ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.దేవవర్మ తెలిపారు. ఏసీఏ పర్యవేక్షణలో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించి ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సోమవారం మైదానంలో ఇరు జట్ల క్రీడాకారులు ముమ్మర సాధన చేశారని వివరించారు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుందన్నారు. అంపైర్లుగా రవిశంకర్, సరాజిత్‌లహరి వ్యవహరించనున్నట్లు ఆయన చెప్పారు.

వెలమ సంఘం(బీసీ) కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వెలమ సంక్షేమ సంఘం(బీసీ) వ్యవస్థాపక అధ్యక్షునిగా కొరుపోలు సత్యారావు, ప్రధాన కార్యదర్శిగా మేళాపు శ్రీహరినాయుడు, కోశాధికారిగా తెంటు అశోక్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎస్.నాయుడు, డా॥ బొత్స ప్రసాద్, శీరసత్యనారాయణ, గుఱుపూరు రామారావు, డెక్కా వెంకటరావు, పెద్దింటి సుగుణాకరరావు 50 మందితో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని రాష్ట్ర నాయకుడు గొట్టాపుచిన్నంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.

గుడ్ల ధరలు

ఈ క్రింది తేదీలకు NECC వైజాగ్ జోన్ వారు ప్రకటించిన గుడ్ల ధరలు
(100 గుడ్ల ధర)

తేదీ	విశాఖపట్నం	విజయనగరం & శ్రీకాకుళం
31-12-2017	360/-	364/-
01-01-2018	370/-	374/-
02-01-2018	380/-	384/-

- జోనల్ ఛైర్మన్, NECC, వైజాగ్ జోన్

ఇల్లా.. పూలతోటా?



ఇంటికి వెళ్లేముందు రెండు వైపులా పూల మొక్కలు



వివిధ రకాల పూలమొక్కల మధ్యలో పెద్ద గులాబీ

ఒక్కొక్కరిది ఒక్కో అభిరుచి. దీనికి వయసుతో పనిలేదు. అలాంటి కోవకు చెందుతారు తెర్లాం గ్రామానికి చెందిన దత్తి ప్రభావతి. ఈమె దివంగత విద్యావేత్త, విశ్రాంత సాంకేతిక బోర్డు సంయుక్త సంచాలకులు దత్తి కృష్ణమూర్తి సతీమణి. వివిధ రకాల పూల మొక్కలు పెంచడం, ఆనందాన్ని పంచడం ఈమెకు ఎంతో ఇష్టం. స్థానిక స్టేట్ బ్యాంకుకు ఎదురుగా, ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం పక్కన ఈ ఇల్లు ఉంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆవరణను కూడా ఆహ్లాదకరంగా ఉంచితే అదే ఆరోగ్యమనేది ప్రభావతి ఉద్దేశం. అదే ఆలోచనతో ఎంతదూరం నుంచైనా పూల మొక్కలను తెప్పించి నాటించి జాగ్రత్తగా పెంచి పోషిస్తున్నారు. వీటి పెంపకానికి ఓ మనిషిని కూడా నియమించారు. కడియం, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు తెప్పించి ఇంటి ఆవరణను పూదోటగా తీర్చిదిద్దారు. రకరకాల కాగితం పూల మొక్కలు, బంతిపూలు, గడ్డిచామంతి మొక్కలతో స్వాగతం పలికినట్లుగా ఉంటాయి. పూల తోటలో మిరప మందారం, రకరకాల గులాబీలు, వెలుతురు తగిలితే మాడిపోయే పుష్పాలు, పసుపు, ఎరుపు, తెలుపు మందారాలు పెంచుతున్నారు. ఇంటికి ఎదురుగా ఉన్న స్థలం ఖాళీగా ఉంచడం ఇష్టంలేక మొక్కజొన్న సాగు చేయిస్తున్నారు. ఆరు పదుల వయసు దాటినా ఆమెలో ఉత్సాహం తగ్గలేదు. ప్రతి మొక్క దగ్గరకు వెళ్లి పరిశీలించి పెంచుతున్న వ్యక్తులకు తగు సూచనలు, సలహాలిచ్చి కాపాడుతున్నారు. మొక్కల పెంపకంతో ఆనందం, ఉత్సాహం కలుగుతాయని, తద్వారా ఆరోగ్యానికి దారితీస్తుందని ప్రభావతి చెబుతున్నారు.

–న్యూస్‌టుడే, తెర్లాం



పెంచుతున్న పూలతోటలో ప్రభావతి

ఆడితే చూడాల్సిందే



కోలాటంలో సాధన చేస్తున్న విద్యార్థినులు

దేవుపల్లి(బొండపల్లి), న్యూస్‌టుడే: ఓ పక్క చదువు.. మరోపక్క క్రీడలు.. ఇంకోపక్క యోగా.. ఇలా క్షణం తీరిక లేని ఆ బాలికలు తమ అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవడానికి, మానసిక సంతృప్తి చెందడానికి, మంచి ఆలోచనలు పొందడానికి ఓ వినూత్న ఆలోచన చేశారు. బొండపల్లి మండలంలోని దేవుపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు కోలాటం సాధనకు ఆసక్తి చూపుతున్నారు. కేవలం సాధనకే పరిమితం కాకుండా ప్రదర్శనలిస్తూ ఆకట్టుకుంటున్నారు. వ్యాయామంతో పాటు మానసిక దృఢత్వానికి ఇది ఎంతో సాయపడుతుందని వారు నమ్ముతున్నారు. ఆ బాటలో సాగుతున్నారు.

ఆరోగ్య పరిరక్షణ గురించి: జిల్లాలో కొందరు మహిళలు ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామశాలకు వెళ్తుంటారు. ఇంకొందరు మైదానాలకు నడకకు వెళ్తుంటారు. ఈ రెండూ సాధ్యంకాని వారు కొద్దికాలంగా కోలాటం సాధన కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవుపల్లి కేజీబీవీ విద్యార్థినులు సుమారు 100 మంది ఆరు బృందాలుగా ఏర్పడి సాయంత్రం వేళల్లో, పండగ సెలవుల్లో కోలాటంపై ఎంతో మక్కువ చూపుతూ సాధన చేస్తున్నారు. కేవలం ఒకచోట సాధనకే పరిమితం కాకుండా ఆవకాశం దొరికినప్పుడు ఆధ్యాత్మిక కోణంలో ఆలయాల్లో, పురవీధుల్లో, దేశనాయకుల పుట్టిన రోజుల్లో తమ ప్రతిభను ప్రదర్శిస్తుండడం విశేషం.

తనకు సహచర విద్యార్థులతో కలిసి కోలాటం సాధన చేయడంతో ఇప్పుడు అందరితోనూ కలగొలుపుగా ఉంటున్నానని పదోతరగతి విద్యార్థిని సి. హెచ్. సాయికుమారి చెబుతోంది. ప్రస్తుతం పాఠశాలలో కోలాటం, నృత్యం సాధన చేయడంతో ఆరోగ్యంగాను, సంతోషంగా ఉంటున్నానని విద్యార్థిని ఎం. అంజలి అంటోంది. మానసిక ప్రశాంతత వచ్చినట్లు పదోతరగతి విద్యార్థిని పి. రాశి చెప్పింది. కొత్తకొత్త పాటలు రాసి నృత్యాలు నేర్పుతున్నట్లు పీఈటీ జి. వి. సౌజన్య చెప్పారు.

పట్టలేనంత ఆనందం



మా ఇంటి వద్ద మరుగుదొడ్డి లేదు. అమ్మానాన్నలను ఒప్పించి కట్టించాను. ఇంట్లో అంతా వినియోగిస్తున్నాం. ఇందుకు గాను నాకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి కింద సైకిల్ ఇచ్చారు. దీంతో పట్టలేనంత ఆనందం కలిగింది. సైకిల్‌తో పాఠశాలకు వెళుతున్నాను.

– ఎం.సత్యనారాయణ, పదోతరగతి విద్యార్థి, కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల

ఇంట్లో సంతోషపడ్డారు



ఓడీఎఫ్‌లో భాగస్వామ్యం కావాలని, ఇందుకు మీ ఇంటివద్ద మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఉపాధ్యాయులు చెప్పారు. మరుగుదొడ్డి కట్టుకుంటే ప్రభుత్వం రూ.15 వేలు నిధులిస్తుందని, అన్నింటికీ మించి స్వచ్ఛత సాధ్యపడుతుందని ఇంట్లో చెప్పాను. ఆ పని చేసినందుకు నాకు బహుమతిగా అధికారులు సైకిల్ ఇచ్చారని చెప్పగానే ఇంట్లో వాళ్లంతా ఎంతో సంతోషపడ్డారు.

– కె.చరిష్మ, ఆరోతరగతి విద్యార్థి, కొండపాలెం ఉన్నత పాఠశాల

మూడో బహుమతి వచ్చింది



మా ఇంట్లో అమ్మానాన్నలను ఒప్పించి మరుగుదొడ్డి కట్టించాను. ఆరుబయటకు పూర్తిగా స్వస్తి చెప్పాం. ఓడీఎఫ్ సాధించినందుకు నాకు మూడో బహుమతిగా స్కూల్ బ్యాగ్, నిఘంటువు ఇచ్చారు. బహుమతి సాధించానన్న ఆనందంతో గర్వంగా ఇంటికి వెళ్లాను.

– ఎస్.పావని, నాలుగో తరగతి విద్యార్థి, బాగువలస ప్రాథమిక పాఠశాల

అమ్మానాన్నలను ఒప్పించారు!



- 'ఆరుబయట' రుగ్మతను తప్పించారు
- స్వచ్ఛ ఉద్యమంలో విద్యార్థులు
- లాటరీ పద్ధతిలో విజేతల ఎంపిక
- ఫలిస్తున్న అధికారుల ఆలోచన



లాటరీ తీసి బహుమతులు అందజేస్తున్న అధికారులు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇప్పుడు చదువుతో పాటు స్వచ్ఛ బాధ్యతను కూడా పంచుకుంటున్నారు. ఓడీఎఫ్ లక్ష్య సాధనలో భాగస్వాములవుతున్నారు. అధికార యంత్రాంగం అందిస్తున్న ప్రోత్సాహక బహుమతులు చిన్నారుల్లో స్వచ్ఛ స్ఫూర్తిని రగిలించాయి. మరుగుదొడ్డి కట్టి బహుమతిని పట్టేందుకు వారు పోటీ పడుతున్నారు.

– గరివిడి, న్యూస్‌టుడే

ఈ ఏడాది మార్చినెల నాటికి ఓడీఎఫ్ జిల్లాగా రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలన్న లక్ష్యంతో అధికార యంత్రాంగమంతా కృషి చేస్తోంది. ఇందులో పాఠశాల విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలన్న వినూత్న కార్యక్రమానికి కలెక్టర్ వివేక్‌యాదవ్ శ్రీకారం చుట్టారు. ఇంతవరకు తమ ఇళ్ల వద్ద మరుగుదొడ్డి సదుపాయం లేని విద్యార్థులు తల్లిదండ్రులను చైతన్యపర్చి నిర్మాణాలు చేయించి వాటిని వినియోగంలోకి తీసుకువస్తే అలాంటి వారికి బహుమతులను ప్రదానం చేసే కార్యక్రమం అమల్లోకి తేవడంతో మంచి స్పందన కనిపిస్తుంది. బహుమతి సాధించాలన్న ఉత్సాహంతో విద్యార్థులు ఇళ్ల వద్ద మరుగుదొడ్ల ఏర్పాటుకు పెద్దలను ఒప్పిస్తున్నారు. దీంతో ఓడీఎఫ్ లక్ష్యం చేరువవుతుంది. తద్వారా విద్యార్థుల ఇళ్లవద్ద మరుగుదొడ్ల సదుపాయం కలుగుతుంది. జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 2,730 ఉన్నాయి. వీటిలో చదువుతున్న విద్యార్థులు సుమారుగా 2.80 లక్షలకు పైగానే ఉన్నారు. జిల్లాలో ఓడీఎఫ్ కార్యక్రమం ప్రారంభించే నాటికి 1.60 లక్షల మంది విద్యార్థుల ఇళ్లకు మరుగుదొడ్ల సదుపాయం లేనట్లు గుర్తించారు. ప్రతి విద్యార్థి ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చేయడానికి ఇప్పుడు వారికి ప్రకటించిన ప్రోత్సాహక బహుమతులు బాగా దోహదపడుతున్నాయి. ఇప్పటికే చాలావరకు విద్యార్థులు తమ ఇళ్లవద్ద ఓడీఎఫ్ లక్ష్యాలను సాధించగా మిగతా వారు కూడా అదేబాట పడుతున్నారు. దీంతో బహుమతుల ప్రయోగంలో జిల్లా యంత్రాంగం ప్రయత్నం ఫలిస్తుంది.

బహుమతి ప్రదానం ఇలా..

ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులెవరైనా ఇంతవరకు తమ ఇంటివద్ద మరుగుదొడ్డి లేకుంటే కొత్తగా నిర్మాణం చేయించాలి. అంతేకాదు ఆ ఇంటిలో ఉన్నవారంతా దాన్ని వినియోగించాలి. ఆరుబయట విసర్జనను పూర్తిగా నిర్మూలించాలి. ఈవిధంగా ఇళ్లవద్ద ఓడీఎఫ్ లక్ష్యం సాధించిన విద్యార్థులను మండల స్థాయిలో ప్రతి 15 రోజులకు ఒకసారి ఎంపిక చేస్తారు. ఈ జాబితాను మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందమంతా సిద్ధం చేసి ఎంపికైన వారందరి పేర్లను లాటరీ పద్ధతిలో డ్రా తీస్తారు. ఇందులో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థికి సైకిల్, ద్వితీయ బహుమతి సాధించిన వారికి గాలి పంకా(ఫ్యాన్), తృతీయ బహుమతి కింద స్కూల్‌బ్యాగ్, డిక్షనరీ(నిఘంటువు)లను ప్రదానం చేస్తారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ప్రక్రియ సాగుతుంది. జిల్లా మొత్తం ఓడీఎఫ్‌గా ప్రకటించేంత వరకు ఈ ప్రోత్సాహక బహుమతులను కొనసాగిస్తారు. ఇప్పటికే జిల్లాలో 34 మండలాల్లో రెండు విడతలుగా బహుమతుల ప్రదానం జరిగింది. 204 మంది విద్యార్థులు వీటిని అందుకున్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఈ బహుమతులను పంపిణీ చేస్తుంది.




"స్వచ్ఛ జిల్లా సాధనలో భాగంగా ప్రతి విద్యార్థి తన ఇంటి వద్ద మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకుని వినియోగించాలన్నది లక్ష్యం. ఇందుకు విద్యార్థులను ప్రోత్సహించాలనే బహుమతులను ప్రదానం చేస్తున్నాం. వారు ఉత్సాహంతో ముందుకు వచ్చి పోటీ పడుతున్నారు. ఓడీఎఫ్ లక్ష్య సాధనకు ఇదో శుభపరిణామం. అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించే వీలు కలుగుతుంది. మండల స్థాయిలో విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులను అందించే ప్రక్రియ సాగుతుంది. ఇందుకు ప్రత్యేక విభాగం పని చేస్తుంది."

– నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారిణి



బహుమతులు సాధించిన కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

మన బడికి పోదాం



ఈ యాప్‌లో నమోదైతే నేరుగా రాష్ట్ర విద్యాశాఖాధికారులకు చేరుతుంది

- బడికి దూరమైన పిల్లల వివరాలు నేరుగా రాష్ట్ర అధికారులకు
- కారణాలను విశ్లేషిస్తూ కొనసాగుతున్న సర్వే

ఈ చిత్రం చూడండి. వాస్తవానికి ఈ విద్యార్థి పేరిపి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్నాడు. ఆధార్ సంఖ్య పొరపాటుగా రావడంతో బడిలో చదవడం లేదంటూ ఎస్ఎస్ఏ అధికారుల అంతర్జాలంలో నమోదైంది. మన బడికి పోదాంలో సర్వే చేపడుతున్న పేరిపి ఉన్నత పాఠశాల పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్ నరేష్ ఈ విద్యార్థి ఆధార్ సంఖ్యను సరిచేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఇలా బడిలో ఉండి ఆధార్ సంఖ్యలు తప్పుగా నమోదైన విద్యార్థుల వివరాలను సరిచేయడంతో పాటు బడిని ఎందుకు వదిలేశారో తెలుసుకునే ప్రయత్నంతో రాష్ట్ర ఎస్ఎస్ఏ అధికారులు ప్రత్యేకంగా 'మన బడికి పోదాం' కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రస్తుతం ఈ సర్వే గల నెల 20వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది.



న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం



మీరెక్కడ ఉన్నా.. మన బడికి పోవాల్సిందే. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా గత నెల 20వ తేదీ నుంచి బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని సమీప పాఠశాలల్లో చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రతువులో సీఆర్పీలు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఐఆర్టీలు, పార్టుటైమ్ ఇన్‌స్ట్రక్టర్లు తదితరులను ప్రత్యేక సర్వేకు నియమించింది. ఇదివరకు బడిబయట ఉన్న పిల్లలను గుర్తించిన విద్యాశాఖ వారందర్నీ బడికి రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుంటూ బడిలో చేరేలా, చేరకపోతే కారణాలను తెలుసుకుంటూ అక్కడికి అక్కడే ప్రత్యేక యాప్‌తో రాష్ట్ర విద్యాశాఖాధికారులకు చేరేలా వినూత్న కార్యక్రమంతో ముందుకు సాగుతుంది. మన జిల్లాకు సంబంధించి జిల్లా అంతటా 1700 మందికి పైగా బడిఈడు పిల్లలు బయట ఉన్నట్లు గుర్తించారు. వారి చిరునామా ఉన్న ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలుస్తున్నారు. పిల్లలను బడికి పంపకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఆయా కారణాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో జీపీఎస్ సాయంతో నమోదు చేస్తున్నారు.

జీపీఎస్ సాయంతో ఛాయాచిత్రం: పది కాలమ్స్‌లో వివరాలను పూర్తిచేశాక చివరిగా విద్యార్థి అందుబాటులో ఉంటే అతని ఛాయాచిత్రాన్ని జీపీఎస్ సాయంతో తీసి యాప్‌లో నిక్షిప్తంగా చేయాల్సి ఉంటుంది. విద్యార్థి అందుబాటులో లేకపోతే అతని నివాస ప్రాంతాన్ని తీసి నిక్షిప్తం చేస్తున్నారు. ఇది పూర్తికాగానే నేరుగా ఆ విద్యార్థి సమాచారం రాష్ట్ర ఎస్ఎస్ఏ అధికారులకు చేరుతుంది.

ఈ వివరాల నమోదు: మన బడికి పోదాం యాప్‌లో వివరాలను నమోదు చేయడానికి ఎవరు ముందుకు వస్తారో వారి వివరాలను తొలుత నమోదు చేస్తారు. విద్యార్థి పేరు, వివరాలు, జనన తేదీ, ఆధార్ సంఖ్య, లేదంటే పాఠశాలలో ప్రవేశం పొందిన సంఖ్య, తల్లిదండ్రుల పేర్లు, ఏ పాఠశాల మానేశాడో ఆ పాఠశాల పేరు, డైస్ కోడ్, ఎందుకు మానేశాడో తెలుసుకునే క్రమంలో యాప్‌లో ఇచ్చిన పది సమస్యల్లో ఏ సమస్య విద్యార్థికి చెందుతుందో అక్కడ నమోదు చేయాలి. ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు మారితే ఆ వివరాలు, అంగవైకల్యం గల విద్యార్థి ఉంటే ఆ లోపాన్ని నమోదు చేయాలి.



పావురాలు

ఈయన అభిరుచే వేరు

గజపతినగరం, న్యూస్‌టుడే: కోడే కదా అనుకునే వారు కొందరైతే వాటి పెంపకాన్ని ఒక సరదా అలవాటుగా చేసుకున్నవారు మరికొందరు. గజపతినగరం పంచాయతీ ఎం. వెంకటాపురం గ్రామానికి చెందిన పి. వి. వి. గోపాలరాజు పది రకాల కోళ్లను పెంచుతున్నారు. వీటిల్లో అరుదైనది మధ్యప్రదేశ్ అడవుల్లో ఉండే నల్లకోడిగా పిలిచే కడక్‌నాథ్. దీని పిల్లలు జత రూ.2 వేలకు కొనుగోలు చేసి తీసుకువచ్చారు. టర్కీ కోళ్లు, అరుదైన తెల్ల గిన్నెకోళ్లు, గిరిరాజా, నాటుకోళ్లలో జాతి కోడిపుంజులు అధికంగా పెంచుతున్నారు. ఆఫ్రికన్ జాతివి కూడా ఉన్నాయి. కొత్తరకం వచ్చిందని తెలిస్తే చాలు వాటిని తీసుకువచ్చి పెంచడం అలవాటుగా చేసుకున్నారు. పావురాలు, ఇతర పక్షులు కొన్నింటిని పెంచుతున్నారు. వీటిని సంరక్షించేందుకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించడం విశేషం. ఆసక్తితోనే కోళ్లను పెంచుతున్నట్లు గోపాలరాజు చెప్పారు.



తెలుపు, నలుపురంగు గిన్నెకోళ్లు



పి.వి.వి.గోపాలరాజు



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు, భాషా ప్రేమికులు

ఆ మాధుర్యం ..వారికీ అందించాలని..

- 10వ తరగతి విద్యార్థులకు. 100 పద్యాలు
- అమ్మ భాష పరిరక్షణలో ఉపాధ్యాయుల ప్రయత్నం



బొబ్బిలి, న్యూస్‌టుడే: అంతరిస్తున్న మాతృభాషను బతికించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ బడుల్లో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులంతా ఒక్కటయ్యారు. అన్ని ప్రాంతాల్లో తెలుగు పద్య పఠనావగాహన సదస్సులను నిర్వహించి అమ్మభాషకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నారు. వారంలో ఒక మండలాన్ని ఎంచుకుని అక్కడ భాషాప్రేమికులు, విద్యార్థులను ఓ చోటకు చేర్చి వారిలో తెలుగు పఠనాసక్తిని పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్వతీపురం, బొబ్బిలి వంటి ప్రాంతాల్లో ఇప్పటికే పలు సదస్సులను ఏర్పాటు చేసి తల్లి భాషపై ఒక ఉద్యమాన్ని ప్రారంభించారు. బొబ్బిలి ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణమూర్తి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా భుజాన వేసుకుని నడిపిస్తున్నారు. నిరంతర ప్రక్రియగా దీనిని చేపట్టేందుకు తెలుగు భాషాభిమానులతో కలిసి ముందుకు వెళ్తున్నారు.



తెలుగు శ్లోకాలను ఆలపిస్తున్న విద్యార్థిని గంగోత్రి

ఒకటే లక్ష్యం

ఆంగ్ల చదువుల మోజులో పడి తెలుగు భాషను నేటి పిల్లలు పూర్తిగా మరిచిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఒకటో తరగతి విద్యార్థి 10వ తరగతికి వచ్చేసరికి 100 పద్యాలు అనర్గళంగా రావాలన్న లక్ష్యంతో తెలుగు పద్య పఠనా అవగాహన పేరుతో కార్యక్రమాన్ని చేపడుతున్నారు. నెలలో ఒకరోజు పిల్లలకు సదస్సులను ఏర్పాటు చేసి వారికి వచ్చిన పద్యాలను వేదికపై వినిపించేవిధంగా ప్రణాళికలు రూపొందించారు. ప్రతి పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులను ఈ సదస్సుకు తీసుకువచ్చి వారికి దీనిపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డివిజన్‌లోని అన్ని పాఠశాలల్లో కూడా ఈ పద్యాలు దశల వారీగా నేర్పించేందుకు నడుం బిగించారు. స్థానికంగా ఉన్న తెలుగు పండితులు, భాషాభిమానులకు దీని బాధ్యతలను అప్పగించారు. పాఠశాలల్లో ప్రతిరోజూ పద్యాలు ఏదో రూపంలో విద్యార్థులకు తెలియజేయాలన్న నిబంధనల పెట్టుకున్నారు. నెలలో జరిగే సదస్సులో వారంతా అనర్గళంగా పాడే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు. 100 పద్యాలు పూర్తిచేసిన విద్యార్థులకు రూ.10 వేల నుంచి రూ.5 వేల వరకు నగదు బహుమతులు అందజేసేందుకు చర్యలు చేపట్టారు. తర్ఫీదు కోసం ప్రత్యేక పుస్తకాలను కూడా రూపొందిస్తున్నారు.



పఠనా అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి సత్యనారాయణమూర్తి

తల్లిదండ్రుల ధోరణిలో కూడా మార్పు



ముఖ్యంగా తల్లిదండ్రుల ధోరణిలో కూడా మార్పు అవసరం. ఎక్కడ ఆంగ్లం బాగా బోధిస్తే అక్కడే చేర్పిస్తున్నారు. అందుకే ఈ సదస్సులకు తల్లిదండ్రులను కూడా తీసుకురావాలని ఆలోచన చేస్తున్నాం. అప్పుడే పిల్లల్లో సరైన దిశగా మార్పు తీసుకురాగలరు. ముఖ్యంగా వేమన, సుమతీ శతకాలు పిల్లలకు రావడంలేదు. దీనిపై ప్రత్యేక శిక్షణ ఇస్తాం.

– జి.వి.ఎస్.మూర్తి, తెలుగు పండితులు

శ్రీకారం చుట్టాం

తెలుగు భాషను బతికించాలన్న ఉద్దేశంతో తెలుగు పండితులంతా సమావేశమై ఈ కార్యక్రమాన్ని తలపెట్టాం. ఎప్పటినుంచో అనుకుంటున్నాం. ఇప్పటికి ఇది సాధ్యపడింది. ప్రధాన కేంద్రాల్లో తెలుగు భాషపై తొలుత అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నాం. పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చి భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేస్తున్నాం. పిల్లల్లో ఒక రకమైన మార్పునకు శ్రీకారం చుట్టాం. దీని ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉంటాయి.

– సత్యనారాయణమూర్తి, ఉప విద్యాశాఖాధికారి, బొబ్బిలి

తెలుగులోనే మకరందం



తెలుగు భాషలో ఎంతో మకరందం ఉంది. ఆ మాధుర్యాన్ని పిల్లలు తెలుసుకోలేకపోతున్నారు. నేటి పరిస్థితులు ఇందుకు కారణం. ఇలా ఉంటే తెలుగుభాష మనుగడకు ప్రమాదం వస్తుంది. అందుకే నేటి పిల్లలకు తెలుగుభాష కమ్మదనం తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టి అన్నిరకాల కృషి సల్పుతాం.

– టి.వి.ఎస్.ఆచారి, తెలుగు భాషా ప్రేమికులు

TENTH
Social Studies

ప్రతిభ

What was the previous name of WTO?

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: **Foreign trade:** It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ప్రతిభ

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?
1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆకృతీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు. తద్వారా కీర్తిప్రతిష్టలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్నే గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణా దృష్టితో కాకుండా సంశ్లేషణా దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతరదృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	



అగ్నికి ఆహుతవుతున్న ఇళ్లు

పెదపెంకిలో అగ్నిప్రమాదం

ఆరు పూరిళ్లు దగ్ధం

పెదపెంకి(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరిళ్లు, ఐదు పశువుల శాలలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇళ్లలోని వారంతా వ్యవసాయ పనులు కావడంతో ఉదయాన్నే పనులు వెళ్లిపోయారు. అయితే ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో గ్రామానికి చెందిన కొన్న పోలయ్య, కన్నయ్య, అప్పయ్య, లక్ష్మం, పోలయ్య పూరిళ్లు, నంద లక్ష్మం, దాలయ్య, ఎల్లయ్య, పైడమ్మలకు చెందిన పశువుల శాలలు కాలిపోయాయి. ఇంట్లో ఉన్న దుస్తులు, బియ్యం, వంట పాత్రలు, నగదు అగ్నికి ఆహుతవ్వడంతో బాధితులు బోరున విలపిస్తున్నారు. ఆస్తినష్టం సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి: ఆర్డీవో



మాట్లాడుతున్న సుదర్శనదొర

పార్వతీపురం, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి మండల బృందం కృషిచేయాలని పార్వతీపురం ఆర్డీవో బి.సుదర్శనదొర కోరారు. సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన తహసీల్దార్లకు ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామసభలు నిర్వహించేటప్పుడు వీలైనంత వరకు ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. కొత్తసంవత్సరం ప్రారంభంతోనే ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించే అవకాశం జన్మభూమి ద్వారా కలుగుతుందన్నారు. ప్రభుత్వోద్యోగులకు ఇది ఒక వరంగా భావించి పనిచేయాలన్నారు. ప్రజాప్రతినిధులను కలుపుకొని పోవడం వల్ల ప్రజల నుంచి స్పందన వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈదిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్టీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & గ్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, మధ్యాహ్నం: 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, సాయంత్రం: 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, రాత్రి: 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 0, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, మధ్యాహ్నం:12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), సాయంత్రం: 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, రాత్రి: 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, మధ్యాహ్నం: 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, సాయంత్రం: 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, సాయంత్రం: 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI: ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO: ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

మాగాణి మినుము, పెసరలో యాజమాన్యం



వరి మాగాణుల్లో అపరాలను సార్వా, దాళ్వా వరి తర్వాత సాగు చేస్తారు. మాగాణి మినుము, పెసర సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని కృష్ణా జిల్లా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జె.పద్మావతి, డాక్టర్ కె.నాగేంద్రరావు, డాక్టర్ కె.శ్రీనివాసరావు, బి.హరిరామ్‌కుమార్ తెలిపారు. వరి మాగాణుల్లో పెసర కంటే మినుమును ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో వరి కోయడానికి రెండు, మూడు రోజుల ముందు మినుము లేదా పెసర విత్తనాన్ని వెదజల్లుతారు. ఈ విధంగా చల్లిన విత్తనం మొలిచి వరికోసిన తర్వాత భూమిలో మిగిలిన తేమను, భూసారాన్ని వినియోగించుకుని పంట చేతికి వస్తుంది. ఈ సాగులో దుక్కి తయారీ, ఎరువులు వేయడం, కలుపు తీయడం ఉండదు. వరి మాగాణులకు అనువైన మినుము, పెసర రకాలను ఎంచుకోవడం, ఈ పంటలకు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చు.

విత్తన మోతాదు: మాగాణి మినుముల్లో ఎకరానికి 16-18 కిలోలు, పెసరలో ఎకరానికి 18-12 కిలోల విత్తనాన్ని ఒక చదరపు మీటరుకు సుమారుగా 35 మొక్కలు ఉండే విధంగా వెదజల్లితే మంచి దిగుబడులు సాధించవచ్చు. కనుక సిఫార్సుకు మించకుండా విత్తనం చల్లడం, పొలంలో సరైన సాంద్రతలో మొక్కలు ఉండటట్లు చల్లితే మంచి ఫలితాలు వస్తాయి. వరి పొలంలో నుంచి నీరు తీసిన తర్వాత రోజు విత్తనం చల్లి, వరి పైరును రెండురోజుల తర్వాత కోయాలి. అలాగాక విత్తనం చల్లినవెంటనే వరికోసిన పొలాల్లో పంట చివరిదశలో బెట్టకు గురయ్యే ప్రమాదం ఉంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి మాంకోజబ్ లేదా కార్బండజమ్ 2.5 గ్రాములు + ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. పైరు విత్తడానికి 24 నుంచి 48 గంటల ముందు పట్టించి ఆరబెట్టి విత్తడం ద్వారా.. తొలి దశల్లో వచ్చే తెగుళ్లు, రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. రైజోబియం కల్చరు 20 గ్రాములు కిలో విత్తనానికి విత్తే గంట ముందు పట్టించి విత్తితే.. నత్రజని స్థిరీకరణ బాగా జరిగి, అధిక దిగుబడి వస్తుంది.

–న్యూస్‌టుడే, ఘంటసాల (కృష్ణాజిల్లా)

కొబ్బరిలో కొమ్ముపురుగు



కొమ్ముపురుగు



పురుగు కత్తిరించిన ఆకులు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వ భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వ కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వ భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయినచెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్నభాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్(50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వ ఆకుల వలయాలలో వేపపిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

చంద్రన్న బీమా... ఇస్తోంది ధీమా!

- ఎన్నో కుటుంబాలకు ఆర్థిక సాయం
- జిల్లా అధికారుల చొరవతో వేగంగా క్లెయిమ్‌ల పరిష్కారం


చంద్రన్న బీమాలో మంజూరైన చెక్కులను అందజేస్తున్న కేంద్రమంత్రి (దాచిన చిత్రం)

విజయనగరం గంటస్తంభం/మయూరికూడలి, న్యూస్‌టుడే



ఆసరా అయ్యింది..: ఈ చిత్రంలోని మహిళ పేరు పండూరి దేవి. ఆమెది గజపతినగరం మండలం కెంగువ గ్రామం. ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆమె భర్త జగదీశ్వరరావు అనారోగ్యంతో ఈ ఏడాది జులై 7న చనిపోయాడు. ఈమెకు చంద్రన్న బీమా ద్వారా రూ.30 వేలు పరిహారం అందింది. ఆ మొత్తంతో ఆవును కొనుగోలు చేసి.. వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తోంది.



విధి వక్రించింది.. బీమా భరోసా ఇచ్చింది: ఈ చిత్రంలోని అమ్మాయిల పేర్లు యోగిత, సృజన. వీరిది బాడంగి మండలం వీరసాగరం గ్రామం. కొన్ని రోజుల కిందట లెండీ కళాశాల సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో వీరి తల్లిదండ్రులు దుర్మరణం చెందారు. అప్పటికి పెద్దమ్మాయి ఇంటర్, రెండో బాలిక 7వ తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రుల మరణంతో జీవితంపై వీరికున్న కలలు ఒక్కసారిగా మసకబారిపోయాయి. వీరిని ఉన్నత స్థానాల్లో చూడాలన్నది అమ్మానాన్నల కోరిక. అప్పట్లో ఈ కుటుంబమంతా చంద్రన్న బీమాలో సభ్యత్వం తీసుకుంది. అదే ఇప్పుడు వీరికి అండగా నిలిచింది. ప్రస్తుతం ఒక్క క్లెయిమ్ పరిష్కారం పొందింది. ఆ మొత్తం రూ.5 లక్షల వరకు పిల్లలకు వచ్చాయి. తల్లిదండ్రులు దూరమైనా.. వారు చేసిన ఒక్క బీమా.. వీరికి ఎంతో విలువైనది. ఆ మొత్తంతో చక్కగా చదువుకుని అమ్మానాన్నల ఆశయం నెరవేరుస్తామని యోగిత, సృజన చెబుతున్నారు.

ఉపాధికి మార్గాన్ని చూపింది..: కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామానికి చెందిన బంగారు మహాలక్ష్మి భర్త బంగారయ్య గత ఏడాది ఫిబ్రవరి 25న రోడ్డు ప్రమాదంలో మరణించారు. కూలి పనే వీరికి ఆధారం. ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం. కుటుంబ పెద్ద దిక్కు అర్ధంతరంగా తనువు చాలించడంతో వారి జీవితాల్లో చీకట్లు అలముకున్నాయి. ఆ సమయంలో చంద్రన్నబీమా ద్వారా మంజూరైన .4.25 లక్షలు ఆ కుటుంబానికి కొత్త దారిని చూపింది. ఆ మొత్తంతో పండ్ల దుకాణం ఏర్పాటు చేసుకుని వారంతా జీవనం సాగిస్తున్నారు.


నీడను కల్పించింది..: చీపురుపల్లి మండలంలోని రామలింగాపురం గ్రామానికి చెందిన గొల్లిపల్లి చిన్నయ్య గత ఏడాది నవంబరు 26న ప్రమాదవశాత్తూ మరణించాడు. దీంతో భార్య దశమమ్మ, ఇద్దరు పిల్లలు దిక్కులేనివారయ్యారు. కుటుంబం గడవడం కష్టంగా మారింది. భర్త బతికున్న సమయంలో రూ.15 ఇచ్చి చంద్రన్న బీమాలో నమోదు చేసుకున్నారు. అదే ఇప్పుడు ఆ కుటుంబానికి ఓ నీడను కల్పించింది. భర్త చనిపోయిన తర్వాత చంద్రన్న బీమా ద్వారా ఆ కుటుంబానికి రూ.4 లక్షల 25 వేలు అందింది. ఆ మొత్తంతో ఆమె చిన్న ఇంటిని నిర్మించుకుంది.

ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఊహించలేనిదే జీవితం. అప్పటి వరకు ఇంట పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి.. అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబం కుదేలవుతుంది. ఆ సమయానికి ఆ ఇంట చదువుతున్న పిల్లలు ఉండొచ్చు. పెళ్లీడుకొచ్చిన యువతులు ఉండొచ్చు. కనీసం ఉండడానికి సొంతిల్లు.. చేసుకోవడానికి ఒక పనీ లేకపోవచ్చు. ఇలా ఎన్నో సమస్యలు మరెన్నో కుటుంబాలను చుట్టుముట్టవచ్చు. అటువంటి కుటుంబాలకు అండగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకం.. చంద్రన్నబీమా. అసంఘటిత కార్మికులు మరణం లేదా అంగవైకల్యం పొందితే వారి కుటుంబాలు వీధినపడకుండా ఉపశమనం అందించడమే పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు ప్రజా సాధికారత సర్వే ద్వారా 11,40,682 మంది సభ్యత్వం తీసుకున్నారు. వీరిలో సహజ, ప్రమాదాలు కారణంగా మంది చనిపోగా.. వారి కుటుంబాలకు రూ.27.16 కోట్లను ప్రభుత్వం చంద్రన్న బీమా ద్వారా మంజూరు చేసింది. జిల్లాలో అధికారులు ప్రత్యేక చొరవ చూపడంతో పథకం పురోగతి విషయంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రగతి పథంలో ఉంది.

సభ్యత్వం తీసుకునే విధానం: ప్రధానంగా అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకానికి అర్హులు. ఎటువంటి సాంఘిక భద్రతలేని రంగాలకు చెందినవారిని అసంఘటిత రంగాల కార్మికులుగా పరిగణిస్తారు. ఈ పథకంలో చేరే వారికి 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలి. ఒక కుటుంబంలో ఎంత మంది కార్మికులు ఉంటే అంత మందీ అర్హత పొందవచ్చు. గ్రామంలో ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు, వెలుగు, రెవెన్యూ అధికారులు సభ్యత్వం అందజేస్తారు. గ్రామానికి వచ్చే అధికారులకు ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం చూపించి.. రూ.15 చెల్లించి నమోదు చేసుకోవచ్చు. ప్రస్తుతం కొత్తగా నమోదు చేసుకోదల్చినవారు గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన క్లెయిమ్‌ల వివరాలు

జిల్లాలో మొత్తం సభ్యత్వం పొందిన వారు	:11,40,682
సహజ మరణం పొందిన వారు	: 4,157
ప్రమాదవశాత్తు మరణం పొందినవారు	: 276
అంగవైకల్యం పొందిన వారు	: 13
జిల్లాలో ఇప్పటివరకు మంజూరైన మొత్తం	: రూ.27.16 కోట్లు



ప్రచారం విస్తృతం చేస్తున్నాం..



ఈ పథకంపై జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలోనూ ప్రచారం చేస్తున్నాం. ఎవరికైనా సభ్యత్వం లేకపోతే వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి గ్రామంలోనూ అవగాహన బోర్డులను ఏర్పాటు చేస్తున్నాం. సహజ మరణం పొందిన వారికి ప్రభుత్వం రూ.30 వేలు నుంచి రూ.2 లక్షల వరకు పెంచింది.

- ఎస్.లక్ష్మునాయుడు, చంద్రన్న డీపీఎం, వెలుగు

పేద కుటుంబాలకు అండ



పేద కుటుంబాలకు చంద్రన్న బీమా ఎంతగానో ఉపయోగపడుతోంది. ఆర్థికంగా ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుంది. ఇప్పటి వరకు రూ.27.16 కోట్లు చెల్లించాం. కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఎప్పటికప్పుడు క్లెయిమ్‌లు పరిష్కారమవుతున్నాయి. లబ్ధిదారు కుటుంబానికి పెద్దకర్మలోపే బీమా క్లెయిమ్‌లను అందజేస్తున్నాం.

- కె.సుబ్బారావు, పీడీ, డీఆర్‌డీఏ, విజయనగరం


జిల్లా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్

యువజనోత్సవాల్లో విజేతలకు అభినందనలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ సేవాపథకం జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజనోత్సవాల్లో మహారాజా పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, చిత్రలేఖనం, బృందడ్యాన్స్‌లో ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. వక్తృత్వం, బృందచర్చల పోటీల్లో ద్వితీయ తృతీయస్థానాల్లో నిలిచినట్లు కళాశాల సంచాలకులు ఐ.భాస్కరరెడ్డి తెలిపారు. సోమవారం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవాపథకం అధికారి కె.రమణయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల సేవాతత్పరత

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: శ్రీ ఆదిత్య ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సేవాతత్పరతను చాటుకున్నారు. ఘోషాసుపత్రి, ప్రేమసమాజంలలో బాలింతలు, వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అల్లు ఉమానాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

శాంతి మార్గమే సర్వజనులకు అనుసరణీయం


చీరలు పంపిణీ చేస్తున్న చర్చి పాస్టర్ జాన్‌మోజెస్

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: శాంతి మార్గమే సర్వజనులకు అనుసరణీయమని కె.ఎల్.పురం సిటీ చర్చి పాస్టర్ జాన్‌మోజెస్ అన్నారు. సోమవారం స్థానిక సిటీ చర్చి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన క్రీస్తు భక్తులను ఉద్దేశించి పాస్టర్ జాన్‌మోజెస్ ప్రసంగిస్తూ పాపుల రక్షణకై ఏసు భూమిపై అవతరించారన్నారు. క్రీస్తు సందేశాన్ని జనులందరికీ అందించవలసిన బాధ్యత క్రీస్తు ఆరాధకులైన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేస్తూ ఆర్థిక సాయం అందజేశారు. నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ఆరాధకులు ప్రసంగించారు. ఏడాది పొడవునా ప్రజలందరికీ మేలు జరగాలని, శాంతి సుమాలు వెల్లివిరియాలని ప్రార్థనలు చేశారు. చిన్నారులు ఆలపించిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుష్మమోజస్, వివిధ ప్రాంతాలకు చెందిన ఆరాధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర దినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మొక్కలు నాటారు. జాతీయ రహదారి నుంచి కళాశాల వరకు రహదారి పొడవునా మొక్కలు నాటుతూ పర్యావరణ ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు ఎం.శశిభూషణరావు, అధ్యాపకులు పాల్గొన్నారు

కవిశేఖరుడు పానుగంటి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రముఖ సాహితీవేత్త పానుగంటి లక్ష్మీనరసింహారావు కవిశేఖరుడని, అభినవ కాళిదాసు అని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు క్రొవ్విడి శారదాప్రసాద్ అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి నేషనల్ స్కూల్‌లో సోమవారం పానుగంటి వర్ధంతి నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారంగధర చరిత్ర, కల్యాణరాఘవం, కంఠాభరణం, విప్రనారాయణ చరిత్ర వంటి గొప్ప రచనలు చేశారన్నారు. నేటి యువతరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలకు జేవీవీ పూర్వ అధ్యక్షులు ఎం.వి.ఎన్.వెంకటరావు, తెలుగు భాషా పరిరణక్ష సమితి అధ్యక్షులు గురుప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలియన్స్ వనితా క్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బహుమతులతో పోటీల్లో విజేతలైన విద్యార్థులు

షిర్డీసాయినాథుని ఆలయంలో ప్రత్యేక పూజలు


పూజలందుకుంటున్న షిర్డీసాయినాథుడు


విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉడాకాలనీ షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆలయ అర్చకులు పుల్లాభట్ల శంకర్ శర్మ, గరిమెళ్ల మురళీకృష్ణ గణనాథుడు, షిర్డీసాయినాథుడు, దత్తాత్రేయ, ఉమమహేశ్వర, శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వాములకు పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామాలతో పూజలు చేయించుకున్నారు. అనంతరం కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ మిఠాయిలు, చాక్లెట్లు పంచుకున్నారు.

వేడుకల్లో ఆట, పాట


విజేతలకు బహుమతులు అందజేస్తున్న గ్రామ పెద్దలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పెదతాడివాడ ఎ.యస్.ఆర్.వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆటలు, పాటలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పెదతాడివాడ గ్రామ సర్పంచి, ఎం.పి.టి.సి. సభ్యులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి పి.సూర్యనారాయణ, కాశీవిశ్వనాథం, కోశాధికారి మురళీధర్, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులు న్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న


దారేది?



బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి




సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.

– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన a, e, i, o, u లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I
స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

తరలుదాం జన్మభూమికి!

(మొదటిపేజీ తరువాయి) పేర్కొంటున్నాయి. సూచన ప్రాయంగా సమాచారం వచ్చినట్టు వెల్లడించాయి. మంగళవారం కార్యక్రమాన్ని విజయనగరం పురపాలక సంఘంలో 21వ వార్డు ధర్మపురిలో పాత పంచాయతీ భవనం వద్ద మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ప్రారంభించనున్నారు. ఆ..మూడింటిపైనే...: జన్మభూమి కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తనున్నాయి. ప్రధానంగా రేషనుకార్డులు, పింఛన్లు, గృహాలు సమస్యలపైనే ఎక్కువగా రానున్నాయి. మండలస్థాయిలో సమస్యలపై ఇప్పటికే చోటామోటా నేతలంతా గ్రామసభల్లో వినతులిచ్చేందుకు ప్రజల నుంచి ముందుస్తుగానే సమస్యలను సేకరించారు. జన్మభూమి కమిటీలకే అర్హులను ధ్రువీకరించే అవకాశంలో అనర్హులకు కట్టబెట్టే అవకాశముందన్న ప్రచారం ఉంది.

● జన్మభూమిలో నియోజకవర్గానికి రెండువేల పింఛన్లు చొప్పున 18 వేలు పింఛన్లు మంజూరయ్యాయి.

ఆన్‌లైన్ సమాచారం మేరకు గతంలో పదివేల మందివి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుత జన్మభూమి వినతులను స్వీకరించి, జన్మభూమి కమిటీల ఆమోదం మేరకు పంపిణీ చేయనున్నారు.

● గృహాలకు పెద్దఎత్తున డిమాండు ఉంటుంది. జిల్లాలో ప్రజా సాధికార సర్వే ప్రకారం జిల్లాలో లక్ష మందికి ఇళ్లు అవసరమని గుర్తించారు. జన్మభూమిలో వినతులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

● రేషనుకార్డులకు దరఖాస్తులు అధికంగా రానున్నాయి. జిల్లాలో 20,910 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాకు 5,245 కార్డులు మంజూరయ్యాయి.

గత వినతులు ఇంకా పెండింగ్‌లోనే...: జిల్లాలో నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గత సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడంపైనా అధికార పార్టీ నేతల్లో కొంత గుబులు పుట్టిస్తోంది. ప్రజలు నిలదీసే అవకాశముందన్న భయం వారిలో నెలకొంది. గడిచిన జన్మభూమి కార్యక్రమాల్లో ఇంకా పరిష్కారం కానివి 48,565 వినతులున్నట్లు సోమవారం కలెక్టర్ సీఎంకు నివేదించారు. ఇందులో 10,721 ఆర్థికేతరమైనవి. మిగిలినవి ఆర్థికపరమైన వినతులున్నట్లు వెల్లడించారు. వీటిని రెండు రోజుల్లో పరిష్కరిస్తామని సీఎంకు సూచించారు.

తొలిరోజు సంక్షేమంపై చర్చ..: జన్మభూమి కార్యక్రమంలో రోజుకో అంశం చొప్పున పదిరోజులు పాటు పది అంశాలపై చర్చ జరుగుతుంది. తొలిరోజు సంక్షేమంపై గ్రామసభల్లో చర్చించనున్నారు. రోజుకో అంశానికి సంబంధించిన అధికారి దీన్ని పర్యవేక్షిస్తారు. ఆరోగ్యం, స్వచ్ఛభారత్, విద్య, మౌలిక సదుపాయాలు, సహజవనరులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, విజన్ డాక్యుమెంటరీ, గ్రామ ఆర్థికాభివృద్ధి అంశాలను చర్చించనున్నారు. జిల్లాకు కోటి రూపాయిల నిధులు కేటాయించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేయనున్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహణ, అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన నిర్వహిస్తారు.

● పర్యవేక్షణకు జిల్లాకు ఇద్దరు ఐఏఎస్ అధికారులు ముఖేష్‌కుమార్ విజయనగరానికి, ఎం.వి.శేషగిరిబాబును పార్వతీపురం డివిజన్‌కు నియమించారు. వీరు పర్యవేక్షిస్తారు. ● గ్రామ, మండలస్థాయిలో అధికారులందరూ దీనిలో భాగస్వాములు కానున్నారు.

కొసమెరుపు..: జన్మభూమి కోసం గడిచిన రోజులుగా కసరత్తు చేస్తున్నా అధికారుల వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదు. శాఖల పరంగా చేపడుతున్న వివరాలను రాత్రి సమయమైనా అందించని పరిస్థితి నెలకొంది.

ప్రజల సహకారం.. స్వచ్ఛతకు శ్రీకారం

సత్ఫలితాలు పొందుతున్న పంచాయతీలు



గజపతినగరంలో చెత్తను బండికి వేస్తున్న మహిళలు

ప్రభుత్వం స్వచ్ఛత సాధించేందుకు చర్యలు తీసుకుంటుంది. ప్రజలు చైతన్యం కావడంతో ఆ పరిస్థితిని కొద్ది రోజుల్లోనే సాకారం చేసుకుంటున్నారు. గజపతినగరం, రామభద్రపురం మండలాల్లో గల గజపతినగరం, ఆరికతోట పంచాయతీల్లో ప్రజల సహకారంతో మంచి ఫలితాలు పొందుతున్నారు. ఆయా గ్రామాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి.

– గజపతినగరం/ రామభద్రపురం, న్యూస్‌టుడే

అక్కడ వీధి కాలువల్లో చెత్త కానరాదు. అలోహ సంచులు, ఇతర కాగితాలు కన్పించవు. చెత్తంతా పంచాయతీ సేకరిస్తున్న కేంద్రాలకు తరలుతుంది. జిల్లాలో గల గజపతినగరం, కర్లాం, ఆరికతోట, పెదబోగిలి, డెంకాడ పంచాయతీల్లో కేంద్రాల పనితీరు బాగుండేందుకు ప్రజల సహకారం పూర్తిగా అందుతుంది. మిగిలిన పంచాయతీలు వీటిని ఆదర్శంగా తీసుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

వీధుల్లో కానరాని చెత్త

గజపతినగరం వీధుల్లో చెత్త కానరాదు. ప్రజలు పంచాయతీ అందించిన బుట్టల్లో వేసి రోజూ ఉదయం వచ్చే హరిత రాయబారులకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందజేస్తున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, రోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను బుట్టల్లో వేసి తమకు అందించాలని సిబ్బంది చెప్పడంతో మూడు నెలల్లో మార్పు వచ్చింది. దీంతో పరిశుభ్రత పెరిగింది. రహదారులపై గతంలో కాగితాలు, ముచ్చుకవర్లు, ఇతర చెత్త కన్పించేది. గడిచిన ఆరు నెలలుగా చెత్తశుద్ధి కేంద్రానికి ప్రజలు స్వచ్ఛందంగా ప్రతిరోజూ ఉదయం అప్పగించడంతో చెత్త రహదారులపై లేకుండా పోయింది. గతంలో వీధి కాలువల్లో చెత్త పేరుకుపోయి నీరు రహదారులపై పొంగిపోయేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. హరిత రాయబారులు చెత్తను శుద్ధి కేంద్రానికి తీసుకువెళ్లి పొడి చెత్తను వేరుచేసి వాటిని కట్టలుగా కట్టి విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నారు. తడిచెత్తను పశువుల పేడతో కలిపి కుళ్లించి అనంతరం వానపాములకు ఎరువుగా వేసి వానపాముల ఎరువును తయారు చేసి విక్రయిస్తున్నారు. గ్రామప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో గ్రామంలో స్వచ్ఛత కన్పిస్తుంది. పంచాయతీకి చెత్తను విక్రయించడం, ఎరువుల తయారీ మూలంగా ఆదాయం లభిస్తుంది. ప్రజా సహకారంతో పంచాయతీ స్వచ్ఛత కలిగి ఉందని పాలకులు అంటున్నారు.

పూర్తిగా మార్పువచ్చింది

రామభద్రపురం మండలం ఆరికతోటలో ప్రస్తుతం చెత్తశుద్ధి కేంద్రం పనులు ప్రారంభించడంతో గ్రామంలో పరిశుభ్రత నెలకొంది. గతంలో వీధుల్లో కన్పించే చెత్త నేడు కానరాదు. అందుకు కారణం పంచాయతీ పాలకవర్గం, సిబ్బంది తీసుకున్న చర్యలేనని చెప్పాలి. గ్రామస్థులు ప్రతిరోజూ తమ ఇళ్లలో చెత్తను వీధి కాలువల్లో నెట్టేవారు. గడిచిన నాలుగు నెలల్లో గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించడంతో ప్రతి ఇంటికి చెత్తను వేసేందుకు బుట్టను అప్పగించడంతో అందులో వేస్తున్నారు. ఇళ్లలో నిల్వచేసిన చెత్తను ఉదయాన్నే వీధులకు వెళ్లిన హరిత రాయబారులు సేకరించి చెత్తశుద్ధి కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడ తడి, పొడి చెత్తను వేరుచేసి తడిచెత్తను వానపాముల ఎరువుకు వినియోగిస్తున్నారు. పొడి చెత్తను కట్టలుగా కట్టి ఉంచుతున్నారు. మహిళల్లో అవగాహన రావడంతో వీధులు శుభ్రంగా కన్పిస్తున్నాయి. గతంలో కాలువల్లో పూడిక తీసేటప్పుడు సీసాలు, సంచులు, ఇతర చెత్త వచ్చేది. ప్రస్తుతం వీధికాలువల్లో పేరుకుపోయిన మట్టితప్ప ఇతర వస్తువులు రావడంలేదని సిబ్బంది చెప్పడం విశేషం. ప్రజల నుంచి పూర్తి సహకారం లభిస్తుందని అంటున్నారు. ఇప్పటికే పాలకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అవగాహనకు ర్యాలీలు నిర్వహిస్తున్నారు.



ఆరికతోటలో చెత్తను వేరుచేసి బుట్టల్లో వేస్తున్న హరిత రాయబారులు

"గజపతినగరం, ఆరికతోట, కర్లాం, పెదబోగిలి, డెంకాడ పంచాయతీల్లో ప్రజలు సహకారాన్ని అందించడంతో చెత్తశుద్ధి కేంద్రాలు సంపద కేంద్రాలుగా మారాయి. ఒకేసారి పూర్తి ఆదాయం రానప్పటికీ ప్రజల్లో వచ్చిన అవగాహన మూలంగా గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడుతుంది. పరిశుభ్రత మూలంగా ఆరోగ్యం లభిస్తుంది. అన్ని పంచాయతీలు స్వచ్ఛత దిశగా అడుగులు వేసేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం జిల్లాలో ముమ్మరంగా చెత్తసంపద కేంద్రాల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నాం."

– సత్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి



ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, పంచాయతీ పాలకులు

పార్వతీపురంలో కళ్లకలం



విద్యార్థుల పరిస్థితిని దగ్గరుండి సమీక్షిస్తున్న ఆర్డీవో సుదర్శనదొర

(మొదటిపేజీ తరువాయి) యాజమాన్యానికి, అధికారయంత్రాంగానికి ఇదో పెద్దసమస్యగా పరిణమించింది. అధికారులు సకాలంలో స్పందించి వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయడంతో వారి కంటిచూపునకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయింది. లేకుంటే.. చదువు సాఫీగా సాగి, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన చోట అపశ్రుతి చోటుచేసుకొనే పరిస్థితులు ఉత్పన్నమయ్యేవి. ఈసంఘటనకు దారితీసిన పరిస్థితులు ఇలా ఉన్నాయి. స్థానిక సురేష్ పాఠశాలకు అనుబంధంగా వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులు ఆదివారం రాత్రి కన్నుల పండుగగా కొత్తసంవత్సరానికి విద్యార్థులంతా ఆహ్వానం పలికారు. తెల్లవారేంత వరకు కేరింతలు, ఆటాపాటలతో ఉర్రూతలూగారు. ఆనందం ఆకాశాన్ని తాకేలా గంతులేశారు. చిందులేశారు. తమకు ఏది ఉల్లాసం అనిపిస్తే.. అదే చేశారు. నూతన సంవత్సరాన్ని ఆహ్వానించడంలో ఉన్న ఆనందాన్ని అంతా అనుభవించారు. ఇక మూడోఝాము దాటిపోయింది. వివరకు అలసిన శరీరాలకు విశ్రాంతి ఇస్తూ.. ఎవరి గదుల్లో వారు విశ్రమించారు. తెల్లవారి లేద్దామంటే.. వారికి శరీరం సహకరించడంలేదు. కళ్లు విప్పారడంలేదు. ముఖం అంతా ఏదో పట్టేసిన భావన. ఎవరో వచ్చి.. తమ కళ్లను బలవంతంగా విప్పితే తప్ప తెరుచుకోవనే భయం. సోమవారం ఉదయం అంతా ఇదే పరిస్థితిలో కాలం గడిపారు. కొందరు ముందుగా తెరుకొని నేత్రవైద్యులను సంప్రదించారు. మిగిలిన వారంతా సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్లకుండా వసతిగృహానికే పరిమితమయ్యారు. వసతిగృహంలో విద్యార్థులు బయటకు రాకపోయే సరికి పాఠశాలకు అనధికారిక సెలవును ప్రకటించారు.

సాయంత్రానికి సీను మారిపోయింది: సోమవారం సాయంత్రానికే మొత్తం సీను మారిపోయింది. పిల్లలు నేత్రసమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కొందరు తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి పిల్లలను చూశారు. వారి పరిస్థితిని చూసి ఆందోళన చెందారు. వసతిగృహం సంరక్షకుడిని ప్రశ్నించారు. అయితే విశ్రాంతి తీసుకుంటే సమస్య ఉండదని, వైద్యపరీక్షలు చేయించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. రెండువందల మందికి పైగా విద్యార్థులు చీకటి పడేసరికి వసతిగృహంలో దీపాలు వెలిగించితే ఆ కాంతిని చూడలేక కళ్లు మూసుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో తల్లిదండ్రుల ఆందోళన ఎక్కువయ్యింది. వైద్యం చేయించాలనే డిమాండు తెరమీదకు వచ్చింది.

స్పందించిన యంత్రాంగం: పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న కంటి సమస్యను పార్వతీపురం ఆర్డీవో బి.సుదర్శనదొర దృష్టికి వెళ్లింది. సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల పరిస్థితిని గమనించి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను రప్పించారు. పాఠశాలలోనే వైద్యశిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన మందులను కొనుగోలు చేయించి, వారికి నిరంతరం వైద్యసేవలు అందించాలని పాఠశాల యాజమాన్యానికి ఆదేశించారు. పార్వతీపురానికి చెందిన చిన్నపిల్లల వైద్యనిపుణులు బోగి ఈశ్వరరావు, రాజీవ్, నేత్రవైద్యనిపుణులు యాళ్ల వివేక్, లక్ష్మణ్ వైద్యసేవలు అందించారు. పిల్లలకు కంటిలో చుక్కల మందు, అయింటుమెంటులను అందించారు. పాఠశాలలో సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొనేందుకు ఆర్డీవో సుదర్శనదొర దర్యాప్తునకు ఆదేశించారు. ఉపజిలాల విద్యాశాఖాధికారి, మండల విద్యాశాఖాధికారి, సాంఘికసంక్షేమ సహాయాధికారితో దర్యాప్తు చేయిస్తున్నట్లు ఆర్డీవో వెల్లడించారు.

కారణమేమిటంటే...: కంటి సమస్య తలెత్తడానికి కారణాలను గురించి వైద్యులు వద్ద ప్రస్తావించగా.. ఎక్కువ సమయం చల్లగాలిలో ఉండడం, మంచు దట్టంగా కురవడం వల్ల పిల్లల శరీరం తట్టుకోలేకపోయిందని డాక్టర్ యాళ్ల వివేక్ చెప్పారు. దీనివల్లే కంటి సమస్య తలెత్తిందన్నారు. తీక్షణమైన కాంతి కూడా దీనికి తోడు కావడం వల్ల కంటి చూపునకు ఇబ్బంది వచ్చిందని తెలిపారు. సోమవారం ఉదయం కొందరు ఆసుపత్రికి వచ్చారని, వారికి చికిత్స చేసి పంపించినట్లు చెప్పారు. ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి ప్రస్తుతం లేదని స్పష్టంచేశారు.

గదిగదికి బాధ్యులు: రాత్రి పిల్లలకు కంటిలో మందులు వేయడానికి ప్రతి గదికి బాధ్యత తీసుకొని నిరంతరం వైద్యసేవలు అందించేలా ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆర్డీవో సుదర్శనదొర పాఠశాల యాజమాన్య ప్రతినిధి ప్రసాద్‌ను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు.

జడ్పీ సమావేశమంటే జడుపొస్తోంది

(మొదటిపేజీ తరువాయి) డీఆర్వో రాజ్‌కుమార్‌ల అధ్యక్షతన సుమారు 35 శాఖల ఉన్నతాధికారులంతా సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ వివేక్‌యాదవ్‌ని కలిసి దాదాపు గంటన్నర పాటు చర్చించారు. జడ్పీ సమావేశాలన్నవి ఓ పద్ధతి లేకుండా సాగుతున్నాయని, మాట వినని అధికారుల్ని లక్ష్యంగా చేసుకుని కొందరు నేతలు బెదిరింపులకు దిగుతున్నారని ఇలాగైతే తాము పనిచేయలేమంటూ గోడు వెళ్లబోసుకున్నారు. కొందరు అధికారులైతే జడ్పీ సమావేశమంటేనే జడుపొస్తుందని, దోషిని కోర్టు బోనులో నిలబెట్టినట్టు అవమానకరంగా మాట్లాడుతున్నారని వాపోయారు. దీనిపై కలెక్టరు వివేక్‌యాదవ్ స్పందించి జడ్పీ సమావేశం ఎలా నిర్వహించాలో నిర్దిష్ట నియమనిబంధనలు తయారుచేయమని జడ్పీ సీఈవో వి.వెంకటేశ్వరరావుకి ఆదేశాలిచ్చినట్లుగా తెలుస్తుంది. అంతేకాకుండా జడ్పీ సమావేశ మందిరంలో అధికారులందర్నీ వెనక్కి కూర్చోబెట్టడం సరికాదని సీటింగ్ విధానంలో మార్పు తేవాలని సూచించినట్లుగా సమాచారం.

జన్మభూమిలో ఇబ్బంది పెడతారేమో

జిల్లా పరిషత్ సమావేశాల్లో కలుగుతున్న ఇబ్బందులపై సోమవారం సాయంత్రం జడ్పీ అతిథి గృహంలో రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావుని అధికారుల బృందం కలిసి విన్నవించారు. మరోవైపు మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలోను నేతల నుంచి తమకెలాంటి ఇబ్బందులొస్తాయోనని ఆందోళన వ్యక్తం చేయగా జన్మభూమిలో ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని మంత్రి సుజయ్ హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. జడ్పీలో ఆదివారం జరిగిన ఘటన తరహాలో భవిష్యత్తులో మరోసారి పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు. అయితే జడ్పీ సమావేశాల్లో జరుగుతున్న తంతుపై నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకి సైతం ఓ మెయిల్ పంపించినట్లుగా జిల్లా అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సైతం ఫోన్ చేసి వివరాలు అడిగినట్లుగా విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని ఓ ప్రజాప్రతినిధికి అధిష్ఠానం అక్షింతలు వేసినట్లుగా వార్తలొస్తున్నాయి. అయితే ఈ విషయంలో పూర్తిగా నేతల్దే తప్పు పట్టడానికి లేదని కొందరు జడ్పీ సభ్యులంటున్నారు. కొందరు ఉన్నతాధికారులు ప్రతీసారి ఏమడిగినా తమకు శాఖకు సంబంధించి కనీసం సమాచారం సైతం లేదనడమో, లేక తేలేదనడమో చేసి తప్పించుకోజూస్తున్నారని, ప్రొటోకాల్ పాటించడం లేదని అందుకే ఇలాంటి పరిస్థితులొస్తున్నాయని చెబుతున్నారు.

వారికి పట్టదు.. మేం పట్టుకుంటాం



మురుగునీటి కాలువలో ఉన్న పైపుల నుంచి వస్తున్న ఈ తాగునీటిని మీరైతే తాగుతారా... తాగనే తాగరు కదూ... కాని బలిజిపేట మండలం అజ్జాడ గ్రామ ప్రజలకు మాత్రం తప్ప లేదు. రక్షిత పథక నీటి పైపులు మురుగునీటి కాలువలోనే ఉన్నాయి. ప్రతిరోజూ ఈ కాలువలో బిందెలు పెట్టి మహిళలు రక్షిత నీరు పడుతున్నారు. కింద మురుగునీరు పారడంతో నీరు కలుషితం అవుతుంది. దీంతో ఈనీటిని తాగడం వలన వ్యాధులబారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోలేదు.

– న్యూస్‌టుడే, బలిజిపేట గ్రామీణం

మీకేమైనా తెలిస్తే కాస్త చెప్పరూ..

ఏదైనా ప్రభుత్వ సొమ్మంటే లోకువే కదా... పోతేపోని మనకెందులే అనే భావనే అటు అధికారుల్లో, ఇటు పాలకుల్లో ఉంటుంది. ఇందుకు ఉదాహరణ జామి మండల కార్యాలయంలో 15 ఏళ్లుగా నిరుపయోగంగా దర్శనమిస్తున్న ఈ యంత్రమే.. రూ.లక్షలు విలువజేసే ఈ యంత్రం గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నప్పుడు ఆదరణ పథకంలో కొనుగోలు చేశారు. అసలు ఈ యంత్రం ఎవరిది, ఏశాఖ కొనుగోలు చేసింది, ఎందుకు కొనుగోలు చేశారనే విషయం ఎవరికీ తెలియదంట.. ప్రస్తుత అధికారులను అడిగినా దీని గురించి తమకు తెలియదంటున్నారు.

– న్యూస్‌టుడే, జామి



చిత్రావళి

ఎవరో చెప్పుకోండి చూద్దాం...



ఈ చిత్రం చూస్తే మీకేమనిపిస్తుంది.. ఖాకీ దుస్తులు, నెత్తిన టోపీ, నడుముకు బెల్టు, కాళ్లకు బూట్లు.. ఓస్ ఆ మాత్రం తెలియదా పోలీసే కదా.. అని మీరు అనుకుంటున్నారా.. అయితే మీరు తప్పులో కాలేసినట్లే... అవతారం పోలీసులా ఉన్నా పార్వతీపురం పురపాలక సంఘ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఇతను. ఇదేంటి ఇలా అనుకుంటున్నారా... విషయం ఏమిటంటే... పురపాలక సంఘాల్లో పనిచేసే పారిశుద్ధ్య విభాగం అధికారులు ఇలానే ఉండాలి. కాని ప్రభుత్వం కొన్నేళ్లుగా అలవెన్సులు ఇవ్వక సాధారణ దుస్తుల్లోనే విధులకు హాజరవుతున్నారు. చాలామందికి ఇటువంటి దుస్తులున్నాయన్న సంగతే తెలియదు. సోమవారం యూనిఫారం ధరించి దుకాణ సముదాయాలను తనిఖీ చేశారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఉల్లి సిరి

లాభాల బాటలో రైతులు



రామభద్రపురం మార్కెట్లో ఉల్లిపాయలను అమ్మకాలు చేస్తున్న రైతులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఉల్లిసాగు చేసిన రైతులకు ఊహించిన దానికంటే అధిక ఆదాయం వచ్చింది. జిల్లాలో బలిజిపేట, రామభద్రపురం, మెంటాడ, బాడంగి, కొమరాడ, బొబ్బిలి, సాలూరు, నెలిమర్ల, తెర్లాం తదితర గ్రామాల్లో రైతులు అధిక విస్తీర్ణంలో ఈ సాగు చేపట్టారు. ఈ ఏడాది తెగుళ్లు రాకపోవడంతో దిగుబడులు బాగా వచ్చాయని, మార్కెట్లో ధర కూడా బాగుందని రైతులు ఉప్పొంగిపోతున్నారు. గత ఏడాది కిలో రూ.10కు పలకగా ఈ ఏడాది రూ.25 వరకు పలకడంతో మంచి ఆదాయం వచ్చింది. ఉల్లిపాయలను మార్కెట్‌కు తీసుకువచ్చిన వెంటనే అమ్ముడైపోతున్నాయి. వ్యాపారుల వద్ద బందరు ఉల్లిపాయలు కిలో రూ.45 ధర పలుకుతుంది. ఈ ఏడాది రైతులకు, వ్యాపారులకు సిరులు కురిపించాయి. ఎకరా ఉల్లిసాగుకు 10 టన్నుల దిగుబడులు వచ్చాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది అధిక విస్తీర్ణంలో సాగు చేపడతామని అంటున్నారు.

వర్షాలు అనుకూలించాయి: ఉల్లిసాగుతో ఈ ఏడాది మంచి లాభాలు వచ్చాయి. పంటకు పెద్దగా తెగుళ్లు రాలేదు. దిగుబడులు బాగున్నాయి. వర్షాలు కూడా అనుకూలించడంతో పంట ఏపుగా పెరిగింది. 50 సెంట్ల సాగుకు రూ.20 వేలు మదుపులు పెడితే రూ.40 వేలు ఆదాయం వచ్చింది.

– పొందూరు తిరుపతి, రైతు

వచ్చే ఏడాది రెట్టింపు చేస్తాం: రామభద్రపురం మార్కెట్లో ఉల్లిధర బాగుంది. కిలో రూ.25 పలుకుతుంది. గత ఏడాది కిలో రూ.10కు అమ్మకాలు చేయడం జరిగింది. వచ్చే ఏడాది సాగు రెట్టింపు చేస్తాం. ఇంతధరకు ఎప్పుడూ అమ్మకాలు చేయలేదు.

– ఎం.రమణమ్మ, రైతు

ఆదాయం బాగుంది: ఈ ఏడాది ఉల్లిసాగు చేసిన రైతులకు మంచి ఆదాయం వచ్చింది. మార్కెట్లో ధర బాగుంది. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు హెక్టారుకు రూ.6 వేలు రాయితీని ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ రాయితీలను సక్రమంగా వినియోగించుకోవాలి. సాగులో మెలకువలు అందించడం కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం.

– పీఎస్ఎన్ లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానశాఖాధికారి



రామభద్రపురంలో ఉల్లి సాగు

భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి కృషి

సీతానగరం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు సిటు డివిజన్ కార్యదర్శి గవర వెంకట రమణ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ నిధిని ప్రభుత్వం పక్కదారి పట్టించేందుకు యత్నిస్తుందని విమర్శించారు. సంఘటితంగా పోరాడి సంక్షేమ నిధిని కార్మిక కుటుంబాలకే వర్తించేలా చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాయిపల్లి రాము, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత పనులు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామంలో సోమవారం సర్పంచి అప్పికొండ అనురాధ ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. కాలువలు, రోడ్లపై ఉన్న చెత్తాచెదారం తొలగించారు. రక్షిత నీటి పథకాన్ని క్లోరినేషన్ చేయించారు. దుప్పలపూడి, కొండకెంగువ, ఎనుబొరువు తదితర గ్రామాల్లో కూడా పరిశుభ్రత పనులు చేపట్టారు.

బొబ్బిలి

శ్మశానవాటికల అభివృద్ధి పనులు

కోటిపల్లి(బాడంగి), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నారు. బాడంగి, పిండ్రంగివలసతో పాటు కోటిపల్లిలో కూడా పనులు చేపట్టారు. మండలంలోని ప్రతి పంచాయతీలోను రూ.4 లక్షలకు తక్కువ లేకుండా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎంపీడీఓ పి.చంద్రమ్మ తెలిపారు.

ఉప్పొంగిన ఉత్సాహం

వాడవాడలా కొత్త సంవత్సర వేడుకలు



మంత్రి సుజయ్, సోదరుడు బేబినాయనకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, పలు మండలాలకు చెందిన నాయుకులు, అభిమానులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ సందడి చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతల నీరజకు ఎంపీడీవో పద్మజ, పంచాయతీ విస్తరణాధికారి రాజు, ఉపాధి పథకం ఏపీవో సుశీల, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు పంచుకున్నారు. ఉద్యోగులంతా ఐకమత్యంతో పనిచేసి అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ కోరారు. తహసీల్దార్ సాయికృష్ణకు ఉపాధ్యాయులు రమణమూర్తి, కృష్ణదాసు, వెంకటనాయుడులు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలవరాయి బీసీ బాలుర వసతిగృహంలో సంక్షేమాధికారి రామానందం కేకు కోశారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. కారాడ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు వేడుకలు నిర్వహించారు. సినీగీతాలకు నృత్యం చేసి అలరించారు. ఎంఈవో చల్లా లక్ష్మణరావుకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయాలు, నేతల ఇళ్లవద్ద అభిమానులు, నాయకులు, అధికారుల సందడి నెలకుంది. మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావుకు నూతన సంవత్సన శుభాకాంక్షలు తెలియజేసేందుకు అధికారులు వరుస కట్టారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కోటలోకి తరలివచ్చారు. మంత్రి సుజయ్, సోదరుడు బేబినాయనలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం ఏనిమిది గంటలకే కోటలో సందడి ప్రారంభమైంది. మరోవైపు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెంటు లక్ష్మునాయుడు స్వగృహానికి కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, లోకబంధు సంస్థల అధినేత తూముల భాస్కరరావుకు పురపాలక కౌన్సిలర్లు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. సాయిగణపతి థియేటర్ ఆవరణలో వీరిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. సాయిగణపతి, భాస్కర, తాండ్రపాపారాయ తదితర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ మాజీ విప్ శంబంగి చినప్పలనాయుడును కలుసుకునేందుకు అభిమానులు తరలిచ్చారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భాజపా జిల్లా అధ్యక్షులు పెద్దింటి జగన్మోహనరావుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోల అజయ్ ఆధ్వర్యంలో కేకును కోసి వేడుకలు జరుపుకున్నారు. పలు గ్రామాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. నేతలకు సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. గ్రీన్‌బెల్టు అధ్యక్షులు రమణమూర్తి, సామాజిక కార్యకర్త కృష్ణదాసులు గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని మహాత్ముడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెర్లాం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుక అన్ని గ్రామాల్లో ఉత్సాహంగా నిర్వహించారు. పలువురు అధికారులు ఎంపీపీ నర్సుపల్లి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటరామలక్ష్మిల ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.భానుమూర్తి, తహసీల్దార్ వి.రామస్వామి, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు, పంచాయతీ విస్తరణాధికారి ఎం.గణేష్, ఇంజినీరింగ్ అధికారులు, వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం చిన్నారావు, ఉపాధిహామీ ఏపీఓ కేశవరావు సిబ్బంది ఉన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శులు, ఉపాధిహామీ, విద్యాశాఖ, ఇంజినీరింగ్ శాఖ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. తహసీల్దార్ రామస్వామికి వీఆర్వోలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెంటు లక్ష్మునాయుడుకు నూతన సంవత్సరాది వేడుకులు తెలిపిన అధికారులు, నాయకులు



పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, భాస్కరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అభిమానులు

నందిగాం, పెరుమాళి(తెర్లాం), న్యూస్‌టుడే: స్థానిక వెంకటేశ్వర డైట్ కళాశాలలో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకను ఉత్సాహంగా చేపట్టారు. సాయి జూనియర్, వెంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగాం ప్రాథమిక పాఠశాలతో పాటు మండలంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉల్లాసంగా కార్యక్రమం చేపట్టారు.

పినపెంకి(బాడంగి), న్యూస్‌టుడే: మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వైకాపా మండల అధ్యక్షులు పూడి జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పినపెంకిలో మాజీ ఎమ్మెల్సీ వాసిరెడ్డి వరదా రామారావు(రాంబాబు)ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడంగి మాజీ సర్పంచి పెద్దింటి రామారావు, గజరాయునివలస మాజీ సర్పంచి మూడడ్ల సత్యానారాయణ, ఆవు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. తెదేపా నాయకులు మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు, తెదేపా నేత చొక్కాపు లక్ష్మణరావుకు ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు, మండల ఉపాధ్యక్షురాలు చింతల వసుంధరకు మండల పరిషత్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో రామకృష్ణంరాజు, తహసీల్దారు రత్నకుమార్, ఎస్ఐ డీడీ నాయుడు, ఎంఈఓ తిరుమల ప్రసాద్, ఏఓ అనూరాధలకు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. యువత, విద్యార్థులు, చిన్నారులు గ్రీటింగ్ కార్డులతో సందడి చేశారు.



ఎంపీపీ నీరజకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీడీవో పద్మ, సిబ్బంది



వైకాపా కార్యాలయంలో కేకును కోస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోల అజయ్ తదితరులు



కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ మాజీ విప్ శంబంగికి శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

రెండు లారీలు ఢీ



గాయపడ్డ లారీడ్రైవరు గోపి

బొబ్బిలి, న్యూస్‌టుడే: స్థానిక పారిశ్రామికవాడ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవరు ఎ.గోపి గాయపడ్డాడు. పారిశ్రామికవాడ రోడ్డు నుంచి పేపరు రోల్స్‌తో వస్తున్న లారీని రామభద్రపురం వైపు నుంచి వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో రోల్స్ లారీ బోల్తాపడింది. డ్రైవరు ఎ.గోపి తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ అమ్మినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చర్చిల్లో ప్రార్థనలు

కూనాయవలస(తెర్లాం), న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాలకు చెందిన చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా కూనాయవలస, ఆమిటి, లోచర్ల, రాజయ్యపేట, నందిగాం, వెలగవలస, పెరుమాళి, నందబలగ, కుసుమూరు, తెర్లాం, లోచర్ల, ఉద్దవోలు తదితర గ్రామాల్లో ఉదయం నుంచే క్రైస్తవ భక్తులు చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు.

కాలమానిని ఆవిష్కరణ



ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరిస్తున్న అచ్యుతవల్లి, ఏపీటీఎఫ్ నేతలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ కాలమానిని పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి, లోకబంధు విద్యాసంస్థల అధినేత తూముల భాస్కరరావులు సోమవారం స్థానిక సాయిగణపతి థియేటర్ ఆవరణలో ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సి.రాజు, సత్యనారాయణ, రామారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

భీమవరం(బాడంగి), న్యూస్‌టుడే: చంద్రన్న కానుకలతో సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకోవాలని భీమవరం మాజీ సర్పంచి చప్ప తిరుపతినాయుడు అన్నారు. సోమవారం గ్రామంలోని రేషన్ దుకాణంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అన్నిరకాల వంట సరకులను అందించి వారి కళ్లలో ఆనందాన్ని చూడాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

'జన్మభూమి' విజయవంతానికి బృందాలు



అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్ శంకరరావు

బొబ్బిలి, న్యూస్‌టుడే: జన్మభూమి విజయవంతానికి అధికారులు కృషి చేయాలని పురపాలక కమిషనర్ హనుమంతు శంకరరావు అన్నారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రతి వార్డుకు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆయా సభ్యులు సమన్వయంతో ముందుకు వెళ్లి అక్కడ ఏర్పాట్లు చేయాలన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు అర్హులకు ఇవ్వాల్సి ఉందన్నారు. వార్డు కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులతో సమావేశమై సభలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పలువురు సిబ్బంది హాజరయ్యారు

రుణ ఉపశమన పత్రాలు సిద్ధం

తెర్లాం, న్యూస్‌టుడే: రైతు రుణ ఉపశమన పత్రాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే ఇవి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఉన్నాయి. మొదటి విడతగా రూ.50 వేల లోపు రుణాలు పూర్తిగా రుణమాఫీ అయ్యాయి. వీటికి సంబంధించిన పత్రాలను మంగళవారం నుంచి నిర్వహించనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు. మండలంలో 4,445 మంది రైతులకు ఈ పత్రాలను అందజేసేందుకు వ్యవసాయశాఖ సిబ్బంది సన్నాహాలు చేస్తున్నారు. గ్రామాల వారీగా వీటిని వేరు చేస్తున్నారు. అయిదో విడత జన్మభూమి కార్యక్రమంలో రైతులకు వీటిని పంపిణీ చేస్తామని వ్యవసాయాధికారి శ్రీనివాసరావు చెప్పారు.

బొబ్బిలి

చెరకు రైతుల అవస్థలు

అలజంగి(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అలజంగి వద్ద ఏర్పాటు చేసిన చెరకు తూనిక కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సేదతీరడానికి కూడా ఎలాంటి షెడ్లు నిర్మించలేదు. పశువులకు తాగడానికి నీరు అందుబాటులో లేదు. దీంతో ఎండలోనే ఉంటున్నాయని రైతులు అంటున్నారు. లచ్చయ్యపేట చక్కెర కార్మాగారానికి చెరకు తరలించడానికి ఇక్కడ తూనిక కేంద్రం ఏర్పాటు చేశారు. అలజంగి, వెలగవలస గ్రామాల నుంచి రైతులు ఇక్కడకు తీసుకువస్తున్నారు. రోజుకు 90 టన్నుల చెరకు ఇక్కడకు తరలిస్తున్నారు. లారీలతో కార్మాగారానికి తీసువెళ్తున్నారు. లారీలు సకాలంలో రాకపోవడంతో రెండేసి రోజులు రైతులు కాపలా కాస్తున్నారు. ఎండకు, మంచుకు ఆరుబయటే ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు లారీలు వచ్చి రవాణా చేసుకుంటే ఇబ్బందులుండవని అలజంగికి చెందిన కొల్లి రామారావు, వై.గోవింద అంటున్నారు. సీజను పూర్తయ్యేనాటికి 4 వేల టన్నుల చెరకు తూనిక కేంద్రం వద్దకు వస్తుందని అక్కడ పనిచేస్తున్న గుమస్తా తెలిపారు. రైతుల సమస్యలు యాజమాన్యానికి తెలియజేస్తానని చెప్పారు.

కూరగాయల ధరలు

బొబ్బిలి కూరగాయల మార్కెట్‌లో సోమవారం సాయంత్రానికి ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ(తెల్లవి): 30, వంగ(నల్లవి): 35, బెండ: 40, బీర: 40, చిక్కుడు(పొడవు): 40, దొండ: 40, ఉల్లి(పెద్దవి): 45, బీట్‌రూట్: 80, క్యారెట్: 80, క్యాబేజీ: 30, టమాటా: 15.

– బొబ్బిలి, న్యూస్‌టుడే

మా జీవితాలు బుగ్గి అవుతాయ్

● డంపింగ్ యార్డుపై బాధితుల ఆవేదన ● దూరంగా ఏర్పాటు చేయాలంటూ విన్నపం

రాజమహల్ ప్రాంతంవైపు ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు



బొబ్బిలి, న్యూస్‌టుడే: చుట్టూ నివాస సముదాయాలు. . సమీపంలో పాఠశాలలు.. నిత్యం వేలాది మంది ప్రయాణికులు సంచరించే కూడలిలో రైల్వే సామగ్రి నిల్వ చేసేందుకు డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడంతో సమీపంలో ఉన్నవారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాజమహల్, మల్లంపేట ప్రాంతాలకు చెందిన రైతులు, నివాస సముదాయాల బాధితులు ఇటీవల రైల్వే ఇంజినీరింగు కార్యాలయాన్ని చుట్టుముట్టి ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ పనులు ఆపకపోవడంతో వారంతా మరో ఉద్యమానికి సిద్ధపడుతున్నారు. మెటల్ పోగులు వేసేందుకు ప్రత్యేకంగా యార్డును రాజమహల్‌కు వెళ్లే దారిలో సిద్ధం చేశారు. ఇక్కడినుంచి ఇతర ప్రాంతాలకు మెటల్‌ను వ్యాగన్లలో తరలించేందుకు ప్రత్యేకంగా ట్రాకును కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఆయా దుమ్ము రేణువులతో వేగలేకపోతున్నామని సమీపంలో నివసిస్తున్న వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రైళ్లకూతలు భరించలేకపోతున్నామని, దీనికితోడు యార్డును నివాస సముదాయాల మధ్య ఏర్పాటు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రాజమహల్‌కు వెళ్లే ట్రాకు మూసివేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, దీనివల్ల చాలా ఇబ్బందులు పడతామని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి దూరంగా యార్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆ సమస్యకు పరిష్కారం చూపలేదు


రైల్వే ప్లాట్‌ఫారం పక్కనే మరో డంపింగ్ యార్డు నడుస్తుంది. వ్యాగన్లలోకి మెటల్‌ను యంత్రాల సహాయంతో వేస్తున్న సమయంలో పెద్దఎత్తున ధూళి ప్లాట్‌ఫారంపై ఉన్న ప్రయాణికులపై వచ్చి పడుతుంది. ఊపిరి సడలని విధంగా రావడంతో ప్రయాణికులు ఇటీవల ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. రైల్వే డీఆర్ఎంకు నేరుగా ఈ సమస్యను తెలియజేశారు. అయినప్పటికీ ఇంతవరకు పరిష్కరించలేదు. మళ్లీ కొత్త సమస్యను తీసుకువచ్చారు. రాజమహల్ ప్రాంతంలో అదనపు యార్డును ఏర్పాటు చేశారు. దీనివల్ల అక్కడ స్థానికులు ఆందోళనకు సిద్ధపడుతున్నారు. సాలూరు ట్రాకు వైపు గతంలో ఈ యార్డు ఉండేది. గుత్తేదారులకు అనుకూలంగా ఉండేవిధంగా నివాస సముదాయాల మధ్య తరలించడం పట్ల విమర్శలు ఉన్నాయి. తరలించకపోతే ఉద్యమం తీవ్ర స్థాయిలో చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

పంటలు పాడవుతున్నాయ్



ఎక్కడినుంచో మెటల్‌ను తీసుకువచ్చి పెద్దఎత్తున నిల్వ చేస్తున్నారు. మెటల్ దించుతున్న, తరలిస్తున్న సందర్భాల్లో ధూళి పెద్దఎత్తున వచ్చి పంటలపై పడుతుంది. దీనివల్ల అవి పాడవుతున్నాయి. తెల్లటి బూడిద రావడంతో పంటలు నాశనమవుతున్నాయి. రైల్వే అధికారులకు చెప్పినా పట్టించుకోడం లేదు. **- కర్రి అప్పలనాయుడు, రైతు**

యార్డు అనుసరించి ఉన్న నివాస సముదాయాలు



రోగాల బారిన పడుతున్నాం



యార్డు పక్కనే ఇల్లు కట్టుకుని ఎప్పటినుంచో నివసిస్తున్నాం. కొత్తగా ఇక్కడ మెటల్‌ను నిల్వచేయడంతో ధూళి వచ్చిపడుతుంది. ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం. రాత్రి, పగలు తేడా లేకుండా మెటల్ లోడింగు చేస్తున్నారు. ఇళ్లచుట్టూ కాలుష్యం వెదజల్లుతుంది. దీనిని వేరే ప్రాంతానికి తరలించాలి.

- పెంట రాంబాబు, ఉపాధ్యాయుడు

చెప్పలేని ఇబ్బందులు



నివాస సముదాయాల మధ్య డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడంతో చెప్పలేని ఇబ్బందులు పడుతున్నాం. తలుపులు తీసుకుని బయటకు రావాలంటే ధూళి కారణంగా ఊపిరి తీయలేకపోతున్నాం. రైల్వే అధికారులు మా వేదన వినడంలేదు. గతంలో ధర్నాలు కూడా చేశాం. ఉన్నతాధికారులను కూడా కలిశాం. ప్రజలకు నష్టం చేకూర్చే విధంగా పనులు చేస్తున్నారు. నివాస సముదాయాలకు దూరంగా యార్డును ఏర్పాటు చేయాలి.

- కోట తిరుపతిరావు, అధ్యాపకులు

ఉన్నతాధికారులకు చెప్పాం

డంపింగ్ యార్డుతో ఇబ్బందులు ఉన్నాయని కొంతమంది తెలియజేశారు. ఆ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. దీనిపక్కనే రైల్వే నివాస సముదాయాలు కూడా ఉన్నాయి. మాకులేని ఇబ్బంది వారికే ఎందుకొచ్చిందో తెలియడంలేదు. వారి సమస్యను తెలుసుకున్నాం. ఉన్నతాధికారులే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

- నాగభూషణరావు, రైల్వే ఇంజినీరు, బొబ్బిలి



పాడైన జీకేఆర్‌పురం-ఆకులకట్ట రహదారి

అధ్వానంగా రహదారి

జీకేఆర్‌పురం(బాడంగి), న్యూస్‌టుడే: మండలంలోని మారుమూల గ్రామాల రహదారులు అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు పింద్రంగివలస, మరొకవైపు వీరసాగరం ఇప్పటికే పాడవ్వగా ఇప్పుడు అదనంగా జీకేఆర్‌పురం-ఆకులకట్ట రహదారి వాటికి తోడైంది. అల్లువానివలస, గూడెపువలస, కోటిపల్లి, వాడాడ గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారి మీదుగా ప్రయాణం చేస్తుంటారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులను 'ఏ' గ్రేడ్‌లో నిలపండి

రామభద్రపురం, న్యూస్‌టుడే: చక్కని విద్యాబోధన అందించి విద్యార్థులను 'ఏ' గ్రేడ్‌లో నిలపాలని మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. సోమవారం ఎమ్మార్సీ భవనంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. దాతల సహాయం కోసం ప్రయత్నించాలని, తప్పనిసరిగా జన్మభూమి కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు. రామభద్రపురం, రొంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మూడడ్ల శంకరరావు, నిడగంటి ప్రసాదరావు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఐద్వా సోమవారం ముగ్గుల పోటీలను ఎరుకుల వీధిలో ఏర్పాటు చేసింది. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఇందిర, పుణ్యవతి, లక్ష్మి, సరస్వతి తదితర ఐద్వా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న యువతులు

లక్ష్య సాధనకు కంతలు

ప్రతిఇంటికీ మరుగుదొడ్డి నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. వాటిని సాధించడానికి అధికారులు గ్రామాల్లోకి వెళ్లి హడావుడి చేసి లబ్ధిదారులతో ఎలాగైనా నిర్మించాలని ఒత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వ పథకాలు నిలిపేస్తామని కూడా హెచ్చరిస్తున్నారు. చివరకు చేసేది లేక వారు నామమాత్రంగా పనులు ప్రారంభించి వదిలేస్తున్నారు. అందుకు ఈ చిత్రాలే నిదర్శనం. కారాడలో ఓ ఇంటిముందు రెండు గోతులు తవ్వడానికి నిర్ణయించారు. ఒకటి మాత్రమే పూర్తిచేని మరోటి అసంపూర్తిగా వదిలేశారు. ఏమని అడిగితే బిల్లు చెల్లించలేదని అంటున్నారు. కారాడ ఎస్సీకాలనీలో మరుగుదొడ్డి నిర్మాణం కోసం రెండు గోతులు తీసి వాటిపై మూతలు వేసి వదిలేశారు. ఇటుకలు దొరకడం లేదని, ఇలా ఉంచామని లబ్ధిదారుడు అంటున్నారు. మొదటి విడత బిల్లు కోసం ముందుగా గొయ్యి తీస్తేచాలని అధికారులు చెప్పడంతో ఇలా చేశామని అంటున్నారు.

- కారాడ(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే



కారాడలో గోతులు తవ్వి వదిలేసి..

నేటి నుంచి జన్మభూమి

తెర్లాం, న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభమై 10వ తేదీతో ముగుస్తుందని ఎంపీడీవో ఎ.భానుమూర్తి చెప్పారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2వ తేదీన ఉద్దవోలు, సుందరాడ, ఎన్.బూర్జివలస, విజయరాంపురం గ్రామాల్లో నిర్వహిస్తామని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు విజయవంతం చేయాలని కోరారు.

బాడంగి, న్యూస్‌టుడే: నేడు బాడంగిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరగనున్నదని సర్పంచి అంబటి తవిటినాయుడు, కార్యదర్శి అల్లాడ జయప్రకాష్ తెలిపారు. రచ్చబండ వద్ద ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నదని వారు తెలిపారు.

రామభద్రపురం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా తెదేపా నేత, ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు అన్నారు. రామభద్రపురంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అప్పికొండ మాట్లాడుతూ మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. గ్రామసభల్లో పింఛన్లు, కార్డులను అర్హులందరికీ అధికారులు పంపిణీ చేయనున్నారన్నారు. అర్హుల పేర్లను ఆన్‌లైన్ చేసి ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలంలోని 22 పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎంపీడీవో రామకృష్ణంరాజు, తహసీల్దారు రత్నకుమార్ తెలిపారు. 2న ఇట్లామాడిపల్లి, సోంపురం, బూసాయవలస, ముచ్చర్లవలస, 3న గొల్లపేట, సీతారాంపురం, దుప్పలపూడి, కోటశిర్లాం, 4న జన్నివలస, ఆరికతోట, 5న కొట్టక్కి, మిర్తివలస, రొంపల్లి, పాతరేగ, 6న తారాపురం, కొత్తరేగ, 8న నాయుడువలస, నర్సాపురం, 9న ఎనుబొరువు, కొండకెంగువ, 10న మామిడివలస, రామభద్రపురం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహిస్తామని తెలిపారు.

జేఏసీ సభ్యునిగా త్రినాథనాయుడు

తెర్లాం, న్యూస్‌టుడే: ఉపాధిహామీలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మండల జేఏసీ సభ్యుడు ఎం.త్రినాథనాయుడు అన్నారు. జేఏసీ సభ్యునిగా ఆయనను ఎన్నుకున్న సందర్భంగా సోమవారం స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో ఏపీఓ కేశవరావు, ఈసీ బుజ్జితో పాటు పలువురు సాంకేతిక, క్షేత్రసహాయకులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి సమస్య వచ్చినా అందరూ ఒకేతాటిపై నిలబడి సాధించాలన్నారు. ఉపాధిహామీ పనులు చేపట్టేటప్పుడు వేతనదారులకు ఎలాంటి ఇబ్బందులు, కష్టనష్టాలు రాకుండా చూసుకోవాలని కోరారు.

ఏటీఎం ప్రారంభం

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఆసుపత్రి రోడ్డులో మరో ఏటీఎంను ఎస్‌బీఐ చీఫ్ ప్రబంధకులు సి.వి.శంకర్ సోమవారం ప్రారంభించారు. బొబ్బిలి పట్టణంలోని ఇంతవరకు ఏడు కేంద్రాలు ఉన్నాయి. వినియోగదారుల సౌకర్యార్థం మరో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రబంధకులు అప్పారావు, పి.శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

చీపురుపల్లి

13న క్విజ్ పోటీలు

గుర్ల, న్యూస్‌టుడే: మండలంలోని భూపాలపురం గ్రామంలో ఈనెల 13న క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మన ఊరు.. మన బాధ్యత సంఘం ప్రతినిధులు తెలిపారు. పౌరశాస్త్రం, భూగోళికశాస్త్రం, చరిత్ర, సైన్సు, కరెంటు అఫైర్స్, అర్థశాస్త్రం, జనరల్ నాలెడ్జ్‌పై పోటీలు ఉంటాయన్నారు. ఒక్కో జట్టులో ఐదుగురు సభ్యులు మాత్రమే ఉండాలన్నారు. మొదటి మూడు స్థానాలు పొందిన బృందాలకు నగదు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

పట్టణంలో సినిమాలు

విష్ణు: ఒక్క క్షణం వంశీ: 2 కంట్రీస్
అనురాగ్: ఎంసీఏ అమోగ్: హలో

-న్యూస్‌టుడే, చీపురుపల్లి

శిథిల భవనం.. ప్రమాదకరం



ఈ చిత్రం చూశారా... చీపురుపల్లి తహసీల్దార్ కార్యాలయభవనం పైకప్పు శిథిలమై ఎలా పెచ్చు లూడిపోయిందో. పురాతన భవనం కావడంతో పదేళ్ల కిందటే బాగా దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. నూతన భవనాలకు మోక్షం కలగడం లేదు. దీంతో పాత భవనం రోజురోజుకు మరింత పాడై ఉద్యోగులను, ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది

చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. బాగా దెబ్బతిన ప్రమాదకరంగా ఉంది. భవనం పైకప్పు పెచ్చులూడిపోతోంది. ఎక్కడ పెచ్చులు రాలి మీద పడతాయోనని అధికారులు, పనులపై వచ్చిన ప్రజలు భీతిల్లుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నూతన భవనాల నిర్మాణానికి దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, చీపురుపల్లి



ఈ భవనం పూర్తిగా శిథిలమై ఎలా పాడైందో చూడండి. మరమ్మతులు చేయడానికి వీలు లేకుండా అధ్వాన స్థితికి చేరుకున్న తహసీల్దార్ కార్యాలయ భవన సముదాయం ఇది.



రహదారిపై మద్యం తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

వాహనచోదకులపై కేసుల నమోదు

గుర్ల, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు జ్ఞఎస్.ఐ. ఎస్.రవి తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తుగా హెచ్చరించినా పట్టించుకోకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన చెప్పారు.

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి 8 గంటల నుంచి .డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పోలీసులు నిర్వహించారు. గాంధీ కూడలి, చీపురుపల్లి రైలు నిలయం కూడలి, మూడు రోడ్ల కూడలి, శివరాం రహదారి తదితర ప్రాంతాల్లో గస్తీ కొనసాగించారు. మొత్తం 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ కాంతికుమార్ తెలిపారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మూడు కాగా.. బహిరంగంగా మద్యం సేవించి ఇబ్బందుపెడుతున్న ఆరుగురిపై కేసు నమోదు చేశామని చెప్పారు.



యూటీఎఫ్ క్యాలెండర్‌ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సన్యాసినాయుడు తదితరులు

కాలమానిని ఆవిష్కరణ

గర్భాం(మెరకముడిదాం), న్యూస్‌టుడే: మండలంలోని గర్భాం గ్రామంలో సోమవారం యూటీఎఫ్ 2018 క్యాలెండర్, డైరీని మండలాధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పాటుపడాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టరు పైడితల్లి, ఉపాధ్యాయులు నరసింహులు, మండల సింహాద్రినాయుడు, వర్ధనరావు, వెంకటరావు, మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాలు ప్రారంభం

గర్భాం(మెరకముడిదాం), న్యూస్‌టుడే: మండలంలోని పేదమంత్రిపేట ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరాలను వలంటీర్లు, అధ్యాపకులు నిర్వహిస్తున్నారు. గర్భాం పంచాయతీ పరిధిలోని నరస్యపేట, గొట్టిపల్లి గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేశారు. సోమవారం శిబిరాన్ని టాస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు తాడ్డి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాము, విశ్వేశ్వరరరావు, ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.



శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

షటిల్ బ్యాడ్మింటన్ విజేతలు వీరే

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చీపురుపల్లిలో లోకేష్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నుంచి వేకువ జాము వరకు జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు క్రీడాభిమానులను అలరించాయి. ఈ పోటీల్లో విజేతలుగా సీనియర్ విభాగంలో నాగేంద్ర, సాయిసుధీర్ జంట ప్రథమ స్థానం దక్కించుకోగా, రెండో స్థానంలో సన్ని, సాయి జంట నిలిచింది. జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానాన్ని తేజ, ప్రవీణ్ ద్వయం దక్కించుకోగా రన్నరప్‌గా ఏసురత్నం, రవి జంట నిలిచింది. విజేతలకు జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు అందజేశారు. బహుమతులు సమకూర్చిన వరహాలనాయుడు యువసేన సభ్యులతో పాటు వార్డు సభ్యుడు గవిడి సురేష్‌లను ఆయన అభినందించారు.



షటిల్‌బ్యాడ్మింటన్ విజేతలతో జడ్పీటీసీ సభ్యుడు వరహాలనాయుడుతో లోకేష్‌మిత్ర మండలి సభ్యులు



వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు అందజేస్తున్న గోవిందరాజులు, చిన్నారులు

వృద్ధులకు అందరూ తోడుండాలి

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: వృద్ధులకు అందరూ తోడుండాలని చీపురుపల్లికి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు అన్నారు కొత్త సంవత్సరం పురస్కరించుకుని ఆ సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, దుస్తులను చిన్నారులతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను చివరి దశలో సంతానం చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. కన్నవారిని వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్న సంస్కృతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృద్ధశ్రమాల్లో ఉన్నవారికి ప్రతి ఒక్కరు చేయూతనందించడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

నేటి చంద్రన్న సంచార వైద్యసేవలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చంద్రన్న సంచార చికిత్సా వాహనం ద్వారా మంగళవారం చీపురుపల్లి మండల పరిధిలో ఉదయం గుణిదాం, మధ్యాహ్నం దేవరపొదిలాం గ్రామాల్లో రోగులకు వైద్యసేవలు అందిస్తారు.

వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాధపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాధపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35 శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

పింఛన్లపై రగడ!

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలో పింఛన్ల మంజూరుపై రగడ మొదలైంది. అర్హులు ఉన్నా అవకాశం ఇవ్వడం లేదంటూ విపక్షం గగ్గోలు పెడుతోంది. దీనిపైనే అధికార పక్షంలో కూడా వేడి వాతావరణం నెలకొంటోంది. జన్మభూమి.. మా ఊరు కార్యక్రమంలో లబ్ధిదారుల మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. ఈ మండలానికి సంబంధించి 500 పింఛన్లు కేటాయించారు. ఇందులో తమ ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేయడంపై అధికార పక్షంలో మనస్పర్థలు తలెత్తుతున్నాయి. చింతపల్లిపేట గ్రామంలో పింఛన్లకు ఎంపికలపై మండల విప్ సంచాన సన్యాసినాయుడు, గ్రామ నేత ఉమ మధ్య వివాదం నెలకొంది. ఇదే అంశంపై సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో వాగ్వాదం చేసుకుంది. తమ గ్రామంలో తలదూర్చవద్దంటూ స్థానిక నేత ఉమ పేర్కొనడంతో తన ఎంపీటీసీ పరిధిలో తాను కాకపోతే ఎవరికి అధికారం ఉందంటూ సన్యాసినాయుడు ప్రశ్నించారు. ఇదే విషయమై ఆయన విలేకరుల వద్ద తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో మాజీ సర్పంచి ఇచ్చిన జాబితా ఆన్‌లైన్ చేయకుండా గల్లంతు కావడంపై మాజీ సర్పంచి ఈశ్వరమ్మ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇక పున్నపురెడ్డిపేటలో కూడా అర్హులైన వితంతువుల పేర్లు ఆన్‌లైనులో నమోదు చేయకపోవడంపై గ్రామ సర్పంచి అప్పలనాయుడు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. కొత్తగా ఇస్తున్న పింఛన్లు గ్రామాల్లో వివాదాలకు ఆజ్యం పోస్తున్నాయి. దీనిపై నేతలు ముందుగా మేల్కొనకపోతే భవిష్యత్తులో వివాదాలు జటిలమయ్యే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

పాఠశాల అభివృద్ధికి దాతల విరాళం

కొండలక్ష్మీపురం(గరివిడి), న్యూస్‌టుడే: మండలంలోని కొండలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పలువురు దాతలు ముందుకొచ్చారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు బి.అప్పలనాయుడు, గ్రామ సర్పంచి రెడ్డి భారతి, ఉప సర్పంచి పాండ్రంకి కామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు రెడ్డి భారతి తదితరులంతా విరాళాలుగా రూ.25 వేలు సమకూర్చారు. మట్టితో ఉన్న ఆవరణంతా కాంక్రీటు పనులను ఈ నిధులతో చేపట్టారు. పాఠశాల అభివృద్ధికి సాయమందించిన దాతలను ప్రధానోపాధ్యాయుడు ఎస్ కేపీ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.



దాతల విరాళాలతో పాఠశాల ఆవరణలో సిమెంట్ గచ్చు పనులు

చీపురుపల్లి

రామాలయ నిర్మాణానికి వితరణ

కస్పావీధి(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలం గచ్చలవలసలో నూతన రామాలయ నిర్మాణానికి దుర్గా మల్లేశ్వర ట్రస్టు అధ్యక్షుడు ముల్లు రమణ తన వంతు సాయంగా సిమెంటు వితరణ చేశారు. సోమవారం తన నివాస గృహంలో గచ్చలవలస గ్రామ పెద్దలకు 20 బస్తాలను అందించారు. పట్టణంలోని మెట్టకాలనీలో నిరుపేద పెనుమత్స సత్యనారాయణరాజుకు 10 సిమెంటు బస్తాలను అందించి ఆయన ఔదార్యాన్ని చాటుకున్నారు.

సంబరంగా నూతన సంవత్సర వేడుకలు


జడ్పీ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు

గరివిడి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకలు సోమవారం నియోజకవర్గం అంతటా సంబరంగా జరిగాయి. 2017కు వీడ్కోలు తెలుపుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామ గ్రామాన ఆనందోత్సాహాలతో సాగాయి. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరంలోకి అడిగిడిన సమయంతో యువత నృత్యాలు, కేరింతలతో సందడి చేసింది. సోమవారం శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అధికారులు, అనధికారులతో ప్రజాప్రతినిధుల నివాసాలు, కార్యాలయాలు కిటకిటలాడాయి. గరివిడి పట్టణంలో మండలాధ్యక్షురాలు పైల సింహాచలం, బలరాం దంపతులను ఎంపీడీవో కార్యాలయంలో, జడ్పీ ఉపాధ్యక్షుడు బలగం కృష్ణమూర్తిని స్వగృహంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తెదేపా నేతలు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పంటలు బాగా పండాలని, మండల ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. దువ్వాం ప్రాథమిక పాఠశాలలో కేక్‌ను కత్తిరించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందంగా వేడుకలు జరుపుకొన్నారు.

బొత్స క్యాంపు కార్యాలయంలో

గరివిడిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, వైకాపా నేత బొత్స సత్యనారాయణ కేక్‌ను కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలోని గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, గుర్ల మండలాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం, పొందూరు, రాజాం మండలాల నుంచి వైకాపా నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు అభిమానులతో బొత్స క్యాంపు కార్యాలయం కిటకిటలాడింది.


మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా కార్యకర్తలు

వాలీబాల్ పోటీల విజేత గెడ్డపువలస


విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న తెదేపా యువనేత నాగార్జున

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలో ఆదివారం రాత్రికిమిడి మిత్ర మండలి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీల్లో గరివిడి మండలం గెడ్డపువలస జట్టు ప్రథమ, మెరకముడిదాం జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లకు ఎమ్మెల్యే తనయుడు నాగార్జునతో పాటు ఏఎంసీ అధ్యక్షుడు పి.సీతారామరాజులు చేతులగా మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్.అప్పలనాయుడు, కిమిడి మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ రెడ్డి రమణ పిలుపునిచ్చారు. సోమవారం చీపురుపల్లి మండలంలో జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి ప్రజాప్రతినిధులకు మొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రమణ మాట్లాడుతూ వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి పెంచాలని కోరారు.. ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఎం.లక్ష్మణరావు, కార్యవర్గ సభ్యులు ఎస్.అప్పారావు, రాము పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వెల్లువ


తన నివాసంలో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే మృణాళిని

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేడుకలతో చీపురుపల్లి పట్టణంలో ప్రధాన నాయకుల నివాసగృహాలు సందడిగా కనిపించాయి. పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కళకళలాడాయి. శుభాకాంక్షలకు తెలియజేయడానికి సోమవారం ఉదయం నుంచే అధికార తెదేపా, ప్రతిపక్ష వైకాపా నాయకుల నివాసాలకు తరలివచ్చారు. చీపురుపల్లి ఎమ్మెల్యే నివాస గృహంలో కిమిడి మృణాళిని దంపతులకు నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులుకలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, తెదేపా సీనియర్ నాయకుడు కె.త్రిమూర్తులరాజు, మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, వైకాపా జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు ఇప్పిలి అనంతం తదితరుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి నెలకొంది. ఎమ్మెల్యే మృణాళిని, మాజీ ఎమ్మెల్యే గణపతిరావులు తన నివాసంలో కేక్ కోసి ఆంగ్ల సంవత్సర వేడుకలను ప్రారంభించారు. బెల్లాన నివాసంలో అభిమానులు పెద్ద ఎత్తున కేక్ కోసి కొత్త సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు.

ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఎమ్మెల్యే కె.మృణాళినికి ఈశ్వరీయ ప్రజాపిత బ్రహ్మకుమారీ విశ్వవిద్యాలయం శాఖ బాధ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చీపురుపల్లి కేంద్ర బాధ్యురాలు బీకే శాంతితో పాటు బ్రహ్మకుమారీలు ఎమ్మెల్యే దంపతులను కలసి మిఠాయి అందజేశారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, వైకాపా జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు రౌతు కామునాయుడు తదితరులు ఇళ్ల వద్దకు వెళ్లి బ్రహ్మకుమారీలు శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామాల్లో యువత సందడి


ఎంపీపీ సన్యాసినాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మండలంలో నూతన సంవత్సర వేడుకలను పండగలా జరుపుకొన్నారు. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామాల్లో యువత సందడి చేసింది. నేతలు నివాసాలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నాయి. గర్భాంలో ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు నివాసంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఆయన్నా కలసి శుభాకాంక్షలు తెలిపారు. మెరకముడిదాం మండల నుంచి తెదేపా పార్టీ శ్రేణులు చీపురుపల్లి వెళ్లి ఎమ్మెల్యే మృణాళిని, మాజీ ఎమ్మెల్యే గణపతిరావు, యువనేత నాగర్జునను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


మాట్లాడుతున్న ఎంఈవో మహలక్ష్మంనాయుడు

జన్మభూమికి సమాయత్తం కావాలి

మండల పరిషత్తు కార్యాలయం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో విద్యాశాఖకు చెందిన ప్రతి ఒక్కరు సమాయత్తం కావాలని మండల విద్యాశాఖాధికారి జె.మహలక్ష్మంనాయుడు కోరారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి గ్రామసభల్లో విద్యాశాఖ పరంగా అభివృద్ధిని వివరించాలని ఆయన సూచించారు.. ఆయా పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివృద్ధితో పాటు ఉత్తీర్ణత ఫలితాలు, ఇతరత్రా అంశాలతో ప్రధానోపాధ్యాయులంతా సన్నద్ధం కావాలని కోరారు.

దేవరపొదిలాం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో పి.రామకృష్ణ తెలిపారు. ఎంపీడీవో ఆధ్వర్యంలో బృందం దేవరపొదిలాం, నిమ్మలవలసల్లోనూ, తహసీల్దారు ముక్తేశ్వరరావు బృందం గొల్లలపాలెం, జి.ములగాంల్లో గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులంతా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

గరివిడి, న్యూస్‌టుడే: మంగళవారం నుంచి జరుగనున్న అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖాధికారి పి.రామారావు కోరారు. సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పాఠశాల విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జన్మభూమి కార్యక్రమం లక్ష్యం, ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

గరివిడి, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు జన్మభూమి-మావూరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో అన్నపూర్ణాదేవి తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దారు నేతృత్వంలో అధికారులంతా రెండు బృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహిస్తాయన్నారు. తొలిరోజు చుక్కవలస, శివరాం, కోడూరు, గదబవలసల్లో, 3న కాపుశంభాం, కొండశంభాం, బొండపల్లి, గొట్నిందల్లోనూ, 4న కొండలక్ష్మీపురం, ఏనుగువలస, గెడ్డపువలస, తాటిగూడల్లో, 5న తోండ్రంగి, దుమ్మెద, కోనూరు, అర్తమూరుల్లో, 6న వెదుళ్లవలస, కొండదాడి, కుమరాం, కె.పాలవలసల్లో, 7న రేగటి అగ్రహారం, వెంకుపాత్రునిరేగ, శేరీపేట, దువ్వాంల్లో, 8న ఎం.దుగ్గివలస, మందిరవలస, దేవాడ, కొండపాలెం పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతాయని ఆమె వివరించారు.

వాడవాడలా వేడుకలు


ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు, సిబ్బంది

గుర్ల, న్యూస్‌టుడే : గుర్ల మండలంలో వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ జమ్ము సత్యం, జడ్పీటీసీ సభ్యురాలు టి.పద్మిని, జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు టి.కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడులకు ఎంపీడీవో రవిచంద్ర, సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు వచ్చి వారికి శుభాకామనలు తెలియజేశారు. మండల విప్ సంచాన సన్యాసినాయుడు, మండల ఉపాధ్యక్షురాలు రాధలకు అధికార, అనధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏసుక్రీస్తు సందేశం అనుసరణీయం


హౌస్ ఆఫ్ షాలోమ్ మందిర్‌లో చిన్నారులతో కేక్ కోస్తున్న చర్చి నిర్వాహకులు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు అందించిన సందేశం అనుసరణీయమని, అందరికీ ఆదర్శనీయమని హౌస్ ఆఫ్ షాలోమ్ మందిర్ చర్చి ఫాదర్ ఆర్.జాషువా అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం ఆగమం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి వరకు హౌస్ ఆఫ్ షాలోమ్ మందిర్‌లో ప్రత్యేక దైవస్తుతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులంతా ఏసుక్రీస్తు చూపించిన మార్గంలో ముందుకు సాగాలన్నారు. చీపురుపల్లి బాలురోన్నత పాఠశాలకు అనుకుని ఉన్న చర్చితో పాటు పట్టణ పరిధిలో పలు చర్చిల్లో ఆంగ్ల సంవత్సర వేడుకలు జరిగాయి. ఏసుక్రీస్తు సందేశాలు, బోధనలను ఆయా చర్చిల ఫాదర్లు క్రైస్తవ సోదరులకు వివరించారు.

ఆర్ఈసీఎస్‌లో మరింత మెరుగైన సేవలు


ఆర్ఈసీఎస్ ఛైర్మన్ రామచంద్రుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉద్యోగులు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ఆర్ఈసీఎస్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులకు, మరింత మెరుగైన సేవలను వినియోగదారులకు అందించడానికి చర్యలు తీసుకుంటామని ఆ సంస్థ అధ్యక్షుడు దన్నాన రామచంద్రుడు అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద సంస్థ ఎండీ పి.రమేష్‌తో పాటు ఏడీఈలు, క్షేత్రస్థాయి అధికారులు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామచంద్రుడు మాట్లాడుతూ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడానికి కృషిని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

గజపతినగరం

కూరగాయల ధరలు

గజపతినగరం మార్కెట్లో సోమవారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ: 40, బెండ: 40, దొండ: 40, కాకర: 40, బీర: 40, టమాటా: 20, ఉల్లి: 40, బంగాళాదుంప: 20, చిక్కుడు: 40, బీట్ రూట్: 40, క్యారెట్: 40, ఆనపకాయ: 10, మునగ: 2, అరటి: 3.

- గజపతినగరం, న్యూస్‌టుడే

నేటి చంద్రన్న వైద్యసేవలు

గజపతినగరం సామాజిక ఆసుపత్రి పరిధికి చెందిన కొనిశ, పోరలి గ్రామాల్లో మంగళవారం ఉదయం, కొత్తబగ్గాం, సరాయవలస గ్రామాల్లో మధ్యాహ్నం చంద్రన్న సంచార వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని నిర్వాహక సంస్థ ప్రతినిధి సూరజ్ తెలిపారు.

- గజపతినగరం, న్యూస్‌టుడే

ఉప్పొంగిన ఉత్సాహం

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే కె.అప్పలనాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు, ప్రజలు

గజపతినగరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే కె.అప్పలనాయుడు ఉండడంతో అక్కడికి పార్టీ కార్యకర్తలు వచ్చి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. గజపతినగరం, దత్తిరాజేరు మండలాధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, బెజవాడ రాజేశ్వరి, గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ మండల జడ్పీటీసీ సభ్యులు మక్కువ శ్రీధర్, బండారు బాలాజీ, కొరుపోలు రమేష్ కుమార్, గజపతినగరం ఏఎంసీ అధ్యక్షుడు బి.నరసింహావర్మ, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ మిత్తిరెడ్డి వెంకటరమణ, ఆత్మ కమిటీ ఛైర్మన్ అట్టాడ లక్ష్మునాయుడు, ఇతర పార్టీ నేతలంతా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ గజపతినగరంలో కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దత్తిరాజేరు మండలానికి చెందిన మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు కంది తిరుపతినాయుడు, గంటా త్రినాథ రావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి పడాల అరుణ ఇంటివద్దకు తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య క్యాంపు కార్యాలయం వద్దకు వైకాపా నాయకులు, కార్యకర్తలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. గజపతినగరం, దత్తిరాజేరు మాజీ జడ్పీటీసీ సభ్యులు గారతవుడు, మంత్రి అప్పలనాయుడు ఇతర నేతలు పాల్గొన్నారు. గంట్యాడ మాజీ ఎంపీపీ వర్రి నరసింహమూర్తి, నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు పాల్గొనగా దత్తిరాజేరు మండల నేతలు ఏర్పాటు చేసిన కేకును కోసి సంబరాలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు స్వగృహానికి వెళ్లి అభిమానులు, కార్యకర్తలు నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బీసీ నాయకుడు దేవర ఈశ్వరరావు, డా.బీఎస్సార్‌మూర్తి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలో అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా.కేఏ నాయుడు ఎంపీడీవో కార్యాలయంలో ఉండి శుభాకాంక్షలు అందుకున్నారు. నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ, చప్ప చంద్రశేఖర్, కె.భాస్కరనాయుడు, బి.సత్తిబాబు, జి.అప్పలనాయుడుతో పాటు ఎంపీపీలు కె.దేవి, పిరిడి ఎల్లమ్మ, బి.రాజేశ్వరి, జడ్పీటీసీ సభ్యులు బండారు బాలాజీ, కె.రమేష్, గజపతినగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింహవర్మతో పాటు రాష్ట్ర విద్యాహక్కుల అమలు కమిటీ సభ్యులు ఎంసీహెచ్ గౌరీశంకర్రావులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు, తహసీల్దార్ డి.బాపిరాజు, ఉప తహసీల్దార్ కె.శ్రీనివాసరావు, రెవెన్యూ పరిశీలకులు కె.సతీష్, పౌరసరఫరాలశాఖ ఉప తహసీల్దార్ ఎంవీవీఎస్ఎన్ మూర్తి, డీలర్ల సంఘం అధ్యక్షులు పి.అప్పలనాయుడుతో పాటు వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

గంట్యాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పంచాయతీ కార్యదర్శులు శాసనసభ్యులు డాక్టర్ కె.ఎ.నాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్యక్షురాలు భీంపల్లి దేముడమ్మకు మండల పరిషత్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో పీవీ రమణమూర్తిని కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు బి.నీలకంఠరావును అధికారులు, ప్రజాప్రతినిధులు, డీలర్లు, కార్యాలయ సిబ్బంది కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. ఎంపీపీ బెజవాడ రాజేశ్వరికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికాకారులు, తెదేపా కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల కన్వీనర్, వైఎస్ ఎంపీపీ మోహన్‌కు పలువురు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ రౌతు రాజేశ్వరి, మాజీ జడ్పీటీసీ సభ్యులు మంత్రి అప్పలనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షులు సింహాద్రి అప్పలనాయుడికి వైకాపా నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దారు కల్పవల్లికి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవో మీసాల వెంకటరావుకు పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వైకాపా నేతలు, కార్యకర్తలు



మాజీ మంత్రి పడాల అరుణకు శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా కార్యకర్తలు, అభిమానులు



తహసీల్దారుకి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

బాధిత కుటుంబానికి సంతాపం

గొల్లుపాలెం(బొండపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని గొల్లుపాలెం గ్రామ మాజీ తెదేపా అధ్యక్షులు రొంగలి అప్పలనాయుడు(52) అకాల మృతి పార్టీకి తీరని నష్టం అని ఎమ్మెల్యే డా.కేఏ నాయుడు అన్నారు. అప్పలనాయుడు ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహం వద్ద ఎమ్మెల్యే పుష్పగుచ్ఛాలు ఉంచి ఆత్మకు శాంతి కలగాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ, గజపతినగరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింహవర్మ, మండల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణతో పాటు పలువురు పాల్గొని నివాళులు అర్పించారు.

మౌఖిక పరీక్షకు గైర్హాజరు

గంట్యాడ, న్యూస్‌టుడే: అత్యంత వెనుకబడిన వర్గాల వారికి రుణాల మంజూరు కోసం సోమవారం మధ్యాహ్నం నిర్వహించాల్సిన మౌఖిక పరీక్షకు అధికారులు, అభ్యర్థులు హాజరు కాకపోవడం విశేషం. సోమవారం కొత్త సంవత్సర వేడుకల్లో ప్రజలంతా నిమగ్నమై ఉండగా అధికారులు అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన వారికి రుణాల మంజూరు కోసం మౌఖిక పరీక్షలు నిర్వహించేందుకు సమాయత్తమయ్యారు. దీంతో అధికారులు, ఎంపిక కమిటీ సభ్యులు సైతం గైర్హాజరయ్యారు. ఇదిలా ఉండగా 69 మంది రుణాలకు దరఖాస్తు చేసుకోగా కేవలం ఒకేఒక అభ్యర్థి హాజరయ్యారు. అతను కూడా ఎస్.కోట మండల పరిధిలో ఆన్‌లైన్ చేయడంతో సదరు అభ్యర్థిని ఎస్.కోటకు అప్పగించడం జరిగిందని ఎంపీడీవో పీవీ రమణమూర్తి తెలిపారు.

జన్మభూమి గ్రామసభలకు ఏర్పాట్లు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంపీడీవో రమణమూర్తి తెలిపారు. సోమవారం నీలావతి గ్రామంలో పర్యటించిన ఆయన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు పింఛన్ల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమం మంగళవారం జగ్గాజపురం, నీలావతి, రామవరం, రావివలస గ్రామాల్లో జరుగుతుందన్నారు. ప్రజలు సమస్యలు తెలియజేయాలని కోరారు.

గజపతినగరం, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కావడంతో అధికారులు గ్రామాల్లో ఏర్పాట్లను చేస్తున్నారు. మండలంలో ఎం.కొత్తవలస, వేమలి, కెంగువ, ముచ్చర్ల గ్రామాల్లో సభలు నిర్వహించేందుకు గ్రామ కార్యదర్శులు, సర్పంచులు సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం రెండు గ్రామాల్లోను, మధ్యాహ్నం రెండు గ్రామాల్లోను సభలను నిర్వహిస్తారు.

గంట్యాడ, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నాలుగు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పీవీ రమణమూర్తి తెలిపారు. సోమవారం ఆయన గంట్యాడలో విలేకర్లతో మాట్లాడారు. జగ్గాపురం, నీలావతి గ్రామాల్లో తన ఆధ్వర్యంలో, తహసీల్దారు ఆధ్వర్యంలో రామవరం, రావివలస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బొండపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ముద్దూరు గ్రామంలో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్పీడీవో ఎం.ప్రకాశరావు తెలిపారు. అనంతరం బిల్లలవలస, కెరటాం, నెలివాడ గ్రామాల్లో సభలు ఉంటాయన్నారు. ప్రజలు పాల్గొని విజయవంతం చేయడంతో పాటు సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గజపతినగరం, న్యూస్‌టుడే: మంగళవారం నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమాలపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.విమలమ్మ సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జన్మభూమి కార్యక్రమాలతో పాఠశాలకు ముడిపడి ఉన్న విషయాలను తెలియజేశారు. గ్రామసభల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. జన్మభూమిలో ఉపాధ్యాయులు ప్రతిరోజూ పాల్గొనాలన్నారు.

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో కృష్ణవేణి, తహసీల్దారు కల్పవల్లి తెలిపారు. సోమవారం ఈ ఇద్దరు అధికారులు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పలు శాఖల అధికారులను రెండు బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క బృందం రోజుకి రెండు గ్రామల్లో గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సభలను విజయవంతం చేసేందుకు కిందిస్థాయి అధికారులకు సూచలను చేశామన్నారు. విజయరాంపురం, శికారుగంజి, ఎస్.చింతవలస, పి.లింగాలవలసలో మంగళవారం సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల నిరసన

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి ఒకటో తేదీన సెలవును రద్దుచేస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయంపై ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారంతా అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ సభ్యులు బంకపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ ఏటా జనవరి ఒకటో తేదీనా ఆప్షనల్ సెలవు హాలిడేగా ప్రభుత్వం మంజూరు చేసేదని, ప్రస్తుతం రద్దు చేయడంతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు నారాయణరావు, శివవర్మ, రామకృష్ణ, గంగాధర్, వెంకటరమణ పాల్గొన్నారు.



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

గజపతినగరం

గ్యాస్ సమాచారం

గజపతినగరం శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గల గంగచోళ్లపెంట, పాత బగ్గాం, కొత్తబగ్గాం, కొనిశ, చిట్టాయవలస, మెంటాడ, పిట్టాడ, ఆంద్ర, లోతుగెడ్డ గ్రామాల్లో గడిచిన వారం రోజుల్లో ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న వినియోగదారులకు సోమవారం వ్యాన్‌తో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

- గజపతినగరం, న్యూస్‌టుడే

కలెక్టర్ ఆదేశించినా..



టెన్నిస్ వాలీబాల్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భవానీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొటారుబిల్లి కూడలి(గంట్యాడ), న్యూస్‌టుడే: విద్యార్థులకు కేవలం చదువుకోవడం వల్లే వ్యక్తిత్వ వికాసం కలగదు. ఆటపాటలు కూడా అవసరం. అప్పుడే మానసిక వికాసం కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా మైదానాలు ఉన్నా వాటి నిర్వహణ దుర్భరంగా ఉంది. ఇటీవల కాలంలో పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించడం శుభపరిణామం. అయినప్పటికీ వీటి పనులు చురుగ్గా సాగడం లేదు. గంట్యాడ కస్తూర్బా పాఠశాలకు విశాల మైదానం ఉంది. సుమారు 200 మంది విద్యార్థినులు ఆడుకునేందుకు అనువైన వాతావరణం ఉంది. రాళ్లు, కంకర తేలిపోయి అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితిలో ఉంది. చలికాలం కావడంతో రాళ్లపిక్కలు సూదుల్లా గుచ్చుకుంటున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. ఈ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కందివలస భవాని టెన్నిస్ వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైంది. సరైన వసతులు లేకుండానే విద్యార్థులు ప్రతిభ కనబరుస్తుంటే మంచి క్రీడా మైదానం, రన్నింగ్ ట్రాక్ ఉంటే అద్భుతాలు సాధించవచ్చని ఉపాధ్యాయులు విశ్వాసంతో ఉన్నారు. నవంబర్ ఒకటిన మొట్ట మొదటి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఈ పాఠశాలను సందర్శించారు. తక్షణమే క్రీడా మైదానాన్ని చదును చేసి ఆటలాడుకునేందుకు అనువుగా మలచాలని అధికారులను ఆదేశించారు. డ్వామా పీడీ బి.రాజగోపాల్ సైతం ఉపాధిహామీ సిబ్బందిని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది వచ్చి కొలతలు తీసుకొని వెళ్లారని ప్రత్యేకాధికారిణి బలగ జ్యోతి తెలిపారు. నవంబర్ 18న జిల్లా జడ్జి గిరిధర్ పాఠశాలను సందర్శించినప్పుడు కూడా తమకు క్రీడా మైదానం

రాళ్లుతేలిన మైదానంతో విద్యార్థినుల అవస్థలు

మెరుగుపర్చాలని విద్యార్థులు విన్నవించారు. ప్రముఖల దృష్టికి తమ సమస్య వెళ్లడంతో సత్వరం పరిష్కారం అవుతుందని భావించినా నేటికీ ఆ ఆశ తీరలేదు. సౌకర్యాలు కల్పించకపోయినా ఫరవాలేదని, కనీసం చదును చేస్తే చాలంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పనులు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.



క్రీడా మైదానం పరిశీలిస్తున్న కలెక్టర్ వివేక్‌యాదవ్(పాత చిత్రం)

సార్వత్రిక పరీక్షలకు రుసుముల చెల్లింపునకు అవకాశం

గజపతినగరం, న్యూస్‌టుడే: జనవరి 6 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సార్వత్రిక పరీక్షలకు రుసుములు చెల్లించేందుకు అవకాశం ఉందని గజపతినగరం బాలుర ఉన్నత పాఠశాల నిర్వాహకుడు జి.వి.రమణ తెలిపారు. పదోతరగతి విద్యార్థులకు ప్రతి పాఠ్యాంశానికి రూ.100, ఇంటర్మీడియట్‌కు ప్రతి సబ్జెక్టుకు రూ.150 చెల్లించాలని తెలిపారు.

వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాథపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

జన్మభూమి దస్త్రాల పరిశీలన



గత జన్మభూమి దస్త్రాలు పరిశీలిస్తున్న కార్యదర్శులు

బొండపల్లి, న్యూస్‌టుడే: నేటి నుంచి జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి అధికారులు కసరత్తు ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శులు, వీర్వోలు వారివారి కార్యాలయాల్లో కూర్చొని గత జన్మభూమి కార్యక్రమాల్లో వచ్చిన వినతులు, వాటి పరిష్కారాలు, తిరస్కరించిన వినతుల వివరాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సోమవారం ఈనాడులో 'ఈ సారైనా..' అనే కథనానికి ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలో అన్ని మండలాల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. దీంతో మండల స్థాయి అధికారులు సోమవారం నుంచే గ్రామాల వారీగా జన్మభూమి నివేదికలు తయారు చేసే కార్యక్రమంలో పడ్డారు.

కథనానికి స్పందన

సన్యాసేశ్వరునికి ప్రత్యేక పూజలు

సన్యాసయ్యపాలెం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ధర్మవరం పంచాయతీ సన్యాసయ్యపాలెంలో వెలసి ఉన్న సన్యాసేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతాన గోపాలస్వామిగా ప్రసిద్ధి చెందడంతో సోమవారం దూరప్రాంతాల నుంచి భక్తులు వచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటుంటారు. నూతన సంవత్సరం తొలి రోజు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు తరలివచ్చారని ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు సబ్బవరపు త్రినాథ్ తెలిపారు.



క్షీరాభిషేకం చేస్తున్న అర్చకుడు

రోజుకో ఆటపై పోటీ

కొత్తవలస, న్యూస్‌టుడే: 5వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పంచాయతీ, మండలస్థాయిలో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజేతలకు 11వ తేదీన మండలస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు. గ్రామ స్థాయిలో 2న వాలీబాల్, 3న కబడ్డీ, 4న ఖో ఖో, 5న అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తారు. మండలస్థాయిలో 6న కబడ్డీ, 7న 5కె రన్, 8న ఖో ఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ పోటీలు బాలబాలికలకు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చినట్లు కొత్తవలస ఎంపీడీవో పి.నారాయణరావు చెప్పారు.

ఉపాధ్యాయదర్శిని ఆవిష్కరణ

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: యూటీఎఫ్ రూపొందించిన మినీ ఉపాధ్యాయదర్శిని పుస్తకాన్ని సోమవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ చలుమూరి కూర్మారావు ఆవిష్కరించారు. పుస్తక రూపకర్త రెల్లిగైరమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జి.అవతారంని అభినందించారు. అనంతరం నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమ నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన పనులు గురించి సమీక్షించారు. ఉపాధ్యాయుల సౌకర్యార్థం ఎమ్మార్సీలో మోనటరింగు సెల్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎటువంటి సమస్యలు కనిపించినా వెంటనే మోనటరింగు సెల్‌కి చెప్పాలని, అవసరమైన సహకారం పొందాలని ఆయన వివరించారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

అన్నమరాజుపేట, జామి(న్యూస్‌టుడే): మండలంలో అన్నమరాజుపేటలో వెలసి ఉన్న పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. తెల్లారుజాము నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేస్తున్నారు. స్వామివారిని రోజుకో విధంగా అలంకరిస్తున్నారు. సోమవారం ప్రత్యేక అలంకణ చేసి పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ నెల 14 వరకు ధనుర్మాస వేడుకలు, గోదాదేవికి పూజలు జరుగుతాయని అర్చకులు, ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.



వేణుగోపాలస్వామికి పూలతో అలంకరణ

విద్య.. సేవాభావం

సామాజిక కార్యక్రమాల ప్రగతి



పాఠశాలకు బీరువా, సామగ్రి ఏర్పాటు చేస్తున్న ఉపాధ్యాయురాలు కిరణ్మయి

దేవుపల్లి(బొండపల్లి), న్యూస్‌టుడే: ఒకప్పుడు ఆ పాఠశాలలో అందరూ పేద విద్యార్థులే ఉండేవారు. పాఠశాల మురికివాడలో ఉందని చదివేందుకు ఎవరూ వచ్చేవారు కాదు. ఆవరణ చాలా అధ్వానంగా ఉండేది. బోధన చేయడానికి కూడా ఉపాధ్యాయలు నిరాశ పడేవారు. ప్రస్తుతం ఈ పరిస్థితి మారిపోయింది. బొండపల్లి మండలంలోని దేవుపల్లి ఎస్సీకాలనీ-2 ప్రాథమిక పాఠశాలలో చదవుకునేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. ఆ కాలనీ వాసులు కూడా ఆసక్తి చూపేవారు కాదు. ఈ సమయంలో ఇప్పలవలస ప్రాథమికోన్నత పాఠశాల నుంచి దేవుపల్లి వి.కిరణ్మయి బదిలీపై వచ్చారు. పరిస్థితిని చూసి ఎలా బోధన చేయాలా అని తపన పడ్డారు. ప్రత్యేక శ్రద్ధ చూపి సొంత నిధులు వెచ్చించి పాఠశాల రూపురేఖలు మార్చేశారు. ప్రాంగణంలో పచ్చని మొక్కలు నాటించారు. గోడలకు అందమైన చిత్రాలు అమర్చారు. దీంతో కాలనీ వాసులు ఈ పాఠశాలకు పిల్లలను పంపించడానికి సిద్ధం అయ్యారు. ప్రస్తుతం ఇక్కడ 42 మంది విద్యను అభ్యసిస్తున్నారు. కిరణ్మయి మొదటగా తన స్నేహితుడు ఎస్‌బీఐ ఫీల్డ్ అధికారి మనోహర్‌శాస్త్రి ద్వారా పాఠశాలకు ఇనుప బీరువా, కుర్చీలు, బెంచి బల్లలు సమకూర్చారు. మధ్యాహ్నం భోజనం చేయడానికి స్నేహితుడు పి.రమణమూర్తి(సాఫ్ట్‌వేర్ ఇంజినీర్) ద్వారా కంచాలు, గ్లాసులు కొనిపించి పంపిణీ చేయించారు. ఆమె సొంత నిధుల ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో ఆ కాలనీ వాసులు కిరణ్మయిను అభినందిస్తున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలు బడికి వచ్చేలా చేస్తున్నారు. ఆకట్టుకునే విధంగా వివిధ రకాల బొమ్మలు, చిత్రాలు, చరవాణి ద్వారా సామాజిక వీడియో చిత్రాలు వినిపించి వారిని తీర్చుదిద్దుతున్నారు. రేడియో పాఠాల ద్వారా కూడా చైతన్యం తెప్పిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల ద్వారా ఈ పాఠశాలను తీర్చదిద్దడానికి కృషి చేస్తున్నట్లు కిరణ్మయి చెబుతున్నారు.



ప్రజాప్రతినిధుల ద్వారా మొక్కలు నాటిస్తూ..

కురుపాం

ఏటీఎం లేక అవస్థలు

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని ఏటీఎం లేకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో నగదు కావాల్సిన వారు కురుపాం వెళ్లాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. అక్కడ కూడా ఉన్న ఏటీఎం సక్రమంగా సేవలు అందించక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

తోటపల్లి దేవస్థానంలో నేటి పూజలు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రధాన ఆలయంలో ఉదయం 4.30 గంటలకు కవాట ఉద్ఘాటన, ఆరాధన, 6 గంటలకు శాత్తుమొరై, మంగళాశాసనం, బాల భోగం, 6.15 గంటలకు సర్వదర్శనం, నిత్యపూజలు, నిత్యకల్యాణం, మధ్యాహ్నం 12 గంటలకు మహారాజభోగం, 12.30 గంటలకు తలుపులు మూయుట, 3 గంటలకు తలుపులు తీయుట, సర్వదర్శనం, 6 గంటలకు ఆరాధన, 7.30 గంటలకు కవాట బంధనం నిర్వహిస్తారు.

ప్రజాసేవలో ..సాధికార మిత్రలు

అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సాధికార మిత్రల నియామకానికి శ్రీకారం చుట్టింది. స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, చదువుకున్న మహిళలను సాధికారిత మిత్రలుగా నియమిస్తున్నారు. ఒక్కొక్కరికి 35 కుటుంబాల బాధ్యతలను అప్పగించనున్నారు. ఇప్పటికే వెలుగు శాఖ గ్రామాల వారీగా మిత్రల ఎంపిక పూర్తిచేశారు. గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాలపై ఎంపిక చేసిన సాధికార మిత్రలందరికీ విడతలు వారీగా శిక్షణలు సైతం అందజేస్తున్నారు.

- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

- నియోజకవర్గంలో 2,400 మంది ఎంపిక
- 35 కుటుంబాలకు ఒక డ్వాక్రా సభ్యురాలు
- సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కారమే లక్ష్యం



కురుపాం నియోజకవర్గంలోని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల్లో మొత్తం 66,139 కుటుంబాలకు 2,400 మంది సాధికార మిత్రలను నియమించారు. వీరంతా అప్పగించిన ఆయా కుటుంబాలకు సేవలందించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర సర్వేలు తదితర కార్యక్రమాల్లో వీరు బాధ్యత వహిస్తారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణాలు, ఇతర రాయితీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు చేయించడం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగం వంటి అంశాలపైన చైతన్యపర్చడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. మహిళలకు పలు అంశాలపై శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ప్రభుత్వపరంగా ఏ ఒక్క కార్యక్రమం ప్రకటించినా 35 కుటుంబాలకు లబ్ధి చేకూరేలా సాధికార మిత్రలు పనిచేయాల్సి ఉంది.

సమన్వయంతో ముందుకు

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక నుంచి రాయితీ ఫలాల మంజూరు వరకు వీరు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో గ్రామాల్లో కొత్తగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు వీరంతా స్థానిక నాయకులు, ముఖ్యంగా జన్మభూమి కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాల్సిన అవసరముంది. వెలుగు శాఖ వద్ద ఉన్న వివరాల ఆధారంగా అధికారులే మిత్రల ఎంపికను పూర్తిచేయడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు గుర్రుగా ఉన్నట్లు సమాచారం. సాధికార మిత్రలకు ఎలాంటి వేతనాలు లేనప్పటికీ తమకు అనుకూలమైనవారినే నియమించాలని ఒత్తిడి వచ్చినప్పటికీ తలొగ్గకుండా నియమించినట్లు అధికారులు చెబుతున్నారు

నియోజవర్గంలో మొత్తం కుటుంబాలు, ఎంపిక చేసిన మిత్రలు.

మండలం	మొత్తం కుటుంబాలు	మిత్రలు
గుమ్మలక్ష్మీపురం	11,340	431
కురుపాం	11,798	523
గరుగుబిల్లి	15,912	468
కొమరాడ	12,997	470
జియ్యమ్మవలస	14,092	508

నేడు నాలుగు పంచాయతీల్లో జన్మభూమి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలంలోని మంగళవారం నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నాలుగు గ్రామ పంచాయతీల్లో జరగనుందని ఎంపీడీవో ఎస్.డి.శ్యామ్‌సుందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో బృందం ఉదయం చింతలబెలగాం, మధ్యాహ్నం పరజపాడు పంచాయతీల్లో రామమందిరం వద్ద, తహసీల్దారు బృందం ఉదయం పెదమేరంగి, మధ్యాహ్నం కన్నపుదొరవలస గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కొమరాడలో..

కొమరాడ, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులంతా సిద్ధం కావాలని ఎంపీడీవో రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 31 పంచాయతీల్లో తహసీల్దారు, ఎంపీడీవో బృందాలు వీడిపోయి సమావేశాలు నిర్వహిస్తారన్నారు. మంగళవారం సివిని, విక్రాంపురం, గుణానపురం, పరుశురాంపురంలో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

భద్రగిరి(గుమ్మక్ష్మీపురం), న్యూస్‌టుడే: భద్రగిరి ఏపీ ఆర్ బాలుర పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చారు. ఇటీవల ప్రకాశం జిల్లా ఎర్రగుండపాలెంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. వంద మీటర్ల పరుగు, డిస్క్‌త్రో, 4×100 రిలే పరుగులో కామేశ్ ద్వితీయ స్థానం, 4×4 రిలే పరుగులో డానియల్, చంటి, కిరణ్‌సాయి, కామేశ్ తృతీయ స్థానం సాధించి బహుమతులు సొంతం చేసుకున్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ప్రిన్సిపల్ ఎస్‌జేఎస్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు గోవిందరావు, శ్రీకాంత్, ఉపాధ్యాయులు రమణమూర్తి, విశ్వనాథం సోమవారం అభినందనలు తెలిపారు.



క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



ఇటుకల తయారీ యంత్రం ప్రారంభించి పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో

మినీ పరిశ్రమలు నెలకొల్పాలి: పీవో

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మహిళలు స్వయంగా మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పీవో జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఆయన తోటపల్లిలో శివగాయత్రీ మహిళా సంఘం ఏర్పాటు చేసిన ఇటుకలు తయారీ యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం పీవో స్వయంగా యంత్రం ద్వారా ఇటుకలను తయారుచేసి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ తయారు చేసిన ఇటుకలు ఐటీడీఏ కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఇలాంటి పరిశ్రమలు నెలకొల్పిన గిరిజన మహిళలకు ప్రోత్సాహం ఉంటుందన్నారు. అనంతరం వెలుగు సంఘాల మహిళలు పీవోను సన్మానించారు. కార్యక్రమంలో జట్టు సంస్థ ఛైర్మన్ డి.పారినాయుడు, ఎం.ఇందుమతి, రొక్కం సత్యంనాయుడు, కలమటి సీతయ్య, గొల్లు మురళీమోహన్ పాల్గొన్నారు.

దుప్పట్లు వితరణ

రామినాయుడువలస(జియ్యమ్మవలస), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ఏదో ఓ మంచి పనిచేయాలని తలచారు రామినాయుడువలస యువకులు. అనుకున్నదే తడవుగా దుప్పట్లు, రగ్గులు పేదలకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మంచిపని చేయాలన్న సంకల్పంతో చలికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఉన్న పలువురి వృద్ధులకు 25 దుప్పట్లు, రగ్గులను అందజేసినట్లు చెప్పారు.

నీడ కల్పించండి...

సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అత్యవసర సేవలు అందించాల్సిన వాహనాలకు నీడలేకుండా పోయింది. ఏజెన్సీ ముఖద్వారం కావడంతో ఇక్కడి నుంచే గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, కురుపాం మండలాల నుంచి రోగులను ఆసుపత్రికి తరలించేందుకు వాహనాలను పంపిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని అంబులెన్సు, 108 వాహనాన్ని నిలిపి ఉంచేందుకు కనీస సౌకర్యం కల్పించలేదు. ఎండావానల్లో ఆరుబయటే ఉంచుతున్నారు. దీంతో వాహనాలకు తుప్పుపడుతోంది. ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరవుతున్నప్పటికీ వాహనాలకు రక్షణ కల్పించేందుకు షెడ్లు నిర్మించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కురుపాం**





నిరుపయోగంగా సంత షెడ్లు

మండలంలో గిరిశిఖర గ్రామ పంచాయతీ టీకేజమ్ములో గత కొన్నేళ్ల కిందట నిర్మించిన సంత షెడ్లు వినియోగించక పోవడంతో నిరుపయోగంగానే ఉన్నాయి. పదేళ్ల కిందట ఐటీడీఏ, పార్వతీపురం మార్కెట్ యార్డు సంయుక్తంగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేపట్టారు. అంతవరకూ బాగానే ఉన్నా ఆ తర్వాత వాటిని వినియోగించక నిరుపయోగంగానే పడి ఉన్నాయి. దీంతో ఇవి పనికిరాని మొక్కలు, విషసర్పాలకు నిలయాలుగా మారాయి. షెడ్డు నిర్మాణాలు కూడా పూర్తిగా పాడవుతున్నాయి. ఇప్పటికైనా వీటికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, జియ్యమ్మవలస**

రహదారికి మరమ్మతులు చేయాలి

కురుపాం, న్యూస్‌టుడే: తిత్తిరి గ్రామానికి వెళ్లే బీటీ రహదారి మరమ్మతులకు గురైంది. దశాబ్ద కాలం కిందట నిర్మించిన ఈ రహదారి కొండల మీద వరదనీరు దీనిపై ప్రవహించడంతో శిథిలమైంది. సప్పగొత్తిలి కూడలి నుంచి తిత్తిరి వరకు పక్కా రహదారి మంజూరైనప్పటికీ నిధుల కొరత కారణంగా ఆవిరి గ్రామం వరకు నిర్మించి వదిలివేశారు. రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో స్థానికులు ఏటా మట్టిని పోసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకు ంటున్నారు. ఈ రహదారిపై తిత్తిరి పంచాయతీకి చెందిన 15 గిరిజన గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగిస్తున్నారు. రహదారి మరమ్మతులకు గురికావడంతో కొన్నాళ్లుగా ఆర్టీసీ బస్సు సర్వీసును రద్దు చేసింది. అధికారులకు సమస్యను వివరించినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని ఎంపీటీసీ మాజీ సభ్యుడు బిడ్డిక కడాయి అన్నారు.



శిథిలమైన తిత్తిరి రహదారి

వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాథపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35 శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

కురుపాం



పచ్చదనానికి మేము సైతం



మొక్కలు నాటుతున్న యువకులు

బంటువానివలస(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: తోటపల్లి నిర్వాసిత బంటువానివలస యువకులు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర రహదారికి ఇరువైపులా, ప్రభుత్వ పాఠశాల, ఖాళీ స్థలాల్లో వందకుపైగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. యువత శ్రమదానంతో గోతులు తవ్వి వివిధ రకాల నీడనిచ్చే మొక్కలు నాటి పచ్చదనం కాపాడాలని ప్రజలను చైతన్యపరిచారు. యువత సేవాభావంతో చేస్తున్న కార్యక్రమానికి గ్రామపెద్దలు సహకారం అందించారు.

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమిటి, డి.మండ, గాజులగుడ, కన్నాయిగుడ, కుసంగి, వప్పంగి, కొండవాడ, టిక్కబాయి, పూతికవలస, కారివలస, దాదూపురం, కొత్తగుడ, పి.ఆమిటి, జలుబుగుడ, లాడ, సింగారపుపేట, చీడిమానుగుడ, మూలజమ్ము, కురుపాం మండలం మొండెంఖల్లు, గదబవలస, ఊసకొండ, పనసభద్ర, కాగితాడ, జుకిబ్రి, గుజ్జువాయి, ఉదయపురం, జి.శివడ, ఇల్లప్పగొత్తిలి, లంకాజోడు, జియ్యమ్మవలస మండలం చినకుదమ, పెదకుదమ, లక్ష్మీపురం, గరుగుబిల్లి మండలం రావుపల్లి, రావివలస, కొమరాడ మండలం గుణానుపురం, అర్తాంలో మంగళవారం విద్యుత్తు బిల్లులు స్వీకరణకు తమ సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటారని ఆశాఖ సహాయ అకౌంటెంట్ సీతబాబు తెలిపారు.

'అధికారుల తీరు సరికాదు'

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు మండల పరిషత్ అధ్యక్షులను కలసి శుభాకాంక్షలు తెలియజేయాల్సి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని గుమ్మలక్ష్మీపురం ఎంపీపీ తాడంగి సాయమ్మ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం ఎంపీపీ ఛాంబర్‌లో ఉన్నప్పటికీ ఏ శాఖ అధికారులు రాలేదన్నారు. ఉన్నతాధికారులను కలిసేందుకు మండలస్థాయి అధికారులు వెళ్లడం తప్పుకాదని, మండల స్థాయిలో కనీసం తమను కలవకుండానే వెళ్లడం సరికాదన్నారు. ఇదేనా అధికారులు పాటిస్తున్న ప్రొటోకాల్ అని ప్రశ్నించారు.

'హక్కులను కాలరాస్తున్నారు'

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ప్రస్తుత ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల హక్కులు, చట్టాలను కాలరాస్తున్నాయని, ఫలితంగా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీఐటీయూ మండల అధ్యక్షులు కె.గౌరీశ్వరరావు ఆరోపించారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయం ఆవరణలో భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. నానాటికి సిమెంటు, ఇనుము ధరలు పెరిగిపోతుండడంతో కార్మికులకు పని దొరకడంలేదన్నారు. ప్రభుత్వ భవన నిర్మాణాలను స్థానిక కార్మికులకే అప్పగించాలని, కాలపరిమితి లేకుండా బీమా చెల్లించి, పనికి తగిన వేతనం అందజేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి.కృష్ణ, ఎన్.సురేష్ పాల్గొన్నారు.

ఈ ఏడాది మీకు శుభం కలగాలని....

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్సీ శత్రుచర్లను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

చినమేరంగి(జియమ్మవలస), న్యూస్‌టుడే: మండలంలో వేడుకలు అంబరాన్నంటాయి. చినమేరంగి కోటలో ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు నివాసంలో మాజీ ఎమ్మెల్యేలు శత్రుచర్ల చంద్రశేఖర రాజు, ధాత్రాజు కేకును కోసి ఆనందం పంచుకున్నారు. అనంతరం అభిమానులు విజయరామరాజు దంపతులను గజమాలతో సత్కరించారు. కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన అధికారులు, వైకాపా అభిమానుల మధ్య కేకును కోసి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు, అరకు వైకాపా సమన్వయకర్త పరీక్షిత్‌రాజుకు పుష్ప గుచ్ఛాలు అందించారు. వెంకటరాజపురంలో ఎంపీపీ దత్తి కామేశ్వరి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వనజలో భాజపా ఎస్టీమోర్చా జాతీయ కార్యదర్శి నిమ్మక జయరాజుకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు



వెంకటరాజపురంలో అభిమానులు మధ్య కేకును కోస్తున్న ఎంపీపీ కామేశ్వరి

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీలు శత్రుచర్ల విజయరామరాజు, ద్వారపురెడ్డి జగదీశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం చినమేరంగి, పార్వతీపురం తెదేపా పార్టీ కార్యాలయాలకు పెద్దఎత్తున వాహనాల్లో చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలం అంతటా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో యువత అర్ధరాత్రి వరకు గడిపి పాత ఏడాదికి వీడ్కోలు పలికి, కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎంపీడీవో రామారావు, తహసీల్దారు రాజకుమారి, మండల, గ్రామస్థాయి ఉద్యోగులు ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు శనపతి పావనిని కలిసి శభాకాంక్షలు తెలియజేశారు.



కొమరాడలో చిన్నారుల సందడి



ఎంపీపీకి కేక్ తినిపిస్తున్న ఎంపీడీవో

కురుపాం, న్యూస్‌టుడే: కురుపాం మండలంలోని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి యువకులు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆనందంగా గడిపారు. పలు కూడళ్లలో యువకులు కేకులు కోస్తూ, ముగ్గుల పోటీలను నిర్వహించారు. సినీగీతాలకు నృత్యాలు చేశారు. సోమవారం కేంద్ర మాజీ మంత్రి కిశోర్‌దేవ్‌ను కలిసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎ.ఇందిరాకుమారి కేక్‌ను కోసి వేడుకలు నిర్వహించారు.

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మండలంలో వేడుకలు ఆనందంగా జరుపుకొన్నారు ప్రజలు. బాలికలు చూడచక్కని ముగ్గులు వేసి అర్ధరాత్రి 12 గంటల వరకు సమయం వెచ్చించి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాక్షలు తెలియజేసుకున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలువురు అధికారులు ఎంపీపీ గంట ఉషా సరస్వతికి, ఉప ఎంపీపీ డి.ధనుంజయరావుకు శుభాకాంక్షలు తెలిపారు.



గొట్టివలస ఎంపీపీ పాఠశాలలో కేకు కోస్తున్న ప్రధానోపాధ్యాయులు



నవనీతం.. మనోహరం..

ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయంలోని వేణుగోపాలుడికి సోమవారం నవనీతోత్సవం నిర్వహించారు. నవనీత సేవలోని గోపాలుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, సీతానగరం

క్యాలెండర్ ఆవిష్కరణ

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను సోమవారం స్థానిక జీపీ పాఠశాల ఆవరణలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, పి.ప్రసాదరావు, పి.శంకరరావు, ఎం.చలపతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి, పరిష్కారానికి తమవంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు గోవిందరాజు, పూర్ణిమలత, సునీత పాల్గొన్నారు.



క్యాలెండర్ విడుదల చేస్తున్న నాయకులు

జీసీసీ బలోపేతానికి కృషిచేయాలి



ప్రబంధకులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో కలిసికట్టుగా పనిచేసి, జీసీసీ బలోపేతానికి కృషిచేయాలని గుమ్మలక్ష్మీపురం జీసీసీ బ్రాంచి ప్రబంధకులు వెంకట రమణ అన్నారు. సోమవారం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అనంతరం సేల్స్‌మేన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలకు మెరుగైన సేవలందించాలని, డిపోల నిర్వహణలో సమయపాలన పాటించి, లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామస్థాయిలో అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసినట్లయితే గిరిజనులకు వ్యయప్రయాసలు తప్పడంతో పాటు జీసీసీ నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అకౌంటెంట్ రాము, సూపరింటెండెంట్ బలరామ రాజు పాల్గొన్నారు.

మనసు దోచుకునేలా...

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రావివలసకు చెందిన చిత్రకారుడు రుగడ శ్రీనివాసరావు పార్వతీపురం ఐటీడీఏ పీవో చిత్రాన్ని స్వయంగా వేసి సోమవారం పీవో లక్ష్మీశకు కొత్త సంవత్సరం సందర్భంగా బహుమతిగా అందించారు. పీవో స్పందిస్తూ చిత్రకారుడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రపటాన్ని తన వద్ద భద్రంగా ఉంచుకుంటానని ఆయన ఆనందపడినట్లు శ్రీనివాసరావు తెలిపారు.



చిత్రపటాన్ని పీవో లక్ష్మీశకు అందిస్తున్న చిత్రకారుడు శ్రీనివాస్

నెల్లిమర్ల

వాహన చోదకులపై కేసుల నమోదు

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం జాతీయరహదారిపై ఆదివారం రాత్రి పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో ఆరుగురు వాహనచోదకుల్ని పట్టుకున్నట్లు ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి. మద్యం సేవించి వాహనాలు నడుతున్న వీరిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

కూరగాయల ధరలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మార్కెట్‌లో సోమవారం కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.ల్లో): వంగ 25, టమోట 28, పొడవు చిక్కుడు 25, పొట్టిచిక్కుడు 28, దొండ 25, బీర 28, ముల్లంగి 32, క్యాబేజి 15, కాకర 40, క్యారెట్ 68, ఉల్లి 35, బంగాళాదుంపలు 15, పచ్చిమిర్చి 72, బెండ 30, క్యాప్సికం 32.

రహదారులు ఛిద్రం.. అడుగుకో గండం

శివారు గ్రామాల ప్రజలకు నరకయాతన

డెంకాడ మండలంలో గ్రామీణ రహదారులు నిర్వహణ కొరవడి అధ్వానంగా మారాయి. ప్రధానంగా శివారు గ్రామాలకు ఉన్న రహదారులు ఛిద్రమయ్యాయి. చాలా కాలంగా అభివృద్ధి పనులకు నోచుకోకపోవడంతో రూపురేఖలు కోల్పాయాయి. చొల్లంగిపేట పంచాయతీ పరిధిలో ద్వారపురెడ్డిపాలెం, నగరపుపేట, గొల్లపేట, యాతపేట గ్రామాలకు ఉన్న రహదారులది ఇదే పరిస్థితి. ఇవి బాగా దెబ్బతిని రాళ్లు తేలిపోయి ఉన్నాయి. ఈ మార్గాల్లో రాకపోకలు సాగించాంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నడిచి వెళ్లాలన్నా నరకయాతన పడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా స్పందించి గ్రామీణ రహదారులకు మరమ్మతులు చేపట్టడమే కాకుండా తారురోడ్లుగా అభివృద్ధి చేయాలని ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, డెంకాడ



నగరపుపేట వద్ద అధ్వానంగా ఉన్న రహదారి



నిర్వహణ పనులకు నోచుకోని డి.ఆర్.పాలెం రహదారి



రాళ్లుతేలి పోయి ఉన్న గొల్లపేట రహదారి

అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



బాధితులకు దుస్తులను అందజేస్తున్న వైకాపా నేత సురేష్‌బాబు

నెల్లిమర్ల; న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని థామస్‌పేటలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వైకాపా నియోజకవర్గ బాధ్యుడు పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. సోమవారం బాధితులను ఆయన పరామర్శించి దుస్తులు, దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ కాలిపోయిన 11 పూరిళ్ల పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. నెల్లిమర్ల జ్యూట్‌మిల్లు యాజమాన్యంతో మాట్లాడి ఇంటిపైకప్పునకు సిమెంట్ రేకులు, ప్రతి ఇంటికీ వెయ్యి ఇటుకలు అందజేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జానా ప్రసాద్, భాస్కరరావు, రాము, అప్పలనారాయణ, జగన్నాథం, పి.రాము తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పనులను అడ్డుకోవడం తగదు'

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని సీపీఎం మండల నాయకుడు కిల్లంపల్లి రామారావు అన్నారు. సోమవారం ఉన్నత పాఠశాలను సందర్శించి, అభివృద్ధి పనులు ఎందుకు నిలుపుదల చేశారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమే బడిరుణం తీర్చుకుందామని ప్రచారం చేస్తోందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థులు పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి పనులు నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ పాఠశాలలో అభివృద్ధి పనులను నిర్వహిస్తున్న దాతలపై కొంతమంది వ్యక్తులు స్థానిక నాయకులకు చెప్పి పనులు నిలుపుదల చేయడం తగదన్నారు.. వెంటనే పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

తెరపై ఈనాడు

- నెల్లిమర్ల- సాయిసుభద్ర: ఎంసీఏ... మిడిల్ క్లాస్ అబ్బాయ్, శ్రీనివాస: 2 కంట్రీస్
- పూసపాటిరేగ- సాయికృష్ణ: 2 కంట్రీస్
- భోగాపురం- గోపాలకృష్ణ: 2 కంట్రీస్

ఘనంగా విద్యా దినోత్సవం

డెంకాడ, న్యూస్‌టుడే: మండలంలోని పెదతాడివాడ పంచాయతీ దయాల్ నగర్‌లో ఉన్న దయాల్ బాగ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో సోమవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థ ఇన్‌చార్జి ఎం.ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా అధ్యాపకుడు పి.మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక విద్య, వివిధ మతాల తులనాత్మక బోధనతో ధార్మిక, మానసిక వికాసంతో సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దడమే సంస్థ ధ్యేమమన్నారు. ఈసందర్భంగా డ్రెస్ డిజైనింగ్, టైలరింగ్, బ్లాక్ ప్రింటింగ్ విద్యార్థులకు ముగ్గుల పోటీలు, మోటార్ వెహికల్ మెకానిక్ విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



రంగవల్లుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ఫ్లడ్‌లైట్ల వెలుతురులో క్రీడాపోటీలు

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మేజర్‌పంచాయతీలో ఆదివారం రాత్రి ఫ్లడ్‌లైట్ల వెలుతురులో క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగాయి. ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల పోటీలను భోగాపురం యూత్ నిర్వహించింది. రాత్రి 9గంటల నుంచి 11గంటల వరకు వాలీబాల్ పోటీలు హోరాహోరిగా జరిగాయి. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు మ్యాచ్‌లను కింగ్స్ గెలవగా, మరో రెండు మ్యాచ్‌లో లైన్స్ గెలిచి సమానంగా నిలిచింది. అనంతరం షటిల్ పోటీల్లో సూపర్ సీనియర్స్‌లో రెండు విభాగాలుగా ఏడు రౌండ్ల మ్యాచ్‌లు జరిగాయి. ఎ-విభాగం మూడు పాయింట్లు గెలవగా, బి-విభాగం నాలుగు పాయింట్లతో గెలుపొందింది. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం జరిగింది.



భోగాపురం మైదానంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ప్రాజెక్టు ఎంపిక

జరజాపుపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జరజాపుపేట ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు టి. రాజేష్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. రాధాకృష్ణ సోమవారం తెలిపారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన 45వ జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్, గణిత ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. అందుకుగాను 2017-18 ఏడాదికి సంబంధించిన ఉపాధ్యాయుల కేటగిరిలో తమ ప్రాజెక్టును నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. ఈ సందర్భంగా రాజేష్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



ఉపాధ్యాయుడు రాజేష్‌కు జ్ఞాపికను అందిస్తున్న అధికారులు

బొప్పడాం విద్యార్థుల ప్రతిభ

బొప్పడాం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలో బొప్పడాం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు కె.రాజేశ్వరరావు తెలిపారు.. సోమవారం పాఠశాలలో విద్యార్థులకు జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో తమ విద్యార్థులు రూపొందించిన స్వచ్ఛ రైల్వే ప్రాజెక్టు ప్రథమబహుమతి పొందిందని చెప్పారు. ఇందుకు గానూ భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అజ్జాడ నరేష్‌కు జిల్లా విద్యాశాఖాధికారి నాగమణి ధ్రువపత్రాన్ని అందజేశారని చెప్పారు. ప్రథమస్థానం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయుడిని ఆయన అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వరరావు

జన్మభూమిలో ఉపాధ్యాయుల భాగస్వామ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నారాయణరావు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: 'జన్మభూమి- మావూరు' కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని ఎంపీడీవో ఎంఎల్ నారాయణరావు అన్నారు. సోమవారం మండలపరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండల విద్యాధికారి ప్రకాశరావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంపీడీవో నారాయణరావు మాట్లాడుతూ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. జన్మభూమి లక్ష్యాలను తెలియజేసేలా ప్రజలకు అవగాన కల్పించాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరించి మరుగుదొడ్ల నిర్మాణాల వేగవంతానికి సహకరించాలని ఆయన కోరారు.

గ్రామ సభలు విజయవంతం చేయండి

భోగాపురం, న్యూస్‌టుడే: భోగాపురం మండలంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని ఎంపీడీవో పద్మజ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దారు ఆధ్వర్యంలో రెండు బృందాలుగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. తొలిరోజు 2న తూడెం, కవులవాడ, చెరుకుపల్లి, చేపలకంచేరు పంచాయితీల్లో జన్మభూమి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈనెల 3న రాజాపులోవ, లింగాలవలస, గూడెపువలస, ఎ.రావివలసల్లో గ్రామసభలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేకాధికారి కనకరాజు పాల్గొంటారని చెప్పారు.

వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాథపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

గ్యాస్ సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్లలోని గాయిత్రి గ్యాస్ ఏజెన్సీలో ముందురోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వినియోగదారులకు మరుసటి రోజు సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్ ధర రూ.746, వాణిజ్యపరమైన సిలెండర్ ధర రూ.1316 మాత్రమే వినియోగదారులు చెల్లించాలని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగలోని గాయత్రీ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం కోనాడ, నడిపల్లి, కొప్పెర్ల, మచ్చవానిపాలెం, గొల్లపేట, పేరాపురం, కొండగుడ్డి, తులసిదిబ్బ, గొడిగుడ్డి, పోరాం, చోడమ్మఅగ్రహారం, గైతులచోడవరం, కనిమెట్ట, గుండపురెడ్డిపాలెం, కామవరం, కనిమెల్ల, అల్లాడపాలెం, కందివలస, లంకలపల్లిపాలెం, గోవిందపురం గ్రామాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు ఏజెన్సీ ప్రతినిధి తెలిపారు.

నెల్లిమర్ల

నూతన సంవత్సర సంబరాలు



అంతా సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే నారాయణస్వామినాయుడుకు కేక్ తినిపిస్తున్న నాయకులు

చల్లవానితోట (పూసపాటిరేగ), న్యూస్‌టుడే: కొత్త ఏడాదిలో నెల్లిమర్ల నియోజకవర్గమంతా సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు ఆకాంక్షించారు. పూసపాటిరేగ మండలంలో స్వగ్రామమైన చల్లవానితోటలో రైసుమిల్లు వద్ద నూతన సంవత్సర వేడుకలను ఆయన జిల్లా తెదేపా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడుతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అందులోభాగంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే నారాయణస్వామినాయుడుకు నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భోగాపురం ఎంపీపీ కర్రోతు బంగార్రాజు భారీ కేకును తెచ్చి ఆయనతో కోయించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు హాజరయ్యారు. ఏఎంసీ ఛైర్మన్ కర్రోతు సత్యనారాయణ, సీహెచ్‌సీ ఛైర్మన్ పతివాడ తమ్మినాయుడు, తెదేపా జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, నెల్లిమర్ల మండల తెదేపా అధ్యక్షుడు గేదెల రాజారావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



ఆదర్శపాఠశాలలో విద్యార్థినుల నృత్యాభినయం

భోగాపురం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సీహెచ్.సంధ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముందుగా ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు కలసి కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థినులు వేసిన రంగవల్లులు చూడముచ్చట గొల్పాయి. ఎస్ఎంసీ ఛైర్మన్ కె. అనూరాధ, వైఎస్ ప్రిన్సిపల్ లోకలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డీలర్లలంతా ఆనందంగా విధులు నిర్వహించాలి



కేక్ కోస్తున్న తహసీల్దార్ చిన్నారావు తదితరులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో మండలంలో డీలర్లలంతా ఆనందంగా విధులు నిర్వహించాలని తహసీల్దార్ కె చిన్నారావు అన్నారు. సోమవారం కార్యాలయంలో నూతన సంవత్సర కేకును ఆయన కోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూసి మంచి గుర్తింపు తీసుకొనిరావాలని కోరారు. అనంతరం ఆయన్ను జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు సముద్రపు రామారావు, డీలర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, ఆర్ఐ కె.సురేష్‌కుమార్, డీలర్లు పాల్గొన్నారు.



పోలిపల్లిలో కేక్‌ను కోస్తున్న ఎంపీపీ బంగార్రాజు

పోలిపల్లి(భోగాపురం), న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పోలిపల్లి గ్రామంలో ఎంపీపీ కర్రోతు బంగార్రాజు ఇంటికి మండల నాయకులు, అధికారులు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రాజకీయ రంగంలో మరింత ఎదగాలంటూ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కర్రోతు సత్యానారాయణ గృహానికి అధికారులు, నాయకులు వెళ్లి ఆయనకు శుభాకంక్షలు తెలియజేశారు.

● భోగాపురం మండలంలో జడ్పీటీసీ సభ్యురాలు పడాల రాజేశ్వరిని నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భోగాపురంలో వైకాపా జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు ఇంటికి పెద్దసంఖ్యలో నాయకులు చేరుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పాడపేటలో వైకాపా మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యానారాయణరెడ్డిని పార్టీ నాయకులు శుభకామనలు తెలియజేశారు.

గ్రామగ్రామాన వేడుకలు

అక్కివరం/మోపాడ(డెంకాడ), న్యూస్‌టుడే: డెంకాడ మండలంలో గ్రామగ్రామాన నూతన సంవత్సర వేడుకలతో సందడి నెలకొంది. నెల్లిమర్ల మాజీ శాసనసభ్యుడు బడుకొండ అప్పలనాయుడు స్వగ్రామమైన మోపాడలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలు, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఎమ్మెల్యే కేకును కోశారు. అక్కివరంలో ఎంపీపీ కంది చంద్రశేఖర్, ఆకులపేటలో జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణలకు ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు పి.రామకృష్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారిణి సత్యవాణి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

పోలీస్ బెటాలియన్‌లో...

చింతలవలస ఐదో పోలీస్ బెటాలియన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పి.మోహన్ ప్రసాద్ కేకును కోసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కమాండెంట్‌కు బెటాలియన్ ఉన్నతాధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటిని పూర్తిచేయడంలో సిబ్బంది కృషిని గుర్తుచేశారు. కొత్త సంవత్సరంలో కూడా మరింత అభివృద్ధికి కృషి, పట్టుదల అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి అదనపు కమాండెంట్ సత్యనారాయణ, సహాయ కమాండెంట్లు ప్రభాకరరావు, తిరుమలరావు, ఆర్ఐలు, యూనిట్ ఆసుపత్రి సిబ్బంది, తెలుగు, ఆంగ్ల మాధ్యమం పాఠశాలల ఉపాధ్యాయులు, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.



బెటాలియన్ కమాండెంట్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు



మోపాడలో నూతన సంవత్సరం కేకును కోస్తున్న మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు

అందరూ సంతోషంగా ఉండాలి



ఎంపీపీ వనజాక్షికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీడీవో తదితరులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో మండల ప్రజలు, ఉద్యోగులు సంతోషంగా ఉండాలని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఆమెకు అధికారులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలు శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, అభిమానులు, శ్రేయోబిలాషులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాపోటీలకు ఆహ్వానం

భోగాపురం, న్యూస్‌టుడే: మండలస్థాయిల క్రీడాపోటీలకు ఔత్సాహికుల వివరాలు నమోదు చేసుకుంటున్నామని ఎంపీడీవో పద్మజ తెలిపారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఆటల పోటీల్లో అన్ని పంచాయితీల నుంచి క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఈనెల 6వ తేదీన కబడ్డీ, 7న 5కె పరుగు, 8న ఖోఖో, 9న వాలీబాల్, 10న అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలుంటాయని వివరించారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 4వ తేదీ సాయంత్రం 5గంటల్లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఎ.ఎస్.ఆర్.నగర్(డెంకాడ), న్యూస్‌టుడే: మండలంలోని పెదతాడివాడ కూడలి వద్ద ఎ.ఎస్.ఆర్.నగర్‌లో వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఏడుకొండల సదన్ వద్ద సంఘ నిర్వాహకులు కేకు కోసి వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా చిన్నారుల నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం మహిళలకు రంగవల్లులు, ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు పెదతాడివాడ సర్పంచి, ఎమ్పీటీసీ సభ్యుల ప్రతినిధులు కరుమజ్జి త్రినాధరావు, గాదిపల్లి రమేష్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు పి.సూర్యనారాయణ, కార్యదర్శి విశ్వనాధం, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతా శివోహం..

కుమిలి (పూసపాటిరేగ), న్యూస్‌టుడే: నూతన ఆంగ్ల సంవత్సరాదితో పాటు సోమవారం కలిసి రావడంతో శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మండలంలోని కుమిలిలో ఉన్న పురాతన ఉమారామ లింగేశ్వరాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వేకువజాము నుంచే తరలివచ్చిన భక్తులతో ప్రధాన అర్చకులు రామలింగాలు స్వామి పూజలు చేయించారు. శివునికి పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించారు. పూసపాటిరేగ శివాలయంలోనూ భక్తుల రద్దీ కనిపించింది. కోనాడ పురాతన శివాలయం కూడా శివనామస్మరణతో మార్మోగింది. చోడమ్మ అగ్రహారం సమీపాన ఉన్న శివాలయంలో అభిషేకాలు చేసేందుకు భక్తులు వరుస కట్టారు. అల్లాడపాలెం, గోవిందపురం శివాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.



అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకుడు

రహదారి పక్కన చెత్త.. చెత్త

చల్లవానితోట(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని చల్లవానితోట రహదారి పక్కన వ్యర్థాలను పారబోయడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. అక్కడ మామిడితోటలో కంకర తవ్వకాలతో పెద్ద గొయ్యి ఏర్పడింది. అందులో వ్యర్థాలను తెచ్చి పడేస్తున్నారు. వాటిని కుక్కలు పీక్కి తింటున్నాయి. దీంతో స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ చెత్తను తొలగించి పరిసరాలను బాగుచేసేందుక చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

పార్వతీపురం

రంగవల్లుల పోటీలు

గాదెలవలస(సీతానగరం), న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా గాదెలవలసలో సోమవారం రంగవల్లుల పోటీలను నిర్వహించారు. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో వలంటీర్లతో పాటు స్థానిక మహిళలు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బి. అప్పలనాయుడు న్యాయనిర్ణేతగా వ్యవహ రించారు. కార్యక్రమంలో అధికారి సత్యనారాయణ, కళాశాల అధ్యాపక బృందం, వలంటీర్లు పాల్గొన్నారు.

పోలీసుల బందోబస్తు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురం పరిసరాలు, గ్రామాల్లో నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీఐ రాంబాబు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి గ్రామీణ ఎస్ఐ జ్ఞానప్రసాదు బృందం పరిసర కాలనీలు, పంచాయతీ కేంద్రాల్లో పర్యటించి శాంతిభద్రలకు సహకరించారు.

రా..రమ్మని...

వాడవాడలా నూతనోత్సాహం వెల్లివిరిసింది.. పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు నియోజకవర్గ ప్రజలు. ఆదివారం అర్ధరాత్రి చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఆటపాటలతో సందడి చేస్తూ.. బాణసంచా వెలుగుల నడుమ 2018ని ఆహ్వానించారు.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికల వద్ద కేకులు కోసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం ఉదయం నుంచి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, నాయకుల ఇళ్ల వద్ద శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారితో సందడి వాతావరణం నెలకొంది.

– న్యూస్‌టుడే, నియోజకవర్గ బృందం



బలిజిపేటలో ఆనంద వెలుగులు



బలిజిపేట మండలం తుమరాడలో యువోత్సాహం...

2018కి ఘనంగా స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలు



సీతానగరం మండలంలో..

సీతానగరం మండలంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మండల స్థాయి అధికారులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కార్యాలయంలో ఉపాధ్యక్షుడు బోను సత్యనారాయణ చేతుల మీదుగా కేకు కోశారు. జడ్పీటీసీ సభ్యురాలు తెంటు సావిత్రికి ఎంపీడీవో పార్వతీశ్వరరావు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఆనందంగా సాగాలి: ఎమ్మెల్సీ



నూతన సంవత్సరం కొంగొత్తగా సాగాలని, పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరు నూతన సంవత్సరం సందర్భంగా కంకణబద్ధులు కావాలని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురం పార్టీ కార్యాలయంలో ఆయనను కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, అధికారులు, అనధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం

అందరూ బాగుండాలి : ఎమ్మెల్యే



నియోజకవర్గ ప్రజందరికీ కొత్త సంవత్సరం బాగుండాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేను అభినందించిన వారిలో ఎంపీపీ హరిప్రియ, ప్రాంతీయాసుపత్రి ఛైర్మన్ మోహనరావు, బలిజిపేట, సీతానగరం ఎంపీపీలు, ప్రజాప్రతినిధులున్నారు.

ముగ్గులతో ఆహ్వానించి



బలిజిపేట మండలంలోని కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికారు. అన్ని గ్రామాల్లోని గృహాల ముందు మహిళలు ముగ్గులు వేసి 2018కి స్వాగతం పలికారు. గ్రామాల్లో రాత్రి 12 గంటల సమయంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులుకోసి యువత, పెద్దలు, మహిళలు వేర్వేరుగా సంబరాలు నిర్వహించారు.

- న్యూస్‌టుడే, బలిజిపేట



పార్వతీపురం పట్టణ పరిసరాలు, గ్రామాల్లో 2018కి ఆదివారం అర్ధరాత్రి ఘన స్వాగతం పలికారు. పట్టణంలో వైకేఎం, వసుంధరా, బాలజీనగర్‌లో విద్యార్థినులు రంగవల్లులు వేశారు. వేడుకల్లో భాగంగా వెంకంపేట, నర్సిపురాల్లో యువతులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి నిర్వాహకులు బహుమతులు అందించారు.

- పార్వతీపురం గ్రామీణం

అభివృద్ధి పథాన నడిపిద్దాం: పుర అధ్యక్షురాలు



పార్వతీపురం పురపాలక సంఘ అధ్యక్షురాలు ద్వారపురెడ్డి శ్రీదేవిని కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది, తెదేపా నాయకులు అభినందించారు. పార్వతీపురాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిఒక్కరు సహకరించాల్సిందిగా కోరారు. ఉద్యోగులు కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి, పాలకవర్గానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పుర ఉపాధ్యక్షుడు బెలగాం జయప్రకాశ్ నారాయణను పలువురు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

- న్యూస్‌టుడే, బెలగాం

ఆశీస్సులతో...

బలిజిపేట మండలం పలు గ్రామాల్లో వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం 12 గంటలు దాటిన తరువాత నుంచి యువకులంతా వీధుల్లో తిరుగుతూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట గ్రామీణం





తెదేపా నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు ముద్రించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జగదీష్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పురపాలక అధ్యక్షురాలు, కౌన్సిలు సభ్యులు, అధికారులు ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- న్యూస్‌టుడే, బెలగాం

పార్వతీపురం ఎంపీపీ హరిప్రియా ధాట్రాజ్‌ను ఆమె స్వగృహంలో మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అభినందించారు. గ్రామాల ప్రజప్రతినిధులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.



తగ్గిన భక్తుల తాకిడి

బలిజిపేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, స్వామివారికి విశేష అలంకరణలు, ప్రత్యేక వేడుకలు నిర్వహించవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన మండలి రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు ముందస్తు సమాచారాన్ని అందజేసింది. దీంతో అన్ని ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిలిచిపోయాయి. సందర్శనకు మాత్రమే అర్చకులు, ధర్మకర్తలు సోమవారం ఆలయాలు తెరిచి ఉంచారు. దీంతో బలిజిపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సంచారం కనిపించలేదు.



భక్తులు రానందున వెలవెలబోయిన బలిజిపేట వెంకటేశ్వరస్వామి ఆలయం

వివరాలతో హాజరుకావాలి

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు గ్రామసభలకు పాఠశాలల హెచ్‌ఎంలు పూర్తి వివరాలతో హాజరుకావాలని మండల విద్యాశాఖాధికారిణి సూరిదేవుడు కోరారు. మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం పాఠశాలల హెచ్‌ఎంలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలకు ఆయా పాఠశాలల పరిధిలో ప్రధానోపాధ్యాయులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పట్టణంలో సినిమాలు: సౌందర్య: హలో, పద్మశ్రీ: కంట్రీస్, వేంకటేశ్వర కళామందిర్: ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి)

- న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

నవనీతం.. మనోహరం..

ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా సీతానగరం వేణుగోపాల స్వామి ఆలయంలోని వేణుగోపాలుడికి సోమవారం నవనీతోత్సవం నిర్వహించారు. నవనీత సేవలోని గోపాలుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోవింద మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, సీతానగరం



పార్వతీపురం

నేటి నుంచి జన్మభూమి సభలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని 26 పంచాయతీల్లో తహసీల్దారు అజురఫీజాన్, ఎంపీడీవో కృష్ణారావు నేతృత్వంలో రెండు బృందాలుగా అధికారులు మంగళవారం నుంచి జన్మభూమి కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. 2న అడ్డాపుశీల, గోపాలపురాల్లో జన్మభూమి కార్యక్రమం మొదలవుతుంది. 3న బుదురువాడ, గోచెక్క, డోకిశీల, తాళ్లబురిడి, 4న చినబొండపల్లి, ఎల్‌ఎన్‌పురం, ఎమ్మార్‌నగరం, వెంకంపేట. 5న క్రిష్ణపల్లి, పెదమరికి, 6న గంగాపురం, కవిటిభద్ర, ములగల్లో సభలు జరుగుతాయి. 7న సంగంవలస, పుట్టూరు. 8న పెదబొండపల్లి, సూడిగాం. 9న జమదాల, జమ్మిడివలస, బందలుప్పి, పులిగుమ్మి, 10న నర్సిపురం, 11న వీఆర్‌పేట, బాలగుడబల్లో గ్రామసభలు నిర్వహిస్తారు.

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని తుమరాడ, బర్లి, మిర్తివలస, వెంగాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరగనున్నాయని ఎంపీడీవో కె.ఎన్నేరురాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు గ్రామసభలకు హాజరై వివిధ సమస్యలపై వినతులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి ఎం.రాజు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

జోష్...

కల్లెం వేసినా పారిన మద్యం

● పండ్లు, పూలు, బొకేల వ్యాపారాల జోరు ● కిటకిటలాడిన హోటళ్లు

కొత్త ఏడాది ప్రధానంగా వ్యాపారుల్లో జోష్ నింపింది. నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ, పాత సంవత్సరానికి వీడ్కోలు పలికే సంబరాలు సందడిగా నిర్వహించారు... ముఖ్యంగా మద్యం ఏరులై పారింది. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ చేపట్టి యువత జోరుకు కళ్లెం వేయాలని ప్రణాళికలు రచించింది. అయినా పార్వతీపురం డివిజన్ పరిధిలో మద్యం అమ్మకాలు మాత్రం 50 శాతం మేర పెరిగాయి. కొన్ని వ్యాపారాలు మంచి ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. నియోజకవర్గంలో హోటళ్లు, మద్యం, పూలు, కేకులు, మిఠాయిల వ్యాపారాలు బాగా సాగాయి.

- న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

రూ.30 లక్షలు తాగేశారు..



నియోజకవర్గంలో కొత్త ఏడాదిలో మద్య విక్రయాలు జోరుగా సాగాయి. ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మందుబాబులు డిసెంబరు 31 ఒక్కరోజే రూ.30 లక్షల మద్యాన్ని తాగేశారు. ప్రమాదాల నివారణలో భాగంగా పోలీసులు డ్రంకన్ అండ్ డ్రైవ్ విస్తృతంగా చేపట్టారు. అయినా మద్యం విక్రయాలు 50శాతం పెరిగాయి. 2016 డిసెంబరు 31న రూ.16లక్షల విక్రయాలు జరగ్గా, ఈసారి ఆదాయం రూ.30 లక్షలకు చేరింది. పోలీసుల ఆంక్షలు లేకుంటే మరింతగా విక్రయాలు జరిగి ఉండేవి.

గ్రీటింగులకు తగ్గిన డిమాండు



నియోజకవర్గంలో గత మూడేళ్ల చూస్తే గ్రీటింగ్ కార్డులకు మంచి ఆదరణ ఉండేది. దాదాపు అందరి వద్ద స్మార్ట్ ఫోన్లు ఉండటంతో వాట్సాప్‌ల రాజ్యం నడుస్తోంది. దీంతో గ్రీటింగులకు డిమాండు తగ్గింది. ఒకప్పుడు నూతన ఏడాది వేడుకల్లో వీటి స్థానం 80 శాతం ఉండేది. ఈసారి మాత్రం 30 శాతంలోపే. నియోజకవర్గంలో చిన్నా పెద్ద దుకాణాలు వందవరకు ఉండేవి. ఈ ఏడాది మాత్రం 30 వరకు మాత్రమే కన్పించాయి. రూ.లక్షల్లో జరిగే వ్యాపారం రూ.వేలల్లోకి పడిపోయింది.

మూడు పువ్వులు...ఆరు పండ్లు..



నూతన సంవత్సరం అంటే ముందుగుర్తొచ్చేది బొకేలు, పూల వ్యాపారమే. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళ్లే వారంతా బొకేలు, పూలు, పండ్లు పట్టుకొని వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఏడాదంతా వ్యాపారం ఎలా ఉన్నా నూతన సంవత్సర వేడుకలకు మాత్రం వీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు పండ్లుగా సాగింది. నియోజకవర్గంలో ఒక్కరోజే సుమారుగా రూ.1.5 లక్షల మేర వ్యాపారం జరిగినట్లు అంచనా.

నోరూరించే మిఠాయి...



ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకల్లో మిఠాయిలు, కేకుల వ్యాపారం భారీగానే జరిగింది. ప్రధాన కూడళ్ల వద్ద, ఇళ్లల్లోనూ వేడుకలు జరిగాయి. ఇందుకోసం కేకులను ఎక్కువగా వినియోగించారు. ప్రముఖులకు, అధికారులకు మిఠాయిలు, కేకులు అందించి శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆసక్తి చూపడంతో వ్యాపారులకు బాగా కలిసి వచ్చింది. నియోజకవర్గంలో రూ.2లక్షల వరకు మిఠాయిలు, కేకుల వ్యాపారం సాగింది.

ఆహా... బిర్యానీ, మాంసం...



నియోజకవర్గ వ్యాప్తంగా హోటళ్లు అన్నీ ప్రజలతో కళకళలాడాయి. మధ్యాహ్నం నుంచే మాంసప్రియులు మంచి హోటళ్ల బాట పట్టారు. ఆదివారం కావడంతో మాంసం విక్రయాలకు డిమాండు కనిపించింది. ఎక్కువ మంది ఇంటి వంటకంటే హోటళ్లలో బిర్యానీలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఒక్కరోజు సుమారు రూ.3.20 లక్షల వ్యాపారం జరిగినట్లు అంచనా. నియోజకవర్గంలో చిన్నా పెద్దా హోటళ్లు 20వరకు ఉన్నాయి. అన్నిచోట్లా రద్దీ కన్పించింది.

మురిపించిన ముగ్గులు..



వాకిట్లో ముగ్గులు వేయడం తగ్గినా... నూతన సంవత్సరం సందర్భంగా మాత్రం ప్రతి ఇంటి ముందు రంగవల్లికలు దర్శనమివ్వాల్సిందే. అందులో తగ్గలేదు మహిళలు. ప్రత్యేకంగా రంగులు కొనుగోలు చేసి ఆకర్షణీయంగా ఇళ్ల ముందు ముగ్గులు వేశారు. తమ నైపుణ్యాలతో ముగ్గులతో మురిపించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు నాలుగు కాసులు చేరాయి. దీంతో రూ.లక్షల్లోనే సాగింది.

మంచి పనుల్లోనే దైవత్వం

బెలగాం, న్యూస్‌టుడే: మనం చేసే మంచి పనుల్లోనే దైవత్వం ఉందని పురపాలక అధ్యక్షురాలు డి.శ్రీదేవి అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా 12వ వార్డులోని న్యూ లైఫ్ చర్చిలో మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనుషుల్లో ప్రేమ, సేవాభావం బాల్యం నుంచి అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్ త్రిమూర్తి, సుదీర్ చంద్ర, మహిళలు, బాలబాలికలు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆ కుటుంబానికి కొత్త ఏడాది తొలిరోజే పెద్ద కష్టం పలుకరించింది. శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలం విక్రంపురానికి చెందిన లక్కోజి బ్రహ్మం(60) గుండెపోటుతో సోమవారం పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రిలో కన్నుమూశాడు. కుటుంబీకులు అందించిన వివరాల ప్రకారం... బ్రహ్మం ఆదివారం రాత్రి వరకు బాగానే ఉన్నాడు. ఉదయం టీ తాగిన తర్వాత ఒక్కసారిగా ఆరోగ్య పరిస్థితి మారడంతో ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. ఇంటి పెద్ద దిక్కు అందనంత దూరం వెళ్లిపోవడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ప్రతిభ చూపారు... ప్రశంసలందుకున్నారు



ప్రతిభ చూపిన యువకులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు కరాటే సెల్ఫ్ డిఫెన్సు టెక్నిక్స్‌లో ప్రతిభ చూపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన యువ మహోత్సవంలో వ్యక్తిగత ప్రదర్శనలో జి.ఉమామహేశ్వరరావు ప్రథమ స్థానంలో నిలిచాడు. కె.నరేష్, వి.అప్పారావు, వి.మధు, ఎస్.కామేశ్వరరావు ద్వితీయ స్థానాల్లో నిలిచి కలెక్టరు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. సీనియర్ గురువు గోపాల్‌ను జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి, ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు సన్మానించారు.

విశ్రాంత ఉద్యోగి సేవలే..

మండలంలోని నర్సిపురంలో పూర్తిస్థాయి వైద్యుడులేక విశ్రాంతి ఉద్యోగి స్వామినాయుడు సేవలే తప్పనిసరవుతున్నాయి. నర్సిపురం పెద్దగ్రామం. ఇక్కడ పశువులు, మేకలు, గొర్రెలు రెండు వేలకు పైగా ఉన్నాయి. ఆసుపత్రికి పక్కా భవనముంది. ఇక్కడ వైద్యాధికారికి జియ్యమ్మవలస పశువుల ఆసుపత్రి బాధ్యతలు అదనంగా అప్పగించారు. ఈదశలో వెంకంపేటకు చెందిన జేడీ స్వామినాయుడు మూగజీవాలకు చికిత్సలు అందిస్తున్నారు. పూర్తిస్థాయిలో ఆసుపత్రి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పశుపోషకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం



వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాధపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాధపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

జానుమల్లువలస(సీతానగరం), న్యూస్‌టుడే: మొక్కలను పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని జానుమల్లువలస సాగునీటి సంఘ అధ్యక్షుడు సింహాచలం అన్నారు. సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వలంటీర్లు గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సింహాచలం వలంటీర్లతో పాటు స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారి రామకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడాలి



మాట్లాడుతున్న అధ్యక్షుడు సత్యనారాయణ

బలిజిపేట, న్యూస్‌టుడే: సమాజంలో ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాటానికి కార్మికులంతా ముందుకు రావాలని మండల సీఐటీయూ అధ్యక్షుడు పైల సత్యనారాయణ కోరారు. బలిజిపేట సిటు కార్యాలయంలో సోమవారం సంఘ నాయకుడు యమ్మల మన్మథరావు అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వయసు తో సంబంధం లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి ప్రభుత్వం వృద్ధాప్య పింఛను మంజూరుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సుబ్బారావు, అన్ని గ్రామాల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సాలూరు

తెరపై ఈనాడు

శ్రీరామ: ఎంసీఏ, లక్ష్మి: ఒక్క క్షణం, శ్రీలక్ష్మి: 2 కంట్రీస్ వెంకటేశ్వర డీలక్స్: హలో

ఎమ్మెల్సీ/ ఎమ్మెల్యే డైరీ

- శాసనమండలి సభ్యురాలు మంగళవారం సాలూరులో ప్రజలకు అందుబాటులో ఉంటారు..
- ఎమ్మెల్యే రాజన్నదొర మంగళవారం సాలూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మక్కువలో మంగళవారం విద్యుత్తు బిల్లులు వసూలు చేసే సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు స్వీకరించే బిల్లు కలెక్టర్ మంగళవారం దుర్గసాగరం గ్రామంలోని విద్యుత్తు వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.



చీరలు పంపిణీ చేస్తున్న ప్రసంగీకులు సువార్తరావు

పేదలకు సాయమందించడంలోనే సంతృప్తి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పేదలకు సాయమందించడంలోనే నిజమైన ఆత్మసంతృప్తి ఉంటుందని బేతేల్ చర్చి ముఖ్య ప్రసంగీకులు జి.సువార్తరావు అన్నారు. సోమవారం మండలంలోని సారిక గ్రామంలో బేతెల్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పేదలకు సాయమందిస్తూ ప్రతియేటా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 93 మందికి దుప్పట్లు, స్టీల్ కారియర్లు, చీరలు పంపిణీ చేశారు ప్రముఖ ప్రసంగీకులు జి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని మెంటాడ గ్రామస్థులకు మెంటాడ లక్ష్మీనారాయణ హెచ్‌పీ గ్యాస్ గ్రామీణ విత్రక్ ద్వారా సోమవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు. ఈ గ్యాస్ ఏజెన్సీ నుంచి ఏదైనా సమాచారం, గ్యాస్ బుకింగ్ తదితర విషయాలకు ఫోన్ నంబర్ల 08965 286866, 7286916108ను సంప్రదించగలరు. గత నెల 29 నుంచి ఈ నెల ఒకటి వరకూ గ్యాస్ కోసం అన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకున్న మండలంలోని పిట్టాడ, ఆగూరు, చింతలవలస, జి.టి.పేట, గుర్ల, వాణిజ, పణుకువానివలస, కొత్తపిట్టాడ, రావివలస, వంకసోమిద, జగన్నాథపురం, ఆంద్ర, లోతుగెడ్డ తదితర గ్రామాల వారికి గజపతినగరం శ్రీ శ్రీనివాసా గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు. గ్యాస్ ఏజెన్సీ నుంచి ఏదైనా సమాచారం కోసం ఫోన్ నంబర్లు 08965 285288, 9347055802కు, గ్యాస్ బుకింగ్ కోసం ప్రత్యేక నంబరు 9666023456కు ఫోన్ చేయాలని నిర్వాహకులు చెప్పారు.

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు శ్రీనివాసగ్యాస్ ఏజెన్సీలో గతనెల 26 వరకు గ్యాస్ నెంబరు నమోదు చేయించుకున్న సాలూరు పట్టణ వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయనున్నట్లుగా గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

★ ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్‌కోసం 9848824365 నెంబరుకు ఫోన్ చేయాలని, గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నెంబరు 08964 242280 లో సంప్రదించాలని సూచించారు.

వివాహితపై హత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణం జగన్నాథపురంలోని వివాహితపై హత్యాయత్న సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి భార్యాభర్తల తగాదాలు ఈ ఘటనకు దారితీసింది. ప్రాంతీయ ఆసుపత్రి ఔట్‌పోస్టు హెచ్‌సీ ఎన్.భాస్కరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథపురంలోని గాసీవీధిలో నివసిస్తున్న దంపతులు పరిమిక భీమ, సుభద్ర మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భర్తకు వివాహేతర సంబంధంపై ఇరువురు గొడవలు పడుతున్నారు. సోమవారం రాత్రి ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఇదే విషయంపై ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో వంట చేస్తున్న ఆమెపై భర్త దగ్గరలో ఉన్న పెట్రోలు విసరగా గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆమెను ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. శరీరంలో 35శాతం కాలినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఘటనపై విచారణ చేస్తామని హెచ్‌సీ తెలిపారు.

ఆశల ఊసులే పలకరించగా....

- ఇళ్ల ముందర రంగవల్లుల శోభ
- వాడవాడలా నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

కొత్త ఏడాదితో సందడే సందడి

ఎంపీపీకి శుభాకాంక్షలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండల పరిషత్తు అధ్యక్షురాలు బోను ఈశ్వరమ్మను మామిడిపల్లిలోని ఆమె స్వగృహంలో పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వైద్యాధికారులు, ఇతర శాఖల అధికారులు ఆమెకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రగతికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని కోరారు.



గ్రామాల నుంచి పట్టణానికి వచ్చి...

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పార్టీనాయకులు గ్రామాల నుంచి బయలుదేరి వచ్చి సాలూరులోని నియోజకవర్గ నేతలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే రాజన్నదొరను, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణిలతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్‌లను ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులు కలిసి నాయకులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరూ బాగుండాలి



మక్కువ, న్యూస్‌టుడే: మండలంలోని ప్రజలందరూ బాగుండాలని ఎంపీపీ పెంట ఉమా అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీపీతో పాటు, మండల జన్మభూమి కమిటీ అధ్యక్షులు పెంట తిరుపతిరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా కేకు కోసి 2018 సంవత్సరానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆహ్వానం పలికారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని తెలిపారు. పలు కార్యాలయంలో కూడా కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరాల్లో ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు.

నలుమూలల నుంచి రాక..



మెంటాడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి ఇంటి ముంగిట గృహిణులు 2017 సంవవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులతో వేసిన ముగ్గులు పలువుర్ని విశేషంగా అకట్టుకున్నాయి. తెదేపా నాయకులు నూతన సంవత్సర వేడుకలను ప్రస్తుత తెదేపా మండల అధ్యక్షులు, ఉప ఎంపీపీ అయిన చలుమూరి వెంకటరావు ఇంటివద్ద జరుపుకొన్నారు. మాజీ ఎంపీపీ చలుమూరి అప్పలనాయుడు, ఉప ఎంపీపీ వెంకటరావులు ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మండల నలుమూలలనుంచి ఆ పార్టీ నాయకులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు మండల నేతలకు తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎస్.సింహచలం, ఆ పార్టీ మండల కన్వీనర్ రెడ్డి సన్యాసినాయుడుతోపాటు మండలానికి చెందిన వైకాపా ముఖ్యనేతలంతా కలిసి సాలూరు వెళ్లి ఎమ్మెల్యే పి.రాజన్నదొరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో జి.వెంకటరావు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఎంపీడీవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు ఎర్రినాయుడుకు, మండల వనరుల కేంద్రాల్లో ఎంఈవో పరమేశ్వరరావుకి ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగులంతా తరలిరాగ..



పాచిపెంట/కొటికిపెంట, న్యూస్‌టుడే: మండలంలో ప్రజాప్రతినిధుల ఇళ్లవద్ద సోమవారం పండుగ వాతావరణం నెలకొంది. సాలూరు ఏఎంసీ అధ్యక్షుడు పి.ఈశ్వరరావుకు పాచిపెంటలో ఆయన ఇంటివద్ద మార్కెట్ కమిటీ కార్యదర్శి రామరాములు, ఉద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్‌కోశారు. మండల తెదేపాఅధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబుకు పార్టీనాయకలు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొటికిపెంట గ్రామంలో ఎంపీపీ ఇజ్జాడ సింహాచలమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు సలాధి అనూరాధ ఇరువురికి ఎంపీడీపీవో పిఎస్.శ్రీనువాసరావు,కార్యాలయ ఉద్యోగులు, గ్రామ కార్యదర్శులు, పలుశాఖల అధికారులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పురవీధుల్లో చిన్నారులు నూతన సంవత్సర గ్రీటింగ్‌లు పట్టుకుని స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు

మిఠాయిలు పంచుకుంటూ....

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలో ఆంగ్ల సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ, మిఠాయిలు పంచుకున్నారు.





సంతోషం ఉప్పొంగగా...నృత్యాలతో స్వాగతం...

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణంలో నూతన ఆంగ్ల సంవత్సరానికి ఆహ్వానం పలుకుతు పలుచోట్ల వేడుకలు నిర్వహించారు. స్థానిక దాసరవీధి సీతరామ ధర్మశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళలకు, చిన్న పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. యువకులు, పిల్లలు పలు సినిమా గీతాలకు ఉత్సాహంగా డాన్స్ చేశారు. రవ్వాశ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో రోటరీక్లబ్ అధ్యక్షుడు కల్యాణ చక్రవర్తి కేకుకోశారు. అనంతరం వచ్చిన ఆహూతులు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తు పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ... సంబరాలు నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు ఇండిపూరి వెంకటేశ్వరరావు, గోపి, అన్నంరాజు గుప్త తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య ధర్మశాలలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు కేకుకోసి ఉత్సవాలు నిర్వహించారు. పలువీధులలో పలువురు ఒక్కచోటకు చేరి విందుభోజనాలు, ఆట, పాటలతో ఉత్సహంగా వేడుకలు జరుపుకొన్నారు.



సాలూరు



ఏటీఎం ప్రారంభం

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఆసుపత్రి రోడ్డులో మరో ఏటీఎంను ఎస్‌బీఐ చీఫ్ ప్రబంధకులు సి.వి.శంకర్ సోమవారం ప్రారంభించారు. బొబ్బిలి పట్టణంలోని ఇంతవరకు ఏడు కేంద్రాలు ఉన్నాయి. వినియోగదారుల సౌకర్యార్థం మరో కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రబంధకులు అప్పారావు, పి.శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

రెండు లారీలు ఢీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: స్థానిక పారిశ్రామికవాడ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవరు ఎ.గోపి గాయపడ్డాడు. పారిశ్రామికవాడ రోడ్డు నుంచి పేపరు రోల్స్‌తో వస్తున్న లారీని రామభద్రపురం వైపు నుంచి వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో రోల్స్‌లారీ బోల్తాపడింది. డ్రైవరు ఎ.గోపి తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ అమ్మినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


వంతెన నిర్మాణ ప్రదేశంలో జేసీబితో తొలగిస్తున్న ఇసుకమేటలు

పోతులగెడ్డ వంతెన పనులు పునఃప్రారంభం

కర్రివలస(పాచిపెంట), న్యూస్‌టుడే: మండలంలోని కర్రివలస గ్రామ సమీప పోతులగెడ్డ కొండవాగు వద్ద నూతన వంతెన పనులు పునఃప్రారంభమయ్యాయి. రెండు రోజులుగా వంతెన నిర్మిత ప్రదేశంలో జేసీబీ సాయతో ఇసుకమేటల తొలగింపు పనులు చేపడుతున్నారు. పోతుల గెడ్డ కొండవాగుపై గత ఏడాది నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అదే ఏడాది జూన్ 6న రాష్ట్ర భూగర్భగనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు భూమిపూజ చేసిన సంగతి తెలిసిందే. ఆరునెలలుగా వంతెన పనులు జరగకపోవడంతో దీని పూర్తిపై మండల వాసుల నుంచి అనుమానాలు వ్యక్తమయ్యాయి. వర్షాలు కారణంగా వంతెన పనులు నిలిపివేసినట్లు అప్పట్లో భవనాల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఆరు నెలలుగా పనులు నిలిపివేతతో మండల వాసుల్లో సందిగ్ధం వీడలేదు..గత నెలలో వంతెన నిర్మాణ పనులకు సామగ్రిని సిద్ధం చేసిన గుత్తేదారు రెండు రోజులుగా పనులు ప్రారంభించడంతో సందేహాలు తీరినట్లు అయ్యింది. త్వరితగతిన వంతెన పనులు పూర్తి చేయాలని మండల వాసులు కోరారు.

జన్మభూమి అంశాలవారీగా విజయవంతం చేయాలి


ఉద్యోగులతో మాట్లాడుతున్న పురపాలకసంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు

సాలూరు, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని ప్రాధాన్యాంశాల వారీగా విజయవంతం చేయాలని పురపాకలసంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు సూచించారు. సోమవారం పురపాలకసంఘ ఉద్యోగులుతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహణపై ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జన్మభూమి కార్యక్రమం అనంతరం వినతులు ఆన్‌లైన్‌చేయడం, పలు వివరాలు అప్‌లోడ్ చేసేవిషయమై చర్చించారు. పలుఅంశాలపై సమీక్షించారు.

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా జన్మభూమి-మావూరు కార్యక్రమం మంగళవారం నుంచి జరగనుంది. మండలంలో ఎంపీడీఓ, తహసీల్దార్ బృందాలు వేర్వేరుగా ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఒక్కోరోజు రెండు బృందాలు, రెండేసి గ్రామాల్లో పర్యటించి జన్మభూమి గ్రామసభలు చేపడతాయి. మంగళవారం పారన్నవలస, పురోహితునివలసలలోనూ, బుధవారం మరిపల్లి, అన్నంరాజువలస, నెలపర్తి, జీగిరాంలలోనూ, గురువారం పెదబోరబంద, మామిడిపల్లి, కరాసువలసలలోనూ, శుక్రవారం కూర్మరాజుపేట, కొత్తవలస, నార్లవలస, పెదపదం గ్రామాలలోనూ, శనివారం తోణాం, పట్టుచెన్నూరు, పగులుచెన్నూరులకు సంబంధించి తోణాంలోనూ, కొదమ పంచాయతీకి సంబంధించి మోనంగి లోనూ, కందులపదం, ఆదివారం కరడవలస, జిల్లేడవలసలలోనూ, సోమవారం గంజాయిభద్ర(కొఠియా గ్రామాలకు సంబంధించి), మంగళవారం మావుడి, కొట్టుపరువులతో పాటు కురుకుట్టి, సంపంగిపాడు, డెన్సరాయిలకు సంబంధించి కురుకుట్టిలోనూ, చివరగా బుధవారం పదో తేదీన శివరాంపురం, తుండ గ్రామాలలో గ్రామసభలు చేపడతారు.

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి-మాఊరు మొదటి రోజు కార్యక్రమం నాలుగు గ్రామాల్లో జరుగుతుందని తహసీల్దారు ఆర్.ఎర్నినాయుడు చెప్పారు. తహసీల్దారు బృందం కుంటినవలస, పెదచామలాపల్లి గ్రామాల్లోని, ఎంపీడీవో బృందం ఆంద్ర, లోతుగెడ్డ గ్రామాల్లో పై కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి ఈనెల 11వ తేది వరకు ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పిఎస్.శ్రీనువాసరావు తెలిపారు. మండలంలో అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి గ్రామసభలు నిర్వహిస్తారు. ఒక బృందానికి ఎంపీడీవో, వేరొక బృందానికి తహసీల్దారు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం పి.కోనవలస, పనుకువలస గ్రామాల్లో ఎంపీడీవో బృందం, కర్రివలసలో తహసీల్దార్ బృందం గ్రామ సభలు నిర్వహిస్తారని తెలిపారు.

రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

సాలూరు, న్యూస్‌టుడే: ప్రాణాపాయస్థితిలో ఉన్నవారిని రక్షించేందుకు అవసరమైన రక్తం ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జాతీయ సేవాపథకం సమన్వయకర్త తిరుపతిరావు అన్నారు. సాలూరు పట్టణం బంగారమ్మపేటలో జాతీయసేవాపథకం కార్యక్రమంలో భాగంగా సదస్సు నిర్వహించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు ప్రసవ సమయంలో రక్తం అవసరమవుతుందని, వారికి అవసరమైన రక్తం ఇచ్చినపుడు బిడ్డ, తల్లి ప్రాణాలు కాపాడినవారవుతారని అన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించినపుడు రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. దోమలనివారణ అంశమై వివరించారు. బొడ్డవలసలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాతీయ సేవాపథకం రెండో యునిట్ సమన్వయకర్త మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉన్నత శిఖరాలకు...

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతోనే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జి.సుందర రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.శంకరరావు అన్నారు. సోమవారం మండలంలోని కూర్మరాజుపేట గ్రామంలో కళాశాల ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు, క్రీడల్లో రాణించాలని సూచించారు. ఇందుకు ప్రభుత్వమే కాకుండా, ప్రైవేటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థలు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయన్నారు. గత నెల 26 నుంచి సోమవారం వరకూ జరిగిన ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, కబడ్డీ, ఖోఖో, మ్యూజికల్ ఛైర్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఓ ఆర్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలో ప్రతిభ

పాచిపెంట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బాలభారతం చిత్రలేఖనం పోటీలో మండలంలోని పి.కోనవలస గిరిజన బాలురు గురుకుల పాఠశాల విద్యార్థి జి.మురళి ఈ ఏడాది వరుసగా రెండు పర్యాయాలు నగదు బహుమతులు సాధించారు. విద్యార్థి మాటల్లో .. మండలం లోని పి.కోనవలస గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాను. బాలభారతం రాష్ట్రస్థాయిలో ఈఏడాది ఆగస్టు నెలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో తృతీయ స్థానం సాధించాను. తాజాగా ఈనెలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో సీనియర్ విభాగంలో ప్రథమస్థానం సాధించడం పట్ల ఆనందంగా ఉంది.


జి.మురళి

చెరకు రైతుల అవస్థలు


అలజంగి(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అలజంగి వద్ద ఏర్పాటు చేసిన చెరకు తూనిక కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సేదతీరడానికి కూడా ఎలాంటి షెడ్లు నిర్మించలేదు. పశువులకు తాగడానికి నీరు అందుబాటులో లేదు. దీంతో ఎండలోనే ఉంటున్నాయని రైతులు అంటున్నారు. లచ్చయ్యపేట చక్కెర కార్మాగారానికి చెరకు తరలించడానికి ఇక్కడ తూనిక కేంద్రం ఏర్పాటు చేశారు.

సాహిత్య పురస్కారం అందజేత

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న పెంటకోట లక్ష్మీనరసింహానికి విశాఖ జిల్లా భీమునిపట్నంనకు చెందిన రెయ్యి వీరస్వామి జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం లభించింది. గత నెల 31న భీమునిపట్నంలోని ఎన్‌జీవో హోమ్‌లో జరిగిన కవితల పోటీల్లో లక్ష్మీనరసింహం రచించిన 'నా ఆశల జవసత్వాలు' అనే శీర్షికన రచించిన కవితకు ఈ జాతీయ స్థాయి పురస్కారం లభించింది. ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని పురస్కార వ్యవస్థాపకులు ఆర్.ఆదినారాయణ, రాష్ట్ర సాహితీ శ్రవంతి కార్యదర్శి చీకటి దివాకర్, డాక్టర్ మాటూరి శ్రీనివాసరావుగారి చేతుల మీదుగా పురష్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. లక్ష్మీనరసింహానికి జాతీయ స్థాయిలో పురస్కారం లభించడంపట్ల మెంటాడ పీహెచ్‌సీ సిబ్బంది ఆయనను అభినందించారు.


రెయ్యి వీరస్వామి సాహిత్య పురస్కారం అందుకుంటున్న లక్ష్మీనరసింహం

బోరుబావి మరమ్మతులు చేయించాలి



ప్రశ్న: మక్కువ మండలం కాశీపట్నం పంచాయతీ పాపయ్యవలస గ్రామంలోని బోరుబావి మరమ్మతులకు గురైంది. బోరుబావి పనిచేస్తున్నప్పటికీ పైభాగంలో బోల్టులు ఊడిపోవడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నాము. సమస్య పరిష్కరించాలి.

–బలరాం, పాపయ్యవలస

సమాధానం: సమస్య ఇప్పటివరకు నా దృష్టికి రాలేదు. సమస్యను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాను.

–కె.నారాయణ, సర్పంచి

చెత్తను తొలగించాలి

ప్రశ్న: మక్కువ మండలం శంబర జిల్లాపరిషత్తు పాఠశాల ఆవరణలో క్రీడా మైదానం కోసం కంకరు పోసి అర్ధంతరంగా వదిలేశారు. దీంతో ఆటలు ఆడుకునేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. పెద్దపెద్ద రాళ్లు ఉండడంతో నడిచేందుకే ఇబ్బందులు పడుతున్నాం. **–విద్యార్థులు, శంబర**

సమాధానం: నడిచేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

– అధికారి, మక్కువ





- మక్కువ, న్యూస్‌టుడే
8008574362
9951999923
మక్కువ, మెంటాడ
8008786820

విజయనగరం

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్ : ప్రాజెక్ట్ జెడ్, ● శ్రీకృష్ణ : జ్యూమంజి వెల్కమ్ టు ద జంగిల్, ● లీలామహల్ : మిడిల్ క్లాస్ అబ్బాయి, ● హిమగిరి : ఒక్క క్షణం, ● సప్తగిరి : 2 కౌంట్రీస్ ● న్యూపూర్ణ : హలో!, ● ఆదిత్య : జవాన్

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

రెండు లారీలు ఢీ

బొబ్బిలి, న్యూస్‌టుడే: స్థానిక పారిశ్రామికవాడ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవరు ఎ.గోపి గాయపడ్డాడు. పారిశ్రామికవాడ రోడ్డు నుంచి పేపరు రోల్స్‌తో వస్తున్న లారీని రామభద్రపురం వైపు నుంచి వస్తున్న మరో లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో రోల్స్‌లారీ బోల్తాపడింది. డ్రైవరు ఎ.గోపి తీవ్రంగా గాయపడ్డాడు. 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

గ్యాస్ సమాచారం

● సాయిగ్యాస్, ఎన్.వి.ఆర్ గ్యాస్, ఎన్.సి.ఎస్. గ్యాస్, సీతారాం గ్యాస్, శ్రీరామ మారుతీ గ్యాస్ ఏజెన్సీల్లో 01వ తేదీలో బుకింగ్ చేసిన వారికి మంగళవారం సరఫరా చేస్తారు.● బిల్లుపై ఉన్న ధరకు అధికంగా చెల్లించరాదని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ● ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర రూ. 746, కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1316.

–న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

కూరగాయల ధరలు

సోమవారం రైతుబజార్లలో కూరగాయల ధరల వివరాలు (కిలో రూ.లలో).

● వంకాయలు: (రవివంగ): 32, ● వంకాయలు: (తెల్లవి): 32, ● టమాటా: (దేశవాళి): 12, ● బెండ: 36, ● కాకర: 25, ● బీర: 38, ● క్యాబేజీ: 20, ● పొడవుచిక్కుడు: 30, ● క్యారెట్: 44, ● దొండ: 26, ● బీట్‌రూట్: 32, ● ఉల్లి: 39, ● బంగాళదుంపలు: 8, ● అల్లం: 35, ● పర్చిమిర్చి: 38, ● వెల్లుల్లి: 38, ● గోరుచిక్కుడు: 23, ● క్యాప్సికమ్: 40, ● పొటల్సు: 50..

–న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

పైడితల్లి దర్శనం

● ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ.● 5.45 గంటలకు శాశ్వత నిత్య పూజలు.● ఉదయం 6 గంటలకు విశిష్ట కుంకుమార్చన పూజలు. ● 7 గంటల నుంచి అంతరాలయ దర్శనం, గోత్రనామార్చన సేవలు. ●ఉదయం 8 గంటల నుంచి శ్రీచక్రపూజలు. ● ఉదయం నుంచి రాత్రి వరకు(వనంగుడిలో) అద్దాల మండపం దర్శనం. ● ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు పంచ హారతులు.

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్

బస్సుల వేళలు

● హైదరాబాద్ - 16.15, ● విజయవాడ - 6.15, 7.15, 8.30, 9.00, 10.15, 11.15, 17.00, 18.00, 19.15, 19.50, 20.45, 22.00, 24.00. ● రాజమండ్రి - 11.50, ● రామచంద్రాపురం - 12.30 ● జైపూర్ - 6.45, 8.30, 2.30 ● నవరంగపూర్ - 5.00, 6.00 ● ఇంద్రావతి - 10.15, 21.30 ● సునాబెడ - 7.45 ● రాయగడ - 9.00, 16.45 ● బైలడిల్లా - 19.00 ● గుణుపూర్ - ఉదయం 5.30 ● భీమవరం (వయా పాలకొల్లు) - రాత్రి 7.00.

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్



మాట్లాడుతున్న ఎంఈఓ రాజు

జన్మభూమిలో భాగస్వాములు కావాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతీ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమాన్ని పండగవాతావరణంలో నిర్వహించాలని ఎంఈఓ రాజు పిలుపునిచ్చారు. సోమవారం మండల విద్యాశాధికారి కార్యాలయంలో విజయనగరం పట్టణం, గ్రామీణం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. గడిచిన మూడేళ్లలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే రెండేళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాలపై ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గ్రామస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలన్నారు.

కోటి ఆశల ఏడాది కొత్తగా వచ్చిందోచ్...!

● ఇళ్ల ముందు రంగవల్లుల సందడి

● వాడవాడలా శుభాకాంక్షల జోరు ● సేవా కార్యక్రమాలు ఏర్పాటు

రంగవల్లులతో స్వాగతం



రంగులు దిద్దిన ముగ్గు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉడాకాలనీలో ప్రజలు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వీధుల్లో ప్రతి ఇంటి ముంగిట వివిధ రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకట్టుకుంటున్నాయి.



సుఖశాంతులతో ముందుకు సాగాలి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వాజీకేబుల్ ఎండీ గణపతినీడి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం శ్రీనివాసరావుకు వాజీకేబుల్ ఆపరేటర్లు, మిత్రులు, బంధువులు, పురప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, ప్రజలు ఏ పనితలపెట్టినా విజయం పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మోదీపాలనతో మేలు

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పార్టీ రాష్ట్ర నాయకులు పాకలపాటి సన్యాసిరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి కేక్‌కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సన్యాసిరాజు మాట్లాడుతూ నూతన ఏడాది ప్రజలు అంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనలో ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, పార్టీ నాయకులు అశోక్, అచ్చిరెడ్డి, కృష్ణమూర్తి, రేణూసింగ్, శాంతి, సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

రక్తదాన శిబిరం

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి రక్తనిధి వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలను జ్ఞాపికలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు ఆర్.శంకర్‌రెడ్డి, సామాజిక కార్యకర్త అబ్దుల్ రవూఫ్, జాతీయ అవార్డు గ్రహీత బి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పెద్ద ఎత్తున హాజరు...



విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జడ్పీ అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి కుటుంబ సమేతంగా నూతన సంవత్సర వేడుకలను చేసుకున్నారు. వేదమంత్రాల నడుమ ఆమె తన తల్లి హైమావతి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు. శుభాకాంక్షలు తెలియజేసేందుకు అధికారులు, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జడ్పీ సీఈఓ వి.వెంకటేశ్వరరావు, ఉప సీఈఓ రాజ్‌కుమార్, పర్యవేక్షకురాలు రమాదేవి హాజరయ్యారు. డీఈఓ జి.నాగమణి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చారు.

రాహుల్ నాయకత్వంలో పార్టీ మరింత ముందుకు...

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో రాహుల్ యువ నాయకత్వంలో పార్టీకి మంచి రోజులు రానున్నాయని డీసీసీ జిల్లా అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు తెలిపారు. సోమవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేంద్ర పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు కేకు కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలను పంచిపెట్టుకున్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డిల నాయకత్వంలో పార్టీ ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలకు పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుందని తెలిపారు. జిల్లా, మండల నాయకులు బొంగ భానుమూర్తి, డోల శ్రీనివాసరావు, షేక్ కలీల్, ఎస్.శ్రీనివాసరావు, పతివాడ రాజు, ఎస్.జగన్, ఎల్.సూరిప్పారావు, ఆవాల నారాయణమూర్తి, చంద్రశేఖరలు పాల్గొన్నారు.



విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ కస్పా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే మీసాల గీత, ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణలను సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కస్పా ఉన్నత పాఠశాల తెలుగు గ్రేడ్-1 పండిత్ జనార్దనరావు ఉయ్యలవాడ నర్సింహారెడ్డి వేషధారణలో నూతన ఏడాదిలో సందడి చేశారు. ఆ పాత్రలోనే ఆయన ప్రజాప్రతినిధులు, అధికారులకు, విద్యార్థులకు నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు.



విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పోలీసు శిక్షణ కేంద్రం(పీటీసీ)లో నూతన సంవత్సర ఆగమనాన్ని వేడుకగా నిర్వహించారు. అభ్యర్థుల కోలాహలం మధ్య కేక్ చేసి శుభాకాంక్షలు చెప్పగా, సోమవారం ఉదయం పీటీసీ అధికారులు, ఉద్యోగులు కేక్ కటింగ్ చేశారు. ప్రిన్సిపల్ రాజా శిఖామణి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పలు విభాగాల డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

వ్యవసాయం అభివృద్ధి చెందాలి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని నూతన సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలు జిల్లా అభివృద్ధి కోసం ఆలోచించాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు బాబ్జీ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భీశెట్టిని అభినందించడానికి వచ్చిన రైతు నేతలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని చూపించాలని, వ్యవసాయంలో సంక్షోభం కారణంగా రైతు కుటుంబాలు గ్రామాలను వదిలి ఉపాధి కోసం వలసలకు పోతున్నాయని, ఇది జిల్లా ప్రజలకు ఎంతో బాధాకరమైన విషయమని అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు, వ్యవసాయ రంగంపై దృష్టి సారించాలని ఆయన కోరారు.



వైకాపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని వైకాపా రాష్ట్ర నాయకుడు బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. సోమవారం ఆయన నివాసంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సత్తిబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పైడితల్లి అమ్మవారి దేవస్థానం అర్చకులు మంత్రాలు చదివి సత్తిబాబుకు ఆశీర్వదించారు. దేవాదాయశాఖ ఈఓ అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. పార్టీశ్రేణులు పుష్పగుచ్ఛాలు, పండ్లు, మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరభద్రస్వామి నివాసంలో నాయకులు, కార్యకర్తలు నడుమ భారీ కేక్‌ను కోశారు. వైకాపా కార్యాలయంలో మజ్జి శ్రీనివాసరావు కేక్‌ను కోశారు.

విజయనగరం

వ్యాపారి వితరణ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణానికి చెందిన వ్యాపారి మండపాటి వర్మరాజు తన స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రేమ సమాజంలో వృద్ధులకు వితరణ చేశారు. రూ. 5వేలు ఖర్చు చేసి దుప్పట్లు, పండ్లు, రొట్టెలు, ఆహార పదార్థాలను అందజేశారు.



నూతన ఏడాదిలో పట్టణం అభివృద్ధి పథంలో పయనించాలి

- ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఛైర్మన్ రామకృష్ణ

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో 2018వ సంవత్సరంలో మరింత అభివృద్ధి జరగాలని ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అభిలషించారు. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆయన నివాసానికి కమిషనరు వి.రవీంద్ర, సహాయక కమిషనరు కె.కనకమహాలక్ష్మిలు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు, గృహనిర్మాణ శాఖ, ఏపీటిడ్కో అధికారులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రసాదుల రామకృష్ణ దంపతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషిచేస్తామన్నారు. పందుల నిర్మూలనకు షూటర్స్‌ను ఎస్పీ ఇస్తామన్నారన్నారు. ఇటీవల 106 మంది పోలీసు సిబ్బంది వచ్చారని, కొందరిని ఇందుకు పంపిస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్టు ఛైర్మన్ స్పష్టం చేశారు.

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ 13వ వార్డులో చంద్రన్న సంక్రాంతి కానుకలు అధ్యక్షుడు ప్రసాదుల రామకృష్ణ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ ఏటా క్రమం తీప్పకుండా చంద్రన్న సంక్రాంతి కానుక, తోఫా, క్రిస్మస్ కానుకలను అందజేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ పండగ ఆనందంగా జరుపుకోవాలనే పంపిణీ చేస్తుందన్నారు. వార్డు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేడు కొండకరకంలో గ్రామసభ

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలం కొండకరకం గ్రామంలో మంగళవారం జన్మభూమి మాఊరు గ్రామసభ జరుగుతుంది. ఎంపీడీఓ ఎం.శ్రీరామ్మూర్తి అధ్యక్షతన ఈ గ్రామసభ జరుగుతుంది. గ్రామసభలో ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వివరించడంతో పాటు, కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్లను మంజూరు చేస్తారు. ఏ పంచాయతీకి ఎన్ని పింఛన్లు మంజూరు చేశారో కార్యదర్శులు సమాచారం ఇవ్వకపోవడంతో ప్రతి పంచాయతీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

నేటి నుంచి పురపాలికలో జన్మభూమి- మా ఊరు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ఈ నెల 8 వరకు వార్డు సభలు జరగనున్నాయి. ఈ మేరకు కమిషనరు రవీంద్ర ఆధ్వర్యంలో షెడ్యూల్‌ను ఖరారు చేశారు. జన్మభూమి కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. 2న ఉదయం 10 నుంచి 12.30 వరకు ఒకటో వార్డులోని ఆది ఆంధ్రా మున్సిపల్ పాఠశాల, 15 వార్డులోని నవాబుపేట రామమందిరం వద్ద, 21వ వార్డులోని ధర్మపురి పాత పంచాయతీ కార్యాలయం వద్ద, 31లోని మదర్‌థెరెసా క్లబ్‌లో, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు 2వ వార్డు పరిధిలోని శ్రీరామ మున్సిపల్ పాఠశాల 11వ వార్డులోని కోరాడ వీధి రామమందిరంలోను, 22లోని తోటపాలెం ఎంపీ యూపీ పాఠశాల, 32లోని ఎల్‌బీ కాలనీ పార్కులో నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. తొలి రోజు రాష్ట్ర గనుల శాఖా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ధర్మపురిలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. తొలుత వసంత విహార్ దారిలోని ఎస్సీ హాస్టళ్లను పరిశీలించి అక్కడి నుంచి పాత పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈనెల 2 నుంచి 11 వరకు ప్రతీ రోజు మధ్యాహ్నం కోట వద్ద అన్ని విభాగాల ఆధ్వర్యంలో వివిధ అంశాలపై హేబిటేషన్ అధికారులు, వార్డు కమిటీ సభ్యులతో చర్చా కార్యక్రమం నిర్వహిస్తారు.

వార్డులకు 8 అంశాలతో ర్యాంకింగ్..: విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిపాలనా శాఖ వార్డుల్లో 8 అంశాలతో ర్యాంకులకు ఎంపిక చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. ఈ విధంగా ఇంటింట చెత్తసేకరణ, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎల్‌ఈడీ దీపాలు, పక్కా కాలువలు, పక్కా రహదారులు, వ్యక్తిగత కుళాయిలు, ఆయా వార్డుల్లో రూ.10వేలు ఆదాయం కలిగిన కుటుంబాల గుర్తింపు, గ్రీనరీ అంశాలను పరిశీలించి ర్యాంకులు ఇవ్వాలని వచ్చింది.

మరుగుదొడ్ల కొరత తీరింది...



కేంద్ర గ్రంథాలయంలో కేకు కోస్తున్న కేంద్ర కార్యదర్శి

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో గ్రంథాలయాలకు వచ్చి చదువుతున్న పాఠకులకు అవసరమైన ఫర్నీచర్, మరుగుదొడ్ల కొరత తీరనున్నాయని కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి వి.ఎస్.సూర్యనారాయణ మూర్తి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యోగుల సమితి సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సమితి సభ్యులు, ఉద్యోగులతో కలిసి కేకును కోసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయా ఉద్యోగులు సమితి అధ్యక్షులు బి.రుద్రరాజు, ఉప కార్యదర్శి రాజు, గ్రంథాలయా సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.

1383 రేషన్‌కార్డులు వచ్చేశాయ్..

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులు మంగళవారం నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి - మాఊరు గ్రామసభలో పంపిణీ చేసేందుకు 1383 తెలుపు రేషన్‌కార్డులను ప్రభుత్వం జారీ చేసింది. నియోజకవర్గంలో 2784 మంది అర్హులని వారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని నియోజకవర్గ పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ప్రభుత్వం మొదటి విడత కింద కేవలం 1383 రేషన్‌కార్డులను మాత్రమే జారీ చేసింది. ఎక్కువ మంది లబ్ధిదారులు ఆధార్‌కార్డునెంబర్లను జతచేయకపోవడం, ఇంకొక రేషన్‌కార్డులో ప్రస్తుత దరఖాస్తులో ఉన్న పేర్లు ఉండడం, వారి పేరు మీద నాలుగుచక్రాల వాహనాలు ఉన్నట్లు చూపించడం వంటి కారణాలతో మిగతా రేషన్‌కార్డులు రాలేదని అధికారులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రెండో విడతలో మిగతా రేషన్‌కార్డులు వస్తాయని వారు చెప్పారు.

పర్యావరణ పరిరక్షణకు నడుంకట్టండి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు అంతా నడుం కట్టాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ఆర్.కృష్ణాజీ అన్నారు. సోమవారం 26వ వార్డు కొత్తదుప్పాడలో జేవీవీ ప్రతినిధి ఎస్.శివాజి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కృష్ణాజీ మాట్లాడుతూ వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల దృష్ట్యా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణను కాపాడాలన్నారు. జేవీవీ నాయకులు ఎం.వి.ఎస్.వెంకటరావు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం నుంచి మనిషికి రక్షణ ఉంటుందని అన్నారు. యువత, విద్యార్థులు పర్యావరణపై దృష్టి పెట్టాలన్నారు.



మొక్కలు నాటుతున్న జేవీవీ నాయకులు

సేవలకు గుర్తింపు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సేవలకు గుర్తింపుగా శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ క్లబ్‌లో సభ్యులను సోమవారం సత్కరించి గౌరవించింది. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని తలపెట్టింది. క్లబ్ గౌరవ సలహాదారు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు, అధ్యక్షులు యడ్ల గణేష్‌లు జ్ఞాపికలు ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ క్లబ్ ఉన్నతికి ఇతోధికంగా సేవలందిస్తున్న క్లబ్ సభ్యులు మరింత సేవా దృక్పథంతో మెలగాలన్నారు. ఇలా గౌరవిస్తున్న తీరు సమాజం మనకిచ్చే ఒక వరంగా భావించాలన్నారు. క్లబ్ అధ్యక్షులు యడ్ల గణేష్ మాట్లాడుతూ వచ్చే నూతన కార్యవర్గానికి కూడా క్లబ్ సభ్యులంతా సహకరించి క్లబ్ ఉన్నతికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బండారు చిన సూరినాయుడు, కోశాధికారి ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు, జాలీవాకర్ వల్లూరి శ్రీను, స్వామి, సత్యనారాయణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



క్లబ్ సభ్యుడ్ని సత్కరిస్తున్న ప్రకాశరావు, గణేష్ తదితరులు

రంగనాథులకు ప్రత్యేక పూజలు

పట్టణంలోని శివాలయంవీధి పైడితల్లి అమ్మవారి ఆలయ దత్తతాలయమైన వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొలువై ఉన్న రంగనాథులస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి. ధన్మురాసం సందర్భంగా జరిగే ఈ పూజల్లో మేల్కొలుపులో భాగంగా సుప్రభాతం, అర్చన, అభిషేకాలు, పుష్పాలంకరణ సేవలు జరిగాయి. గోదాదేవికి విశేష పూజలు, గోష్టి జరిగాయి. ఆలయ అర్చకులు నగేషాచార్యుల మంత్రోచ్ఛారణ నడుమ పూజాధికాలు సాగాయి. భక్తులు స్వామివారిని విశేషంగా దర్శించి తరించారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్



పవళింపు సేవలో పూజలు అందుకుంటున్న రంగనాథుల స్వామి

శ్రీక్షేత్రంలో శ్రీనివాసునికి పూలంగిసేవ

ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం వేంకటేశ్వరస్వామికి పూలంగిసేవ నిర్వహించారు. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనర్సింహాచార్యులు వేదమంత్రాల నడుమ శ్రీనివాసునికి అర్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ఉత్సవంలో భక్తులు, దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్.



రామనారాయణంలో పూజలు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని.. అందరూ ఆనందంగా ఉండాలని సోమవారం విజయనగరం రామనారాయణంలో విఘ్నేశ్వరుడు, విష్ణుమూర్తి, సీతారాములు, ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. వేదపండితులమంత్రోచ్ఛారణల మధ్య వందలాది మంది భక్తులు పూజలు చేసి, రామనామస్మరణ చేశారు. మహిళలు విష్ణుసహస్రనామపారాయణం చేశారు.

జై..ఆంజనేయా...అంటూ భక్తుల నినాదాలు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో తమ కుటుంబాలకు మేలు జరగాలని కోరుతూ సోమవారం కొత్తగ్రహారం పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడు, సుబ్రమ్మణ్యస్వామికి అభిషేకం నిర్వహించి వేదపండితుల ఆశీర్వాదం పొందారు. జై వీరాంజనేయ అంటూ భక్తులు ఆధ్యాత్మిక నినాదాలు చేశారు. విజయనగరం కుప్పిలివీధిలో ఉన్న శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాములు, షిర్డీసాయి, సుబ్రహ్మణస్వామిని దర్శించకొని భజన నిర్వహించారు. ధర్మపురి రోడ్డులో ఉన్న పాతషిర్డీసాయిబాబా ఆలయంలో పూజలు జరిగాయి. భక్తులు బాబాను దర్శించుకొని పూజలు చేశారు. విజయనగరం ఎన్‌సీఎస్ రోడ్డులో ఉన్న శివాలయం, విఘ్నేశ్వరుని ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.



భక్తులకు దర్శనమిస్తున్న రామనారాయణం ఆంజనేయస్వామి